సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 13 డిసెంబర్ 2023 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 52
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుక్ల పాడ్యమి తె.4.15, జేష్ఠ మ 12.01 వర్జ్యం. రా.7.51 నుంచి 9.25 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం ఉ.11.35 నుంచి 12.19 వరకు

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (నిర్వహించిన పరీక్షా పత్రాల లీకేజీ అంశానికి సంబంధించిన వివరాలు, కేసు పురోగతిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలుసుకున్నారు. టీఎస్పీఎస్సీపై మంగళవారం సచివాలయంలో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవిగుప్తా, పోలీసులు ఉన్నతాధికారులు, కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ తదితరులు సమీక్షలో పాల్గొన్నారు. టీఎస్పీఎస్సీ ఏర్పాటు.. ఛైర్మన్ సహా సభ్యుల నియామకానికి సంబంధించిన అర్హతలు, ఇతర అంశాలపై రేవంత్‌రెడ్డి ఆరా తీశారు.

పరీక్షాపత్రాల లీకేజీపై సీఎం ఆరా

కేసు పురోగతిపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్చ

- టీఎస్పీఎస్సీ ఛైర్మన్ సహా సభ్యుల నియామకాలపై చర్చ
- 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు నిర్వహణపై తగిన చర్యలు తీసుకోవాలి
- పరీక్షా సమయంలో విద్యార్థులపై ఒత్తిడి వద్దు
- విశ్వ విద్యాలయాల పనితీరుపై నివేదిక ఇవ్వండి
- జూనియర్ కళాశాలలు ఎక్కడ అవసరమో తెలపండి
- పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , డీజీపీ రవిగుప్తా ఉన్నతాధికారులు

6 లో

హాస్పిటల్‌కు రావద్దు ప్లీజ్

- డాక్టర్లు సూచించారు : కేసీఆర్
- ఆసుపత్రి బెడ్‌పై నుంచి వీడియో విడుదల
- సర్జరీ తరువాత తొలిసారిగా విన్నపం
- ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉందన్న మాజీ సీఎం

3 లో

సీబీఐకి మరింత పవర్ కట్టబెట్టాలి

- పార్లమెంటరీ ప్యానెల్ సిఫార్సు
- కేంద్రానికి నివేదిక సమర్పించిన ప్యానెల్
- కేసుల దర్యాప్తులో రాష్ట్రాల అనుమతి క్లాజ్ తీసేయాలి
- తొమ్మిది రాష్ట్రాలు అనుమతి ఉపసంహరించుకున్నాయని వెల్లడి

6 లో

స్టాక్ మార్కెట్లకు అమ్మకాల సెగ

- 377 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 90 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- 2 శాతం వరకు నష్టపోయిన సన్ ఫార్మా షేరు విలువ

5 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

కాంగ్రెస్ 70 ఏళ్లుగా దేశాన్ని దోచుకుంటోంది

- ప్రధాని మోడీ సంచలన ట్వీట్
- 'భారతదేశంలో మనీ హీస్ట్ ఫిక్షన్ ఎవరికి అవసరం ?'
- ప్రశ్నించిన మోడీ
- ఒడిశా కాంగ్రెస్ ఎంపి ఇంట్లో నోట్ల గుట్టల వ్యవహారం
- కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం

6 లో

ఒడిశాకు చెందిన కాంగ్రెస్ ఎంపీ ఇంటిల్లో నోట్ల గుట్టలు బయట పడడం జాతీయ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. ఒడిశా, ఝార్ఖండ్, కోల్‌కతాలో లిక్కర్ వ్యాపారం చేసే కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహుకు సంబంధించిన ఆస్తులపై ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ దాడులు నిర్వహించింది. గత నాలుగు రోజుల నుంచి డబ్బులను లెక్కించిన ఐటీ అధికారులు రికార్డు స్థాయిలో స్వాధీనం చేసుకున్నారు.

వన్ నేషన్... వన్ స్టూడెంట్

- కేంద్రం కొత్త ఐడీ
- దేశంలోని విద్యార్థులందరికీ ఒకే గుర్తింపు అపార్ కార్డు
- అకడమిక్ వివరాల డిజిటైజేషన్ ప్రారంభించిన విద్యా శాఖ
- ప్రీ ప్రైమరీ నుంచి పీజీ చదివే విద్యార్థుల దాకా కార్డు జారీ

భారత పౌరులు అందరికీ ఒకే గుర్తింపుఆధార్ కార్డు తరహాలో దేశంలోని విద్యార్థులు అందరికీ ఒకే ఐడీ జారీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (ఆపార్ కార్డ్)ను మొదలు పెట్టింది. జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా విద్యార్థులకు ఈ కొత్త ఐడీని జారీ చేస్తోంది. వన్ నేషన్, వన్ స్టూడెంట్ ఐడీ కార్డుగా దీనిని వ్యవహరిస్తారు.

6 లో

రాజస్థాన్ సీఎంగా భజన్ లాల్ శర్మ

- ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేగా గెలిచిన నేతకు కీలక పదవి
- 9 రోజుల తరువాత సస్పెన్స్‌కు తెర దించిన బీజేపీ
- డిప్యూటీ సీఎంలుగా దియా సింగ్, ప్రేమ్ చంద్
- రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు

రాజస్థాన్ నూతన ముఖ్యమంత్రిగా భజన్ లాల్ శర్మ పేరును భారతీయ జనతా పార్టీ (బీజేపీ) హైకమాండ్ మంగళవారం ఖరారు చేసింది. ఇప్పటి వరకు కొత్త సీఎంగా ఎవరు ఉంటారనే అంశంపై కమలనాథులు విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు.

6 లో

అంతే ఇంతే!

సార్, మీ వారసుడొచ్చారు

ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే

3 లో

- సంచలన వ్యాఖ్యలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- ఇందుకోసం తనవంతు కృషి చేస్తానంటూ వ్యాఖ్య
- ప్రధాని హోదాలో మన్మోహన్ సింగ్‌హామీ ఇచ్చారని వెల్లడి

సర్కారు కూల్చివేతకు కుట్ర

6 లో

- బిజెపి, బిఆర్ఎస్ కుటిల యత్నాలు
- వాళ్ల మాటలే ప్రబల సాక్ష్యం
- చర్యలు తీసుకోండి రాష్ట్ర డిజిపి రవిగుప్తకు కాంగ్రెస్ ఫిర్యాదు
- వినతి పత్రం సమర్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శులు చిలుక మధుసూదన్ రెడ్డి, కైలాష్ నేత, చారుకొండ వెంకటేష్
- తమకు ప్రజలు ఐదేళ్లు పాలించే అధికారం ఇచ్చారని వివరణ

కాంగ్రెస్ ప్రభుత్వం మనకంటే బాగా చేయాలని కోరుకుందాం

3 లో

- అధికార పార్టీ వాళ్లు మన మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తారన్న హరీశ్‌రావు

31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశ సన్నాహకాలపై ఏపీ సిఎస్ సమీక్ష

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఈనెల 29న మహా బలివరంలో నిర్వహించ ప్రతి పాదించిన 31వ దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ (సదరన్ జోనల్ కౌన్సిల్) సమావేశ సన్నాహక అంశాలపై మంగళవారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ గత సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించిన అంశాలు తీసుకున్న చర్యలు,ఇంకా పరిష్కారం కావాల్సిన అంశాలపై ఆయన అధికారులతో సమీక్షించారు. ముఖ్యంగా విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక నడవా, రాష్ట్ర రాజధాని ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు, ఆయ్మాన్ భారత్, తెలంగాణా నుండి రాష్ట్రానికి రావాల్సిన విద్యుత్ బకాయిలు, పౌర సరఫరాల సంస్థకు రావాల్సిన నిధులు, రాష్ట్రానికి కేంద్రం నుండి రావాల్సిన వివిధ టాక్సీ రాయితీలు,అదే విధంగా పరిశ్రమలకు రావాల్సిన రాయితీలు, ఢిల్లీ లోని ఎపి భవన్ విభజనకు సంబంధించిన అంశాలతో పాటు రాష్ట్ర విభజన తదుపరి రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై సిఎస్ జవహర్ రెడ్డి అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఆర్సి ముఖ్య కార్యదర్శి ఎల్.ప్రేమ చంద్రారెడ్డి,ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్, కమీషనర్ కో ఆపరేషన్ బాబు ఏ,టిఆర్అండ్ బి కార్యదర్శి ప్రద్యుమ్న, సర్వీస్ శాఖ కార్యదర్శి పి.భాస్కర్, ఎస్ఇబి డైరెక్టర్ రవి ప్రకాష్, స్పెషల్ సెక్రటరీ హౌసింగ్ దివాన్ మైదీన్, జెడి అండ్ పిఆర్ పి.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు బీసీలే దిక్కా?!

● జగన్ మార్క్ పాలిటిక్స్‌తో వైసీపీలో ఫుల్ జోష్ ● పార్టీలో భారీ ప్రక్షాళన చేపట్టిన జగన్ ● వైసీపీ ఎమ్మెల్యేలపై సొంత పార్టీలోనే తీవ్ర వ్యతిరేకత ● గెలుపే లక్ష్యంగా బడుగులకు అత్యధిక సీట్ల కేటాయింపు ● ఇతర పార్టీలు దరి చేరని తీరుగా బిసీ ఓట్లకు గాలం

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : బీసీలే జగన్ మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో కీలకం కానున్నారు. వీరికే ఎక్కువ సీట్లు కేటాయించనున్నారు. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీలు అని జగన్ చెప్పడమే కాదు, వారికి అధికారంలో భాగస్వామ్యం కల్పించడం కోసం ఎందాకైనా నిలబడతానని మంగళగిరి సీటును బీసీకి ఇవ్వడం ద్వారా ఆచరించి చూపారనే చర్చకు తెరలేచింది. సంక్షేమం ఒక్కటే తనను వచ్చే ఎన్నికల్లో గట్టెక్కించదని భావించిన తెలిసిన జగన్ అనేక రకాలుగా గెలుపు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. సంక్షేమంతో రాష్ట్రంలో తన కంటూ ఒక ఓటు బ్యాంకును ఏర్పరచుకున్నారు. అభ్యర్థి ఎవరైనా పార్టీ గుర్తుపైనే ఓటు వేసేలా కొన్ని ఓట్లను గంప గుత్తగా సొంతం చేసుకున్నానన్న భావనలో ఉన్నారు. ఆ ఓట్లు ఏ పార్టీకీ బదిలీ కావన్న ఆత్మవిశ్వాసం వైసీపీ అధినేత జగన్ లో అడుగడుగునా కనిపిస్తుంది

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముంగిట తన మార్క్ రాజకీయాలకు తెరలేపారు. జగన్ ఒక్కసారి కమిట్ అయితే ఇక ఎవరి మాట వినడనే అభిప్రాయం బలంగా వుంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పట్టించుకోలేదని కేడర్ తీవ్ర నిరుత్సాహంలో వుంది. కేడర్ను యాక్టీవ్ చేస్తేనే వైసీపీకి విజయావకాశాలు వుంటాయనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో 11 మంది అభ్యర్థుల నియామకంలో జగన్ ధైర్యంగా తీసుకున్న నిర్ణయంపై వైసీపీ శ్రేణుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. ముగ్గురు సిట్టింగ్లను జగన్ పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. దీంతో రానున్న రోజుల్లో ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలకు టికెట్ ఇవ్వరనే చర్చ పెద్ద ఎత్తున జరుగుతోంది. నిజానికి క్షేత్రస్థాయిలో వైసీపీ ఎమ్మెల్యేలపై సొంత పార్టీలోనే తీవ్ర వ్యతిరేకత వుంది.

అభ్యర్థుల మీద వ్యతిరేకతతో...

అయితే అభ్యర్థుల మీద వ్యతిరేకత మాత్రం అంత తేలిగ్గా తీసిపారేయలేం. దీంతో పాటు నేతల మధ్య విభేదాలను కూడా వూర్తిగా తొలగించలేని పరిస్థితి. అలాగని తమను నమ్ముకున్న నేతలను వదులుకునేందుకు కూడా జగన్ సిద్ధంగా లేరు. తన వెంట నడిచిన వారికి సీట్లు కేటయిస్తూనే రెండోసారి గెలవాలన్న లక్ష్యంతో ఉన్నారు. ముఖ్యంగా ఎస్సీ నియోజకవర్గాల్లో ఇది స్పష్టంగా కనపడుతుంది. గత ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీ నియోజకవర్గాలన్నింటిలో వైసీపీ జెండా ఎగరింది. ఫ్యాన్ గాలి బలంగా వీయడంతో పాటు అప్పుడు అధికారంలో లేకపోవడంతో అందరూ కలసి పనిచేశారు. కానీ ఈసారి అలా కాదు. అధికారంలో ఉండటంతో ఐదేళ్ల నుంచి నేతల మధ్య విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎస్సీ నియోజకవర్గాలతో పాటు జనరల్ నియోజకవర్గాల్లోనూ నేతల మధ్య విభేదాలు బాగానే ఉన్నాయి

నాయకులకు జగన్ మార్క్ ట్రీట్మెంట్ :

సొంత ప్రయోజనాలను తప్ప, పార్టీ గెలువు కోసం పని చేసిన తమను పట్టించుకోలేదన్న ఆగ్రహం, ఆవేదన కేడర్లో వుంది. ఇలాంటి వాళ్లంతా ఇప్పుడు సంతోషంగా ఉన్నారు. తాజాగా జగన్ తీసుకున్న నిర్ణయంతో టికెట్లు దక్కని, అలాగే స్థానచలనం చేశారని నాయకుల్లో కోపం ఉండొచ్చు. కానీ వీరి మార్పును వైసీపీ శ్రేణులు, సామాన్య ప్రజానీకం కూడా ఆహ్వానిస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు తమను పట్టించుకోని నాయకులకు జగన్ మార్క్ ట్రీట్మెంట్ తప్పదనే వైసీపీ శ్రేణులు హెచ్చరిస్తున్నాయి. తమకు జగన్ ఏమీ చేయకపోయినా ఫర్వాలేదని, ఇష్టానుసారం వ్యవహరించిన ఎమ్మెల్యేలకు టికెట్ ఇవ్వకపోతే చాలని వైసీపీ కార్యకర్తలు అంటున్నారు. ప్రజల్ని పట్టించుకోని ఏ నాయకులకు జగన్ ఎట్టి పరిస్థితుల్లోనూ సీట్లు ఇవ్వరని వైసీపీ కార్యకర్తలు అంటున్నారు. వైసీపీకి భారమైన నేతలను సాగనంపాల్సిందే అని, ఆ పని ఇప్పుడే ప్రారంభమైందని వైసీపీ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు సంబరాలు చేసుకుంటున్నారు. స్థాన చలనమైన నాయకులు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని పార్టీ కేడర్ను, ప్రజానీకాన్ని పట్టించుకోవాలని హితవు చెబుతున్నారు.

ఎస్సీ నియోజకవర్గాల్లో...

అందుకోసమే ఎస్సీ నియోజకవర్గాల్లోని ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చాలని నిర్ణయించినట్లు తెలిసింది. తనకు అందిన సర్వేల నివేదిక ప్రకారం కొన్ని సీట్లలో ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉండటంతో పాటు లోకల్ లీడర్స్ కూడా వారి పక్షాన నిలబడటం లేదు. అలాంటి వారిని వేరే నియోజకవర్గాలకు మార్చాలని జగన్ నిర్ణయించినట్లు సమాచారం. అందువల్ల ప్రజల్లోనే కాకుండా నియోజకవర్గాల్లో రెడ్డి సామాజికవర్గం నేతల్లో ఉన్న అసంతృప్తి కూడా తొలగిపోతుందని భావిస్తున్నారు. వారికి టిక్కెట్లు ఇవ్వలేదన్న అపవాదు రాకుండా కూడా ఉంటుంది. అంతే కాకుండా ఎస్సీ సామాజికవర్గంలో పట్టున్న నేతలు కావడంతో వారిని వదులుకోవడమూ జగన్ కు ఇష్టం లేదు. వారితో పాటు మిగిలిన నియోజకవర్గాలకూ ఇదే సూత్రం వర్తించేలా జగన్ నిర్ణయం తీసుకున్నారు.

వైసీపీ మార్చే సీట్లు ఎన్నంటే :

ముందే ఊహించినట్టే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పార్టీలో భారీ ప్రక్షాళన చేపట్టారు. ఈ ఎన్నికలు చావోరేవో కావడంతో జగన్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. వ్యక్తిగత ఇష్టాయిష్టాలను పక్కన పెట్టి, గెలుపే ప్రాతిపదికగా అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. సోమవారం 11 మంది అభ్యర్థులకు స్థానం చలనం కల్పించారు. ముగ్గురు సిట్టింగ్లకు టికెట్లు ఇవ్వలేదు. వారిలో జగన్కు అత్యంత సన్నిహితుడైన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి వుండడం గమనార్హం. మంగళగిరిలో ఆళ్లను కాదని, బీసీకి టికెట్ ఇవ్వడాన్ని బట్టి, జగన్ నిర్మొహమాటాన్ని అర్థం చేసుకోవచ్చు.

వీరందరికీ స్థానచలనం...

పత్తిపాడు - బాలసాని కిషోర్ , కొండేపి - ఆదిమూలం సురేష్, చిలకలూరిపేట - రాజేష్ నాయుడు, గుంటూరు పశ్చిమ - విడదల రజని, తాడికొండ - సుచరిత, వేమూరు - వరికూటి అశోక్బాబు, సంతనూతలపాడు - మేరుగ నాగార్జున, మంగళగిరి - గంజి చిరంజీవి, అద్దంకి - పాణెం హనిమిరెడ్డి, గాజువాక - రామచంద్రరావు, రేపల్లె - గణేష్లను ఇన్ఛార్జులుగా నియమించారు. నియోజకవర్గాల్లో నేతల మధ్య నెలకొన్న విభేదాలను సమసి పోవడమే కాకుండా కొత్త నేతకు అందరూ స్వాగతం పలుకుతారని, గెలువు సులువవుతుందన్న అంచనాలో వైసీపీ అధినేత జగన్ ఉన్నారు. మరి ఈ ప్లాన్ ఏ మేరకు పనిచేస్తుందన్నది చూడాల్సి ఉంది. ఎక్కడా గెలిచే అవకాశం లేదని భావించిన వారిని పక్కన పెట్టనున్నారు

62 చోట్ల అభ్యర్థుల మార్పు :

ఈ నేపథ్యంలో వైసీపీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం మొత్తం 62 చోట్ల అభ్యర్థులను మార్చనున్నారు. సర్వేల్లో పాజిటివ్ రిపోర్ట్ లేకపోవడం ఒక్కటే ప్రాతిపదికగా అభ్యర్థులను మార్చడానికి జగన్ వెనుకాడడం లేదు. ఇందులో భాగంగా ఇప్పటికే చాలా మందికి టికెట్లు ఇవ్వనని తేల్చి చెప్పినట్టు సమాచారం. టికెట్లు దక్కని నేతల్లో మంత్రులు కూడా ఉండనున్నారు. తెలంగాణ ఎన్నికల ఫలితాలను జగన్ గుణపాఠంగా భావిస్తున్నారు. తన, మన అనుకుంటూ టికెట్లు ఇస్తూ పోతే, చివరికి ఓటమి మూటకట్టుకోవాల్సి వస్తుందని జగన్ స్పష్టమైన అభిప్రాయంతో ఉన్నారు. అందుకే ఆయన నిర్ణయాలు తీసుకోవడంలో కఠినంగా ఉన్నారు. మరోసారి అధికారాన్ని దక్కించుకుంటే ఎన్ని రకాల విద్యలైనా పడొచ్చని జగన్ సర్ది చెబుతున్నారు. వినని వారు వేరే దారి చూసుకోవచ్చని ఆయన పరోక్షంగా సంకేతాలు ఇస్తున్నారు. తాజా మార్పు కేవలం ట్రయిల్ మాత్రమే అని, ముందుంది అసలు సినిమా అంటున్నారు.

అత్యంత సన్నిహితుడిని పక్కన పెట్టిన జగన్

మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆకస్మికంగా తన ఎమ్మెల్యే పదవికి, అలాగే వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయడం రాజకీయంగా కలకలం రేపింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్కు ఆళ్ల అత్యంత సన్నిహితుడు. ఆళ్ల సొంత అన్న అయోధ్య రామిరెడ్డి వైసీపీ రాజ్యసభ సభ్యుడు. ఈయన ప్రముఖ పారిశ్రామికవేత్త కూడా. ఏ రకంగా చూసినా ఆళ్ల పట్టుబడితే టికెట్ కాదనలేనంత సాన్నిహిత్యం జగన్తో వుంది. అలాంటి రామకృష్ణారెడ్డికి జగన్ టికెట్ నిరాకరించడం ఏపీ రాజకీయాల్లో సంచలనమే. నారా లోకేశ్ను ఓడించిన నాయకుడిగా ఆళ్ల రామకృష్ణారెడ్డికి వైసీపీలో ప్రత్యేక గుర్తింపు వుంది. ఈ మొత్తం ఎపిసోడ్లో వైసీపీకి రాజకీయంగా నష్టం కలిగిస్తోందన్న ప్రచారం జరుగుతున్నా జగన్కు ఆ సామాజిక వర్గంలో పాజిటివిటీ వచ్చిందనే ప్రచారం మరోవైపు. ఇది ఆసక్తికరమైన అంశమని చెప్పొచ్చు. వెంటనే మంగళగిరి ఇన్ఛార్జ్ గంజి చిరంజీవిని ప్రకటించారు. ఈయన బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత కావడం విశేషం.

20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

● తల్లికి, చెల్లికి న్యాయం చేయని జగన్ రాష్ట్రంలో మహిళలకు న్యాయం చేస్తాడా ? ● నా తల్లిని, భార్యని వైసీపీ నేతలు అవమానించారు ● జగన్ మహిళలను మోసం చేశాడు ● తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

అనకాపల్లి జిల్లా నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : తన తల్లిని, భార్యని వైసీపీ నేతలు అవమానించారని వాళ్లని కూడా అరెస్ట్ చేస్తానని బెదిరించారని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. మంగళవారం చిన్నదొడ్డిగల్లుకి యువగళం. పాదయాత్ర చేరుకుంది. ఇక్కడ మహిళలతో మహాశక్తి కార్యక్రమం గురించి మాట్లాడారు. మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా అధ్యక్షురాలు అనిత పాల్గొన్నారు. నర్సీపట్నం నియోజకవర్గం తామర గ్రామానికి చెందిన పెద్దపల్లి లక్ష్మికి నారా లోకేష్ రెండు లక్షల ఆర్థిక సాయం అందజేశారు. తన కుమారుడిని ఇసుక మాఫియా, చంపేసి యాక్సిడెంట్గా చిత్రీకరించారని మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. కాగా దివ్యాంగురాలు వెంకటలక్ష్మికి స్కూటీ అందిస్తానని లోకేష్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ మాయ హామీలు ఇచ్చి జగన్ మహిళలను మోసం చేశాడు. పాదయాత్రలో మహిళలు పడుతున్న కష్టాన్ని నేను చూశాను. మీ కన్నీళ్లు తీర్చే బాధ్యత నాది. టీడీపీ - జనసేన పార్టీలు కలిసి మహాశక్తిని ప్రకటించాం. జగన్ని తన సొంత తల్లి, చెల్లి నమ్మడం లేదు. తల్లికి, చెల్లికి న్యాయం చెయని జగన్ రాష్ట్రంలో మహిళలకు న్యాయం చేస్తాడా అని నారా లోకేష్ ప్రశ్నించారు.

జగన్ మహిళలను మోసం చేశాడు : జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేదు. ఎన్నో అఘాయిత్యాలు జరిగాయి. బాధితుల తరవున పోరాడితే మాపై వైసీపీ ప్రభుత్వం కేసులు పెట్టింది. మహిళలు లేనిది లోకం లేదు. భూమి కంటే ఎక్కువ భారం మోసేది మహిళలు. మహిళలు సంతోషంగా ఉంటే ఇళ్లు, రాష్ట్రం బాగుంటుంది. మహనేత ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. మాయ హామీలు ఇచ్చి జగన్ మహిళలను మోసం చేశాడు. మద్యపాన నిషేధం అన్న జగన్ ఇప్పుడు జే బ్రాండ్లు అమ్మి మహిళల పసువు - కుంకుమ చెరిపేస్తున్నాడు. జగన్ని బల్ల పైన ఒక బటన్.. బల్ల కింద ఒక బటన్ ఉంటుంది. ఏపీలో విద్యుత్ చార్జీలు 9 సార్లు, ఆర్టీసీ చార్జీలు 3 సార్లు, ఇంటి పన్ను, చెత్త పన్ను అంటూ బాదుతున్నాడు.. టీడీపీ - జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే పరిశ్రమలు తీసుకొచ్చి మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు మొదలుకొని అన్ని పన్నులు తగ్గిస్తాం. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నారా లోకేష్ పేర్కొన్నారు.

20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం : టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. మహిళలను గౌరవించడం, వారి విలువ తెలిసేలా చిన్న నాటి నుంచే పాఠ్యాంశాలు ప్రవేశపెడతాం. జగన్వి మాయ మాటలు. అసలు దిశ చట్టమే లేదు. వైసీపీ నాయకులే మహిళలను అవమానపరుస్తూ మాట్లాడితే ఇక బయట రక్షణ ఎలా ఉంటుంది. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే చంద్రన్న బీమా 5 లక్షలతో ప్రారంభించి క్రమంగా రూ.10 లక్షలకు పెంచుతాం. ద్వాక్రా మహిళలను ఆదుకోకపోగా మీరు దాచుకున్న అభయహస్తం నిధులు 2200 కోట్లు జగన్ ప్రభుత్వం పక్కదారి పట్టించింది. టీడీపీ - జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆపేసిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభిస్తాం. నేరుగా కాలేజీలకు ఫీజులు చెల్లిస్తాం. పీజీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తిరిగి ప్రారంభిస్తాం. జగన్ 2.30 లక్షల ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేస్తాం .. మెగా డీఎస్సీ అని మోసం చేశాడు. జాతీయ విద్యా విధానం పేరుతో టీచర్ పోస్టులు తగ్గిస్తున్నాడు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. క్రమ పద్ధతిలో ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ప్రతి ఏడాది నోటిఫికేషన్ విడుదల చేస్తామని నారా లోకేష్ స్పష్టం చేశారు.

నారా లోకేష్ ను బిసి సామాజికవర్గీయులు : పాయకరావుపేట నియోజకవర్గం దేవవరంలో బిసి సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉత్తరాంధ్ర యాదవ సామాజికవర్గం ప్రజలు విద్య, ఆర్థిక, సామాజికంకగా చాలా వెనుకబడ్డాం. గొర్రెలు పెంపకం మా కుల వృత్తి. ఉత్తరాంధ్ర యాదవులను బిసీ-డి గ్రూవు నుండి బీసీ-బి గ్రూవులో చేర్చాలి. 50శాతం సబ్సిడీతో గొర్రెలు పెంపకందారులకు సబ్సిడీపై గొర్రెలు ఇప్పించాలి. 50ఏళ్లు నిండిన గొర్రెలు పెంపకం దారులకు పెన్షన్ మంజూరు చేయాలి. గొర్రెలు పెంపకందారులకు రూ.10లక్షలు బీమా అందించాలని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ జగన్మోహన్ రెడ్డి పాలనలో బీసీ సంక్షేమాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేశారని, బిసిల సంక్షేమానికి ఖర్చుచేయాల్సిన రూ.75,760 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించిన బిసి ద్రోహి జగన్ అని ఆరోపించారు. ప్రశ్నించిన బిసి సోదరులను దారుణంగా హతమార్చారు. ఆదరణ పథకాన్ని రద్దు చేసి బీసీల్లోని కులవృత్తుల వారి ప్రయోజనాలు దెబ్బతీశాడు. గత టీడీపీ పాలనలో రూ.964కోట్లతో ఆదరణ పథకం ద్వారా 90శాతం సబ్సిడీపై పనిముట్లు అందించాం. మేం అధికారంలోకి వచ్చాక గొర్రెల యూనిట్లను సబ్సిడీపై అందిస్తామని హామీ ఇచ్చారు.

నారా లోకేష్ ను కలిసిన మహిళలు : పాయకరావుపేట నియోజకవర్గం గొడిచర్ల గ్రామంలో నియోజకవర్గ మహిళలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వైసిపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. ప్రభుత్వం చెప్పే దిశచట్టంతో ఎవరికీ న్యాయం జరగడం లేదు. మహిళలు ఇంటినుంచి బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొందన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళల రక్షణకు పటిష్టమైన చట్టం తీసుకురావాలి. మహిళల స్వయం ఉపాధికి శిక్షణా కేంద్రాలు ఏర్పాటుచేసి, సబ్సిడీ రుణాలు ఇప్పించాలి. మా ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజి, తాగునీటి సమస్యలను పరిష్కరించాలి. అర్హులైన వారందరికీ పెండ్లికానుక, ఒంటరి మహిళల పెన్షన్ అందించాలని విజ్ఞప్తి చేశారు. యువనేత లోకేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళల భద్రత గాలిలో దీపంలా తయారైంది. లేని దిశాచట్టం పేరుతో మహిళలను జగన్ ప్రభుత్వం దారుణంగా మోసగిస్తోంది. పట్టపగలే మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడు లేడు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈశాన్య రాష్ట్రాల తరహాలో మహిళల రక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటాం. మహిళల కష్టాలు తీర్చడానికి మహాశక్తి పథకాన్ని అమలుచేస్తాం. ప్రతిమహిళకు నెలకు ఆడబిడ్డ నిధికింద నెలకు రూ.2500 రూపాయల సాయంతోపాటు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తాం. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు సబ్సిడీ రుణాలు అందిస్తాం.

విశాఖ మెట్రో రుణంపై ఏపీ ప్రతిపాదనలు పంపలేదు

న్యూఢిల్లీ : వైజాగ్ మెట్రో ప్రాజెక్టుకు నిధులు ఇవ్వడానికి కొరియన్ ఎగ్జిమ్ బ్యాంక్ నిస్సహాయత వ్యక్తం చేసిన విషయం విదితమే. అయితే, మరేదైనా సంస్థ నుంచి ప్రాజెక్టు రుణం ఇప్పించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎటువంటి ప్రతిపాదనలూ చేయలేదని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కౌశల్ కిషోర్ తెలిపారు. రాజ్యసభలో సోమవారం టీడీపీ సభ్యుడు కనకమేడల రవీంద్ర కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి ఈ మేరకు సమాధానం ఇచ్చారు. పట్టణ రవాణా వ్యవస్థకు సంబంధించి ప్రణాళిక, నిర్వహణ, నిధుల సమీకరణ, పర్యవేక్షణ, అమలు బాధ్యత సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలదే అని ఆయన స్పష్టం చేశారు. కర్నూలు విమానాశ్రయం నుంచి బెంగళూరు, వైజాగ్, చెన్నైకి విమానాలు నడపడానికి ఇండిగో ఎయిర్లైన్స్ షెడ్యూల్ సమర్పించినట్లు పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి వీకే సింగ్ తెలిపారు. ప్రాంతీయ అనుసంధాన పథకం కింద ఆ ఎయిర్పోర్ట్ను రూ. 241 కోట్లతో అభివృద్ధి చేసినట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

ఫైబర్ నెట్ కేసు సుప్రీం విచారణ వచ్చే నెలకు వాయిదా

న్యూఢిల్లీ : ఆంధ్ర ప్రదేశ్ ఫైబర్ నెట్ కేసులో తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్పై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను జనవరి 17కు జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా త్రివేదిలతో కూడిన ధర్మాసనం వాయిదా వేసింది. కేసుకు సంబంధించి ఇటు చంద్రబాబు కానీ, అటు వైపు ఏపీ ప్రభుత్వం కానీ ఎటువంటి వ్యాఖ్యలూ చేయకూడదని బెంచ్ సూచించింది. చంద్రబాబు తరపున సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. మరొక వైపు స్కిల్ డెవలప్మెంట్ కేసులో తనపై నమోదైన ఎఫ్ఐఆర్ను క్వాష్ చేయాలని కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్పై సుప్రీం కోర్టు తీర్పు వెలువడవలసి ఉంది. ఈ కేసులో తీర్పు ఇతర కేసులపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది.

తెలంగాణ నుంచి ఏపీకి రావాల్సిన బకాయిల సంగతేంటి?

న్యూఢిల్లీ : ఏపీకి తెలంగాణ ప్రభుత్వం చెల్లించాల్సిన విద్యుత్ బకాయిల అంశం రాజ్యసభలో చర్చకు వచ్చింది. వైఎస్ఆర్ సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి ఈ అంశాన్ని లేవనెత్తారు. దీనిపై కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్కే సింగ్ సమాధానం చెప్పారు. ఆంధ్రాకు తెలంగాణ ప్రభుత్వం చెల్లించాల్సిన విద్యుత్ బకాయిల వ్యవహారం ప్రస్తుతం సుప్రీం కోర్టులో ఉందని వెల్లడించారు. కోర్టు తీర్పు వచ్చిన తర్వాత ఆ ప్రకారం.. చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి ఆర్కే సింగ్ వెల్లడించారు. విద్యుత్ బకాయిల చెల్లింపుపై తెలంగాణ హైకోర్టులో ఆ రాష్ట్ర హైకోర్టు అనుకూలంగా ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లి.. స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసిందని కేంద్ర మంత్రి ఆర్కే సింగ్ గుర్తు చేశారు. ఉమ్మడి ఏపీ నుంచి రెండు రాష్ట్రాలు విడిపోయాక 2014 జూన్ 2 నుంచి 2017 జూన్ 10 వరకు ఆంధ్రప్రదేశ్ జెన్ కో ద్వారా తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు (డిస్కంలు) విద్యుత్ సరఫరా చేసింది. ఆ మేరకు తెలంగాణ రూ.6756.92 కోట్ల రూపాయలు బకాయి పడింది. ఆ బకాయిలను నెల రోజుల్లోగా చెల్లించాలని పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 సెక్షన్ 92 లోబడి కేంద్ర ప్రభుత్వం విద్యుత్ మంత్రిత్వ శాఖ 2022 ఆగస్టు 29న ఆదేశాలు జారీ చేసిందని కేంద్రమంత్రి ఆర్కే సింగ్ గుర్తు చేశారు. ఏపీకి తెలంగాణ రాష్ట్రం చెల్లించాల్సిన రూ.3441.78 కోట్ల రూపాయల అసలు డబ్బుతో పాటు రూ.3315.14 కోట్ల లేట్ పేమెంట్ సర్ ఛార్జీల రూపంలో చెల్లించాలని కేంద్ర విద్యుత్ శాఖ ఆదేశించినట్లు కేంద్ర మంత్రి చెప్పారు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆదేశాలను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ హై కోర్టులో రిట్ పిటిషన్ వేసింది. దీంతో కేంద్ర విద్యుత్ శాఖ 2022 ఆగస్టు 29న ఏపీకి తెలంగాణ చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలపై జారీ చేసిన ఆదేశాలను తెలంగాణ హైకోర్టు 2023 అక్టోబర్ 19న కొట్టివేసింది.

రేపల్లె వైసీపీలో చిచ్చు

రేపల్లె: బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గ వైకాపా లో సమన్వయకర్త మార్పు చిచ్చు రేపింది. రాజ్యసభ ఎంపీ మోపిదేవి వెంకటరమణ స్థానంలో డాక్టర్ ఈపూరు గణేశ్‌ను సమన్వయకర్తగా వైకాపా ప్రకటించింది. ఈ నిర్ణయాన్ని రేపల్లె వైకాపా నేతలు వ్యతిరేకిస్తున్నారు. మోపిదేవి వెంకటరమణకే సమన్వయకర్త బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు. మోపిదేవి వెంకటరమణ 14 ఏళ్లుగా పార్టీ అభివృద్ధికి పనిచేస్తున్నా.. ఆయన్ను పక

రేవంత్‌రెడ్డి సర్కారు మరో గుడ్‌న్యూస్

రేషన్‌కార్డు కోసం ఏళ్ల తరబడి ఎదురుచూపులకు చెక్

● ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డు తప్పనిసరి ● నేడు పౌరసఫరాల అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష ● అనంతరం కొత్త కార్డుల జారీపై నిర్ణయం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కొత్త రేషన్కార్డుల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న తెలంగాణలోని పేదలకు రేవంతడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కారు తీపికబురు చెప్పింది. అధికారంలోకి వచ్చిన వెంటనే హామీల అమలుకు నడుంబిగించిన రేవంతడ్డి ప్రభుత్వం తాజాగా అర్హులందరికీ రేషన్కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి నేడు ఆ శాఖ అధికారులతో సమావేశమవుతారు. అనంతరం కొత్త రేషన్కార్డుల జారీపై నిర్ణయం తీసుకుంటారని సమాచారం. ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ సహా సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు రేషన్కార్డు తప్పనిసరి. ఈ నేపథ్యంలోనే కొత్తకార్డులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2014 నుంచి తెలంగాణలో కొత్త రేషన్కార్డులు జారీ చేయకపోవడంతో లక్షలాదిమంది పేదలు వాటికోసం ఎదురుచూస్తున్నారు. దీనికి తోడు ప్రభుత్వం వద్ద కూడా వేలాది దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. దీనికితోడు పేరు మార్పులు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్పించడం, ఉమ్మడి కుటుంబాల నుంచి వేరుపడిన వారు.. ఇలా ఎన్నో దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. ఒక్క హైదరాబాద్లోనే రేషన్కార్డుల కోసం దాదావు 1.25 లక్షల దరఖాస్తులు అందాయి. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని రకాల కార్డులు కలిపి 90.14 లక్షల కార్డులున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ ఆరోగ్యశ్రీతోపాటు సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి పథకం, విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా వంటి పథకాలకు రేషన్కార్డు తప్పనిసరి. ఈ నేపథ్యంలో నేటి సమావేశం తర్వాత ఉత్తమ్కుమార్రెడ్డి పెండింగ్ దరఖాస్తులకు మోక్షం కల్పించడంతోపాటు కొత్త వాటికి జారీకి కూడా ఆదేశాలు జారీచేస్తారని తెలుస్తోంది.

ప్లీజ్.. హాస్పిటల్‌కు రావద్దు

● డాక్టర్లు సూచించారు : కేసీఆర్
● ఆసుపత్రి బెడ్‌పై నుంచి వీడియో విడుదల
● సర్జరీ తరువాత తొలిసారిగా విన్నపం
● ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉందన్న మాజీ సీఎం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, భారత్ రాష్ట్రసమితి అధినేత కేసీఆర్ సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో క్రమంగా కోలుకుంటున్నారు. ఇంట్లో జారిపడటం వల్ల ఆయన తుంటి ఎముక చిట్లింది. దీనికి శస్త్ర చికిత్స అవసరమైంది. యశోద ఆసుపత్రి డాక్టర్లు ఆయనకు చికిత్స నిర్వహించారు. ప్రస్తుతం ఆయన డాక్టర్ల పర్యవేక్షణలో ఉంటున్నారు. కేసీఆర్ ఆరోగ్యం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమౌతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహా పలువురు నాయకులు కేసీఆర్ ఆరోగ్యంపై ఆరా తీశారు. వేగంగా కోలుకోవాలంటూ ఆకాంక్షించారు. మరోవైపు కేసీఆర్ ను పరామర్శించే వారి సంఖ్య పెరుగుతోంది. పలువురు ప్రముఖులు ఆయనను పరామర్శిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు కొత్త మంత్రులు, బీఆర్ఎస్ శాసన సభ్యులు, త్రిదండి చినజీయర్ స్వామి, ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ కేసీఆర్ను పరామర్శించిన వారిలో ఉన్నారు.తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు, మెగాస్టార్ చిరంజీవి కేసీఆర్ను పరామర్శించారు. వారిద్దరూ వేర్వేరు సమయాల్లో యశోద ఆసుపత్రికి వెళ్లారు. ఆయన ఆరోగ్య సమాచారాన్ని, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ పరిస్థితుల మధ్య కేసీఆర్ తాజాగా ఓ వీడియోను విడుదల చేశారు. ఆసుపత్రి బెడ్పై నుంచి ఈ వీడియోను రిలీజ్ చేశారు. వివిధ పార్టీల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తన అనుచరులు, అభిమానులు, తెలంగాణ సమాజాన్ని ఉద్దేశించి కేసీఆర్ మాట్లాడారు. తనను పరామర్శించడానికి ఎవరూ రావొద్దని విజ్ఞప్తి చేశారు.వివిధ ప్రాంతాలు, ఇతర రాష్ట్రాల నుంచీ తనను పరామర్శించడానికి వందలాదిమందిగా తరలివస్తోన్నారని గుర్తు చేశారు. రోజూ వందలాది మంది తనను పరామర్శించడానికి వస్తోండటం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉందని డాక్టర్లు సూచించారని, అది ఆరోగ్యానికి మరింత ప్రమాదకరమని, చాలా అవస్థలు వస్తాయని, నెలల తరబడి బయటికి వెళ్లలేని దుస్థితి రావొచ్చని వివరించినట్లు తెలిపారు.యశోద హాస్పిటల్కు కార్యకర్తలు, అభిమానులు వచ్చి ఇతరులకు ఇబ్బందులు కలగజేయకండి,కనీసం ఇంకో 10 రోజుల వరకూ ఎవరూ కూడా ఆసుపత్రికి తరలిరావొద్దని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. వీఐపీలు ఆసుపత్రికి వస్తోండటం వల్ల ట్రాఫిక్ ఆంక్షలను విధించారని దీనివల్ల వందలాది మంది పేషెంట్లు, వారి బంధుమిత్రులకు ఇబ్బందులు కలుగుతున్నాయని కేసీఆర్ చెప్పారు.తన ఆరోగ్యం కుదుటపడిన తరువాత తానే జనంలోకి వస్తానని కేసీఆర్ స్పష్టం చేశారు. ఆసుపత్రి వద్ద వేచి ఉంటోన్న వందలాది మంది కార్యకర్తలు, పార్టీ అభిమానులు వెంటనే తమ స్వస్థలాలకు సురక్షితంగా తరలి వెళ్లాలని కోరారు. కేటీఆర్, అక్బరుద్దీన్ ఒవైసీ దీనిపై ఓ ప్రకటన చేస్తారని పేర్కొన్నారు.

ఎప్పుడూ ఒకేలా ఉంటాము

● మంచి కొరకు నిలబడి త్యాగాలకు సిద్ధపడిన చరిత్ర సూర్యాపేట ప్రజలది ● నా గెలుపే దీనికి నిదర్శనం ● కెసిఆర్ పాలన లేని తెలంగాణను ప్రజలు ఊహించుకోలేకపోతున్నారు ● కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చదు నెరవేర్చినట్లు చరిత్రలో లేదు ● ప్రశ్న రావాలి అప్పటివరకు ఓపికగా ఉండాలి ● విద్యుత్ పై అసెంబ్లీలో చర్చ వాళ్ళు పెట్టడం కాదు నేనే పెట్టి ఉన్నది ఉన్నట్లు చెబుతాను ● గుంటకండ్ల జగదీష్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దేశంలో నే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దిన కెసిఆర్ నాయకత్వం లేని తెలంగాణను ప్రజలు ఊహించుకోలేకపోతున్నారని తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యుత్ శాఖ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జోగులాంబ నుంచి ఆలంపూర్ వరకు అందరూ బిఆర్ఎస్ అభ్యర్థులు ఓటమి పాలయినప్పటికీ సూర్యాపేట మాత్రం బొడ్రాయిలానిలిచి గెలిచిందని అన్నారు. మళ్లీ ఎన్నికల వరకు ఒక్కటి లేకుండా అన్ని గెలుస్తామన్నారు. మంచి కొరకు నిలబడి త్యాగాలకు సిద్ధపడిన చరిత్ర సూర్యాపేట ప్రజలదని అందుకు నా ఈ గెలుపే నిదర్శనం అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు జరిగిన లోటుపాట్లను ఆలోచన చేసుకావాలని అవి మరల వునరావృాయితం కాకుండా చూసుకోవాలన్నారు. ప్రతిపక్ష నాయకులు కుట్రపూరితంగా పదేళ్లు అధికారంలో ఉన్నారని ఒక వాదన తీసుకువచ్చి తప్పుదోవ పట్టించారని అన్నారు. రెండుసార్లు తెలంగాణలో అధికారం ఇస్తే కెసిఆర్ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా చేశారని అన్నారు. రాష్ట్రాల ప్రజలు కేసీఆర్ గెలిచేందుకు నీళ్లు కరెంటు రోడ్లు సరిపోతాయని అంటున్నారన్నారు. కెసిఆర్కు ఉన్న విజన్, ఆలోచన ఇవాళ అధికారంలోకి వచ్చిన వాళ్లకు లేదని అన్నారు. ప్రజలు మనకు ప్రతిపక్ష బాధ్యతను ఇచ్చారని ప్రజల ఆలోచనలతో నిర్ణయాలు తీసుకొని ముందుకు పోవాలన్నారు. నాలుగేండ్లు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామని ఆ రాష్ట్రం ముందు ముందు మంచిగా ఉండాలంటే మనం ఆ బాధ్యత తీసుకోవాలన్నారు. మనం ముందుగా అనుకున్నట్లుగానే చిల్లర వేషాలు మొదలయ్యాయని ఇవి మన నల్లగొండలో ముఖ్యంగా సూర్యాపేటలో అధికంగా ఉంటాయన్నారు. కెసిఆర్ కొట్లాటలు గొడవలు ఉండొద్దని అవి అభివృాఎద్ధికి ఆటంకాలని పది ఏళ్లుగా ప్రశాంతంగా ఉంచారాని గుర్తు చేశారు. మనలాగా చేయడం ఎవరితోనూ కాదని అది అందరికీ తెలుసని అన్నారు. ఎన్నికల ముందే నేను చెప్పినట్లుగానే వ్యూఎద్ధ సింహం గాంధ్రిస్తుందని అసెంబ్లీకి పోకున్నా , అన్ని చేస్తామని అంటున్నాడని ఎలా చేస్తాడు ఏం చేస్తాడు? నాలా 24 గంటలు కష్టపడి నాతో కలిసి నాలుగు గంటలకు లేస్తాడా అని అన్నారు. సూర్యాపేట ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని ఆలోచనతో డివైడర్ కట్టించామని ఇప్పుడు ఆ డివైడర్ను తొలగించి రోడ్డు ప్రమాదాలకు కారకులు కాబోతున్నారని అన్నారు. కెసిఆర్ అధికారంలోకి వచ్చిన నాడే బోరు బావులు మూసివేయించాడని బోరు బావుల్లో పడితే పెద్ద వార్త అని గత పదేళ్లగా ఒక పిల్లవాడు కూడా బోరుబావిలో పడిన సంఘటన లేదన్నారు. రెండు మూడు రోజుల జరుగుతున్న సంఘటనలతో ఇక్కడ నేను గెలిచాను కాబట్టి నాకు ఓటు వేయని వారు కూడా ఇప్పుడు ధైర్యంగా ఉన్నారని అన్నారు. అధికారం ఉన్న లేకున్నా అనిగిమనిగి ఉండడం రాజకీయంగా తరగని పెట్టుబడి అని అన్నారు. అధికారంలో ఉన్న వారి వైపే అధికారులు ఉంటారని అందులో ఎలాంటి సందేహం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై వారంలో స్పష్టత వస్తుందని దానిపై ఆలోచన చేద్దామన్నారు. ప్రజలు విజ్ఞులని వారు ఆలోచన చేస్తారని అన్నారు . పార్టీ ఏ పిలుపునిచ్చిన వెంటనే స్పందించడమే మనప్రధాన బాధ్యతఅన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల తరఫున పోరాడటమే మన ప్రధాన కర్తవ్యమని దీన్ని నాయకులు కార్యకర్తలు దృాఎష్టిలో ఉంచుకొని చైతన్యవంతులై పని చేయాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ సీఎం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా గుమ్మి చక్రవర్తి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన టీమ్‌ను తయారూచేసుకుంటున్నారు. ఇప్పటికే ఇంటెలిజెన్స్ చీఫ్, సీఎం కార్యాలయ బాధ్యతలు కొత్తవారికి అప్పగించిన రేవంత్ తాజాగా చీఫ్ సెక్యూరిటీ అధికారిని కూడా మార్చారు. రాష్ట్ర యాంటి నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా వున్న గుమ్మి చక్రవర్తిని తాత్కాలికంగా సీఎం సెక్యూరిటీ ఆఫీసర్ గా నియమిస్తూ రాష్ట్ర డిజిపి రవిగుప్తా ఉత్తర్వులు జారీచేసారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని,తదుపరి ఆదేశాలు వెలువడేవరకు సీఎం సెక్యూరిటీ బాధ్యతలు చక్రవర్తి చూసుకుంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇక ఇప్పటికే తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్ గా సీనియర్ ఐపిఎస్ అధికారి శివధర్ రెడ్డిని సీఎం రేవంత్ నియమించారు. అలాగే ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీగా శేషాద్రి నియమితులయ్యారు. ఇలా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన టీమ్‌ను చక చకా తయారుచేసుకుంటున్నారు. ఇదిలావుంటే త్వరలోనే రేవంత్ సర్కార్ పోలీస్ శాఖలో భారీగా బదిలీలు చేపట్టే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో బిఆర్ఎస్ నాయకులకు అనుకూలంగా వుండే పోలీస్ అధికారులకు కీలక బాధ్యతలు దక్కాయని కాంగ్రెస్ ఆరోపిస్తూ వస్తోంది. ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం పోలీసులను ఉపయోగించుకుంటోందంటూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఈసీకి కూడా ఫిర్యాదుచేసారు. స్వయంగా రేవంత్ రెడ్డి సైతం కొంతమంది పోలీసులపై చర్యలు తీసుకోవాలంటూ ఎన్నికల కమీషన్ కు ఫిర్యాదు చేసారు. ఇలా బిఆర్ఎస్ కు అనుకూలంగా వ్యవహరించిన పోలీసులపై రేవంత్ సర్కార్ చర్యలు తీసుకోనుంది. త్వరలోనే హోంశాఖను వూర్తిగా ప్రక్షాళన చేయాలని రేవంత్ భావిస్తున్నారని, అందుకోసమే ఆ శాఖను తనవద్దే పెట్టుకున్నట్లు కాంగ్రెస్ వర్గాల సమాచారం. గతంలో కాంగ్రెస్ నాయకులను ఇబ్బందిపెట్టిన పోలీస్ అధికారులు ఎవ్వరినీ వదిలిపెట్టబోమని రేవంత్ హెచ్చరించారు. ఇప్పుడు ఆయనే ముఖ్యమంత్రి అయ్యారు కాబట్టి ఎవరిపై ఎలాంటి చర్యలు వుంటాయోనని పోలీసుల్లో గుబులు మొదలయ్యింది. ఓ సామాజిక వర్గానికి చెందిన పోలీసులకు ఎన్నికలకు ముందు జరిగిన బదిలీల్లో ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. అప్పుడు అధికారంలో వున్న బిఆర్ఎస్ తమ ఎమ్మెల్యేల సిఫారసులతోనే పోలీసుల బదిలీలు చేపట్టినట్లు తాజా ప్రభుత్వం గుర్తించింది.తమకు అనుకూలంగా ఉన్న అధికారులను తమ తమ నియోజకవర్గ పరిధిలో బదిలీలు చేయించుకున్నారనీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అపవాదు ఉంది. ఇలా బిఆర్ఎస్ కు అనుకూలంగా జరిగిన బదిలీలు, బాధ్యతలు చేపట్టిన తర్వాత అలాంటి అధికారుల తీరుపై ఉన్నత స్థాయిలో విచారణ చేయాలంటూ రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.ఈ విచారణ నివేదిక తరువాత పోలీసు శాఖలో భారీ ఎత్తున బదిలీలు ఉండే అవకాశాలున్నాయి.

ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే

● సంచలన వ్యాఖ్యలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
● ఇందుకోసం తనవంతు కృషి చేస్తానంటూ వ్యాఖ్య
● ప్రధాని హోదాలో మన్మోహన్ సింగ్‌హామీ ఇచ్చారని వెల్లడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన సందర్భంగా ప్రధాని హోదాలో మన్మోహన్ సింగ్ హామీ ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయకపోవడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఏపీకి ప్రత్యేక హోదా ప్రకటించాలని కేంద్రాన్ని కోరుతానని చెప్పారు. పొరుగు రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించే విషయంలో తనవంతు కృాఎషి చేస్తానని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను తెలంగాణ, ఏపీ రాష్ట్రాలుగా విభజించిన కేంద్ర ప్రభుత్వం. ఇరు రాష్ట్రాల ప్రయోజనాల కోసం పలు హామీలు ఇచ్చిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈమేరకు మంగళవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనిని అన్నారు. ఢిల్లీలో త్వరలో తెలంగాణ భవన్ నిర్మిస్తామని చెప్పారు. హైదరాబాద్ కు వెళ్లాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ విషయంపై చర్చిస్తామని తెలిపారు. రాష్ట్రంలో రోడ్ల నిర్మాణంపై నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ఏఐ) చైర్మన్ ను కలవనున్నట్లు మంత్రి చెప్పారు. తెలంగాణలో 340 కిలోమీటర్ల మేర హైవేను ఆరు లైన్లుగా అభివృాఎద్ధి చేయాలని కోరనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి వెల్లడించారు.

బదలీల కుదుపు

● రేవంత్ రెడ్డి కార్యదర్శిగా షానవాజ్ ఖాసిం ● సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్గా గుర్తింపు ● ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ కొత్త ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యదర్శిగా సీనియర్ ఐపీఎస్ అధికారి షానవాజ్ ఖాసిం నియమితులయ్యారు . ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ముఖ్యమంత్రి శాంతిభద్రతలపై దృాఎష్టి సారించారు. కీలకమైన హైదరాబాద్, దీనికి ఆనుకుని ఉన్న రెండు కమిషనరేట్లను మరింత బలోపేతం చేసేలా చర్యలు తీసుకున్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లకు కొత్త అధిపతులను నియమించారు. మొత్తం అయిదుమంది సీనియర్ ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కొద్దిసేపటి కిందటే జీవో 1632ను విడుదల చేశారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్గా కొత్తకోట శ్రీనివాస్ రెడ్డిని నియమించారు. ప్రస్తుతం ఆయన పోలీస్ విభాగం ఆర్గనైజేషనల్ అండ్ లీగల్ అదనపు పోలీస్ డైరెక్టర్గా పని చేస్తున్నారు. యాంటీ నార్కొటిక్స్ బ్యురో డైరెక్టర్గా సందీప్ శాండిల్య బదిలీ అయ్యారు. హైదరాబాద్ ట్రాఫిక్ విభాగం అదనపు కమిషనర్ జీ సుధీర్ బాబుకు స్థానచలనం కలిగింది. ఆయనను రాచకొండ పోలీస్ కమిషనర్గా బదిలీ చేశారు. అక్కడున్న దేవేంద్ర సింగ్ చౌహాన్కు పోస్టింగ్ ఇవ్వలేదు ప్రభుత్వం. సైబరాబాద్ జాయింట్ కమిషనర్ (అడ్మిన్) అవినాష్ మహంతి బదిలీ అయ్యారు. సైబరాబాద్ కమిషనర్గా అపాయింట్ అయ్యారు. ప్రస్తుతం అక్కడున్న స్టీఫెన్ రవీంద్ర బదిలీ అయ్యారు. ఆయనకు పోస్టింగ్ ఇవ్వలేదు. డీఎస్ చౌహాన్, స్టీఫెన్ రవీంద్రలను డీజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. దీనికి కొనసాగింపుగా మరో జీవోను విడుదల చేశారు శాంతికుమారి. రేవంత్ రెడ్డి కార్యదర్శిగా సీనియర్ ఐపీఎస్ అధికారి షానవాజ్ ఖాసింను నియమించారు. ఆయన 2003 ఐపీఎస్ బ్యాచ్కు చెందిన అధికారి. ప్రస్తుతం మల్టీ జోన్ 2 పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్గా పని చేస్తోన్నారు. రేవంత్ రెడ్డి కార్యదర్శిగా బదిలీ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మనకంటే బాగా చేయాలని కోరుకుందాం

● అధికార పార్టీ వాళ్లు మన మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తారన్న హరీశ్ రావు ● పార్టీ పెట్టినప్పుడూ ఎన్నో ఇబ్బందులు పడ్డామని మాజీ మంత్రి వ్యాఖ్య ● పంచాయతీ, పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా చూపిద్దామన్న హరీశ్ రావు ● కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీల అమలు కోసం పోరాడుదామని పిలుపు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అధికార పార్టీ వాళ్లు మన మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తారని, టీఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడూ ఎన్నో ఇబ్బందులు పడ్డామని, ఆ ఇబ్బందులను ఎదుర్కొని ఎన్నో విజయాలు సాధించామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సంగారెడ్డిలో నిర్వహించిన బీఆర్ఎస్ కృాఎతజ్ఞత సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 2004లో కాంగ్రెస్ మనతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిందని, తెలంగాణపై కేసీఆర్కి ఉన్న ప్రేమ ఇతరులకు ఉండదని వ్యాఖ్యానించారు. పద్నాలుగేళ్లు కష్టపడి, పదవులు గడ్డి పోచల్లా వదిలేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామన్నారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటామన్నారు. ఓడినందుకు కుంగిపోవద్దని... వచ్చే పంచాయతీ, పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా చూపిద్దామన్నారు. రాష్ట్రమంతా కొంత ఇబ్బంది ఉన్నా సంగారెడ్డిలో ఈసారి గులాబీ జెండా ఎగిరిందని కార్యకర్తలకు కితాబునిచ్చారు. చింతా ప్రభాకర్ ఆరోగ్యం దెబ్బ తిన్నా ప్రతి ఒక్క కార్యకర్త అభ్యర్థిగా కష్టపడి పని చేశారని ప్రశంసించారు. అధికా రంలో ఉన్నప్పుడు పార్టీ పొంగిపోలేదని, లేనప్పుడు కుంగిపోదని అన్నారు. బీఆర్ఎస్ అధికారపక్షంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా మనం ప్రజల పక్షాన్నే ఉంటామన్నారు. తెలంగాణాని అన్ని రంగాల్లో దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెట్టింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు. ప్రజలు కాంగ్రెస్కు అవకాశమిచ్చా రని, మనకంటే బాగా పని చేయాలని కోరుకుందామని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీల అమలు కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడే వారికి భవిష్యత్తు ఉంటుందని, ఆ అవకాశం మనకు ఉందన్నారు. కార్యకర్తలు ఎవరూ కూడా అధైర్యపడవద్దని, ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారని, అందరం కలసి పని చేద్దామన్నారు. ఓటమిపై సమీక్ష జరుపుకుందామని, తప్పొప్పులు సరిచేసుకొని ప్రజల పక్షాన నిలబడుదామన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం. 06/AEE2/DB/EBD/2023-24/e-proc/1213 తేది: 08-12-2023
పనుల సంఖ్య (03). మొత్తం అంచనా వ్యయం వరుసగా: రూ. 35,59,471/-, రూ. 15,86,458/1. బిడ్ సమర్పించుటకు ముగింపు తేది మరియు సమయం: 27-12-2023 మ॥ 2.30 గం॥ల వరకు. బిడ్ మూల్యాంకనం ప్రారంభ తేదీ మరియు సమయం: 27-12-2023 మ॥ 3.00 గం॥ల తరువాత. మరిన్ని వివరాలను www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం॥ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్&బి) ఈస్ట్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
DIPR.RO.No.2225-DP/CL/Advt/1/2023-24, Dt : 12-12-2023

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
నిట్ నెం.29/DB/EE/Alwal Circle/GHMC/2023-24, తేదీ: 08-12-2023
పని పేరు: సూపర్ లూ స్టార్ డీలక్స్ పోర్టబుల్ మొబైల్ టాయిలెట్లు మరియు VVIP సరఫరా & ఇన్‌స్టాలేషన్. అంచనా వ్యయం రూ. లక్షలలో : 21.30 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 12-12-2023 మ॥ 4.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 13-12-2023 మ॥ 4.30 గం॥లకు. EE పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అల్వాల్ సర్కిల్ - 27, GHMC, తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం॥ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అల్వాల్ సర్కిల్-27, GHMC
DIPR.RO.No.8601-PP/CL/Advt/1/2023-24 , Dt : 12-12-2023

fincare Small Finance Bank
బ్రాంచ్ చిరునామా మార్పు కొరకు బహిరంగ ప్రకటన
ఇది సాధారణ ప్రజలకు మరియు ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క కస్టమర్‌లకు, కింది బ్రాంచ్ చిరునామా మార్చబడుతుందని తెలియజేయడం. ప్రస్తుతం బ్రాంచ్‌లో నిర్వహిస్తున్న అన్ని ఖాతాలు/లావాదేవీలు అలాగే ఉంటాయి. లొకేషన్ యొక్క పాత మరియు కొత్త చిరునామా యొక్క వివరాలు అలాగే మార్పు యొక్క ప్రభావవంతమైన తేదీతో అనుబంధం-Aగా నోటీసుతో జతచేయబడింది. కస్టమర్‌లు తమ లావాదేవీల కోసం బ్రాంచ్ మేనేజర్‌ని/కొత్త లొకేషన్‌ను సందర్శించాలని కోరారు
మరింత సమాచారం కోసం, దయచేసి మమ్మల్ని సందర్శించండి లేదా క్రింది శాఖ యొక్క బ్రాంచ్ మేనేజర్‌ని సంప్రదించండి. ఈ నోటీసుతో అనుబంధించబడిన అనుబంధం-Aలో బ్రాంచ్ మేనేజర్ యొక్క సంప్రదింపు నంబర్ అందించబడింది. ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.
"Annexure-A"

సం.	బ్రాంచ్	రాష్ట్రం	చిరునామా మార్పు కొరకు అమలు తేదీ	పాత చిరునామా	క్రొత్త చిరునామా	సంప్రదించవలసిన నెం.
1	ఆర్మూర్ - 10515	తెలంగాణ	13-01-2024	ఇం.నం. 1-2-36/5, 1వ అంతస్తు, గాంధీ రోడ్, శాస్త్రి నగర్, ఆర్మూర్ కోటక్ బ్యాంక్ పైన, మండల-ఆర్మూర్-జిల్లా-నిజామాబాద్-503224 (TS), ఇండియా	1వ అంతస్తు, ఏ.నెం. 01, సర్వే నెం. 103, మామిడిపల్లి, విజయ పబ్లిక్ స్కూల్ ప్రక్కన, యంజి హాస్పిటల్ రోడ్, ఆర్మూర్ జిల్లా నిజామాబాద్ 503224 (TS)	9959322783

Repco Home Finance
REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
విశాఖపట్నం ఆఫీస్ : బిడి. నెం. 48-14-44, ఆనంద్ టవర్స్, అసిల్‌మెట్ట, రామా టాకీస్ రోడ్, విశాఖపట్నం - 530016.
ఇ-వేలం విక్రయ ప్రకటన
రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టిన స్థిరాస్తుల విక్రయం.
స



ప్రపంచాన్ని నడిపే సాధనం ఇంధనం

ప్రపంచాన్ని నడిపే సాధనం ఇంధనం (శక్తి). శక్తిని ఉత్పత్తి చేయడం కాని, నాశనం చేయడం కాని అసాధ్యమే. శక్తిని ఒక రూపం నుంచి మరొక రూపంలోకి మాత్రమే మార్చవచ్చని సైన్స్ మౌళిక సూత్రీకరణ చేసింది. బొగ్గు దహనంలో ఉష్ణం, ఉష్ణంతో నీరు మరిగి ఆవిరి కావడం, ఆవిరితో టర్బైన్లు తిరగడం, టర్బైన్లు కదల డంతో విద్యుత్తు జననం, విద్యుత్తుతో బల్బులు వెలగడం, యం త్రాలు నడవడం మనకు తెలుసు. విద్యుచ్ఛక్తి, యాంత్రిక శక్తి, రసాయన శక్తి, ఉష్ణశక్తి, స్థితిశక్తి, గతిశక్తి లాంటి పలు రూపాల్లో ఉన్న శక్తిని ఒక రూపం నుంచి మరో రూపంలోకి సులభంగానే మార్చవచ్చు.

దహన క్రియలో మండుతూ ఉష్ణశక్తిని విడుదల చేసే సంప్రదాయ శిలాజ ఇంధనాలలో వాయు (యల్పిజీ), ద్రవ (పెట్రోల్), ఘన (బొగ్గు/వంట చెరుకు) ఇంధనాలు లాంటి తరిగే ఇంధనాలతో పర్యావరణ కాలుష్యం అధికంగా నమోదు అవుతున్నది. సౌర, పవన, అలల శక్తి వనరులను సంప్రదాయేతర, తరగని, వునరుత్పాదక ఇంధనాలుగా వ్యవహరిస్తారు. తరిగే ఇంధనాల వినియోగంతో గాలి కాలుష్యం, పర్యావరణ/వాతావరణ ప్రతికూల మార్పులు, ప్రకృతి దుర్వినియోగం లాంటివి కలుగుతాయి. సంప్రదాయ ఇంధనాల వినియోగంతో వాటి లభ్యత తగ్గుతూ, కార్బన్ ఉద్గారాలు పెరుగుతాయి. తరగని సంప్రదాయోతర ఇంధనాల వినియోగంతో భూగ్రహం ఉన్నంతకాలం వాటి కొరత అసలే ఉండదు. ఇలాంటి వునరుత్పాదక ఇంధనాలు దేశాభివృద్ధిలో అత్యంత ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి. ఇలాంటి పర్యావరణ హిత తరగని ఇంధనాలే భవిష్యత్తు ఆశారూపాలుగా నిలుస్తున్నాయి. ఇంధనాల విచ్చలవిడి వాడకాన్ని తగ్గించడం, ఇంధన పొదువు మార్గాలను వివరించడం, ప్రజారవాణను ఆశ్రయించడం లాంటి తగు జాగ్రత్తలను సామాన్య జనానికి, విద్యార్థిలోకానికి, ఇంధన వినియోగదారులకు వివరించడానికి ప్రతి ఏట 14 డిసెంబర్న జాతీయ శక్తి పరిరక్షణ దినం పాటించుట ఆనవాయితీగా మారింది.ప్రపంచ జనాభాలో 18 శాతం ఉన్న భారతంలో ప్రపంచ శక్తి వినియోగంలో 6 శాతం మాత్రమే అని తెలుస్తున్నది. దేశ ప్రగతిని శక్తి తలసరి వినియోగం ఆధారంగా నిర్ణయించే ఆధునిక డిజిటల్ యుగంలో ప్రపంచ మానవాళి ఉన్నది. పేద దేశాల్లో శక్తి తలసరి వినియోగం అతి తక్కువగా ఉండడం, ధనిక దేశాల్లో అత్యధికంగా ఉండడం సహజంగా కనిపిస్తుంది. చైనా, అమెరికా, రష్యా, ఇండియా, జపాన్, కెనడా, యూకె లాంటి దేశాలు అధిక విద్యుత్తును వినియోగిస్తున్నాయి. శక్తి తలసరి వినియోగంలో అగ్రభాగాన ఐస్లాండ్ (53,832 కెడబ్ల్యూహెచ్), కెనడా (15,438), అమెరికా (13,098), ఆస్ట్రేలియా (10,071), జపాన్ (8,010), చైనా (4,906 కెడబ్ల్యూహెచ్)లు నమోదైనాయి. ఇండియాలో తలసరి శక్తి వినియోగం 1208 కెడబ్ల్యూహెచ్ మాత్రమే నమోదైంది. భారత్లో 17 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల శక్తి తలసరి వినియోగం జాతీయ సగటు కన్న తక్కువగా, 19 రాష్ట్రాల్లో అధికంగా నమోదు అవుతున్నాయి. అత్యధిక తలసరి వినియోగం దాద్రా, నగర్ హవేలి 15,517 కెడబ్ల్యూహెచ్తో తొలి స్థానంలో ఉండగా, బీహార్లో కనిష్టంగా 332 కెడబ్ల్యూహెచ్ మాత్రమే ఉన్నది. ఆంధ్రప్రదేశ్లో 1,319, తెలంగాణలో 1,551 కెడబ్ల్యూహెచ్ తలసరి వినియోగం గమనించబడింది. ఇండియాలో 74 శాతం శక్తిని పారిశ్రామిక, వ్యవసాయరంగాలు మాత్రమే వినియోగిస్తుండగా, తరువాత 3వ స్థానంలో గృహ వినియోగం ఉందని తెలుస్తున్నది. ప్రపంచ కార్ల మార్కెట్లో 5వ స్థానంలో ఉన్న ఇండియా మొదటి మూడు స్థానాల్లో చేరడానికి ఎంతో సమయం పట్టదని, 2030 నాటికి దాదావు 40 కోట్ల కార్లు వినియోగంలో ఉంటాయని తేలుతున్నది. కార్లు, ఇతర వాహనాల వినియోగం పెరుగుట వల్ల ఇంధన ఉపయోగం, రవాణ రద్దీ, రోడ్ల వసతుల కొరత, గాలి కాలుష్యం, నగరాల్లో కాలుష్య మబ్బులు కమ్మడం లాంటి పలు అనర్థాలు తప్పనిసరి జరుగుతున్నాయి. నడక, ప్రజా రవాణ, సైక్లింగ్, రైలు మార్గాలు, రోడ్ల విస్తరణతో పాటు పర్యావరణ హిత కార్లు సత్వరమే రావలసి ఉంది. శిలాజ చమురు ఇంధన వాహనాలకు నెమ్మదిగా చరమగీతం పాడుతూ, విద్యుత్తు కార్లు ప్రవేశించాల్సి ఉంది. 2030 నాటికి కనీసం 30 శాతం విద్యుత్తు వాహనాలు రానున్నాయని, వీటి వినియోగం పెరుగుతూ, చమురు వాహనాల ఉపయోగం తగ్గినవుడుమనం ఆశించిన కాలుష్య మబ్బులు వేగంగా తొలగి పోయే మంచి రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలుస్తున్నది. 2020లో విద్యుత్తు కార్ల అమ్మకాలు 2.1 మిలియన్లకు చేరాయని, నేడు విద్యుత్తు కార్ల అమ్మకాలు 2 శాతం ఉండడం శుభ సూచకమనే చెప్పాలి. విద్యుత్తు వాహనాల వినియోగం వాటి స్టోరేజ్ బ్యాటరీల లభ్యత మీదనే ఆధారపడి ఉంటాయి. వాహన స్టోరేజి బ్యాటరీలు ఇండియాలో తయారు కాని కారణంగా విదేశాల నుంచి దిగుబడి చేసుకోవలసి వస్తున్నది. 2021లో ఇండియా 1 బిలియన్ డాలర్ల విలువైన లిథియం బ్యాటరీలను దిగుబడి చేసుకుంది. విద్యుత్తు వాహనాల వినియోగాన్ని పెంచడానికి భారత ప్రభుత్వం ఫేమ్-2 పథకం కింద రూ: 10,000 కోట్లు, పియల్ఐ బ్యాటరీ సెల్స్ పథకం కింద రూ: 18,100 కోట్లు, పియల్ఐ ఆటోమోటివ్ విడిభాగాల పథకానికి రూ: 25,938 కోట్లు వెచ్చిస్తున్నది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వాములు చమురు వాహనాల వాడకాన్ని తగిస్తూ, విద్యుత్తు వాహనాల వినియోగం పెంచితే పర్యావరణానికి, వాహనదారుల ఖర్చులకు కల్లెం పడుతుంది.

నిత్యజీవితంలో శక్తి వనరులను కనిష్టంగా వాడడం, కార్యదక్షత అధికంగా ఉన్న వాహనాలను వినియోగించడం, విద్యుత్తు వాహనాల వాడకాన్ని పెంచడం, ప్రజారవాణ వ్యవస్థను పటిష్ట పరచడం, శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించడం, పర్యావరణహిత ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించడం, సంప్రదాయేతర శక్తి ఉత్పత్తిని పెంచడం, సియఫ్యుల్/యల్ఈడి బల్బుల వాడకం, స్మార్ట్ పవర్ సిస్టమ్స్/ప్రోగ్రామబుల్ థర్మోస్టాట్స్ వాడడం, ఎఫిషియంట్ ఎలక్ట్రానిక్ ఉపకరణాలు వాడడం, శక్తి వృధాను అరికట్టడం, గీజర్ల వాడకాన్ని తగ్గించడం, ఉష్ణబంధక/లీక్ ప్రూప్ నిర్మాణాలు చేపట్టడం, హెచ్వి ఏసి ఎనర్జీ స్టార్ అప్గ్రేడెడ్ ఉపకరణాలను వాడడం లాంటి చర్యలు/జాగ్రత్తలు మాత్రమే ఆరోగ్యకర భవిష్యత్తుకు వునాదులని భావిద్దాం. కనిష్ట శక్తి వినియోగంతో బిల్లుల ఖర్చు తగ్గడం, జాతీయ శక్తి కొరత సమస్య తీవ్రత తగ్గడం, ఫారిన్ ఎక్స్ఛేంజ్ సమస్యను తగ్గించడం, పర్యావరణ కాలుష్యాన్ని కట్టడి చేయడం వంటి అంశాల్లో జాగ్రత్త పడాలి. ఇంధన వాడకాన్ని తగ్గించడానికి సైక్లింగ్, ప్రజా రవాణలను వాడడం అలవాటు చేసుకోవాలి. శిలాజ ఇంధన వాహనాలకు బదులు ఎలక్ట్రానిక్ వాహనాల వినియోగం భవిష్యత్తు ఆశాకిరణంగా తోస్తున్నది. ఇంట్లో/కార్యాలయాల్లో అనవసరంగా బల్బులు, ఫ్యాన్లు, ఏసిలు (24-26 డిగ్రీలు), గీజర్లు, టివీలు, ఐరన్ బాక్సుల వాడకాన్ని ప్రతి ఒక్కరు భాద్యతగల పౌరుల వలె కట్టడి చేయాలి. కార్యాలయ, ఇంటి పైకప్పుల్లో సౌరశక్తి ఉత్పత్తి ఏర్పాట్లు తప్పనిసరి చేయాలి. సౌరశక్తితో వీధి దీపాల వాడకం ఉండేలా చూసుకోవాలి. పవన, అలల శక్తి ఉత్పత్తులను పెంచడాన్ని ప్రోత్సహించాలి.

తెలంగాణ స్ఫూర్తితో ఏపీలోనూ కాంగ్రెస్ అడుగులు

- పాత కాపులను తిరిగి రప్పించే ప్రయత్నాలు
- కాంగ్రెస్ లో వైఎస్ షర్మిల కీలక పాత్ర పోషిస్తారని గిడుగు ప్రకటన
- షర్మిలతో వైఎస్ అభిమానులు మళ్లీ కాంగ్రెస్లోకి
- ఎన్నికల నాటికి ఏపిలో హస్తం పార్టీకి సానుకూల పరిస్థితులు
- రాష్ట్రాన్ని రెండుగా ముక్కలు చేసిందన్న ఆగ్రహం చల్లారుతుందా?

బి వెంకట రమణ
94407 40015

ఆంధ్రప్రదేశ్ లో వైసీపీకి ఇక నూకలు చెల్లినట్లేనా? ఇప్పటికే తీవ్ర అసంతృప్తితో ఉన్న పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు, శ్రేణులు గంపగుత్తగా వెళ్లి పోవడానికి ఒక పార్టీ రెడీ అవుతోందా? అంటే జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తే అదే జరుగుతుందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.ఇంతకీ వైసీపీని అంతగా బెంబేలెత్తిస్తున్న ఆ పార్టీ ఏమిటయ్యా అంటే.. అదేమీ కొత్తగా పుట్టుకొచ్చిన పార్టీ కాదు. దశాబ్దాల పాటుఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏకఛత్రాధిపత్యంగా అధికారం చెలాయించిన పార్టీయే రాష్ట్ర విభజన తరువాత ఇరు తెలుగు రాష్ట్రాల లోనూ నామమాత్రంగా మిగిలిన పార్టీ. ఔను కాంగ్రెస్ పార్టీ. రాష్ట్ర విభజన అనంతరం అటు తెలంగాణలోనూ, ఇటు ఏపీలోనూ కూడా ఆ పార్టీ అధికారానికి దూరమైంది. అంతే కాదు, ఇరు రాష్ట్రాలలోనూ ఆ పార్టీ ఉనికి మాత్రంగా మిగిలిపోయింది. అటువంటి పార్టీ రాష్ట్ర విభజన తరువాత దాదావుగా దశాబ్దం తరువాత తెలంగాణలో వుంజుకుంది. తెలంగాణలో సొంత కుంపటి పెట్టుకుని చక్రం తిప్పాలనుకున్న వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల.. సరిగ్గా ఎన్నికలకు ముందు పార్టీ తెలంగాణలో పోటీకి దూరం అని ప్రకటించి కాంగ్రెస్ నెత్తిన పాలు పోశారు. కాంగ్రెస్ కు మద్దతుగానే తమ పార్టీ పోటీ నుంచి వైదొలగుతుందని షర్మలచేసిన ప్రకటనతో వైఎస్సార్టీపీకి తెలంగాణలో నూకలు చెల్లినట్లైం ది. ఆమె నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ దాదావు పార్టీ అంతా రాజీనామా చేసింది. షర్మిల వైఎస్సార్టీపీని కాంగ్రెస్లో విలీనం చేయకపోయినా.. పోటీ నుంచి కాంగ్రెస్ కు మద్దతుగా వైదొలగుతున్నట్లు చేసిన ప్రకటనతో అదే జరిగినట్లైంది. ఇక ఇప్పుడు ఏపీలో ఎన్నికలకు వేళయ్యింది. అయితే తెలంగాణలోలా ఏపీలో కాంగ్రెస్ పట్ల ప్రజా బాహుల్యంలో సానుకూలత ఇసుమంతైనా లేదు. తెలంగాణ లో తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పాట్ల సానుకూలత ఉంటే, ఏపీలో మాత్రం తమ అభీష్టానికి వ్యతిరేకంగా రాష్ట్రాన్ని రెండుగా ముక్కలు చేసిందన్న ఆగ్రహం జన బాహుల్యంలో బలంగా వ్యక్తం అవుతోంది. ఆ కారణంగానే రాష్ట్ర విభజన తరువాత జరిగిన రెండు ఎన్నికలలో కాంగ్రెస్ ఏపీలో జనం ఆ పార్టీని అసెంబ్లీలో అడుగుకూడా పెట్టనివ్వకుండా శిక్షించారు. పదేళ్ల తరువాత కూడా ఏపీ ప్రజలలో ఆ పార్టీ పట్ల ఆగ్రహం చల్లారలేదు. అటువంటి పరిస్థితుల్లో ఏపీలో ఆ పార్టీ వుంజుకోవడానికి షర్మిల రూపంలో ఒక ఆశ కనిపించింది.

ఇక ఇప్పుడు షర్మిలకు తెలంగాణలో చేయడానికి ఏ పనీ లేదు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత కూడా తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ కంటే సమరులు, అనుభవజ్ఞులూ ఉన్నారంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు.. ఆమెను తెలంగాణ రాజకీయాల నుంచి దాదావు దూరం చేసేసినట్లేనని పరిశీలకులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఆమె కాంగ్రెస్ గూటికి చేరి.. తెలంగాణను వదిలి ఏపీలో రాజకీయాలు చేసుకోవలసిందేనని కూడా విశ్లేషిస్తున్నారు. కాగా వైఎస్సార్టీపీ కాంగ్రెస్ లో విలీనం అంటు పెద్ద ఎత్తున చర్చ జరుగుతన్న సమయంలోనే ఇక ఆమె రాజకీయ క్షత్రం ఏపీయే తప్ప తెలంగాణ అయ్యే అవకాశాలు ఇసుమంతైనా లేవని విస్పష్టంగా చెప్పింది. ఏపీ జనం దివంగత సీఎం వైఎస్ రాజకీయ వారసుడిగా ఆయన కుమారుడు జగన్ కు 2019 ఎన్నికలలో ఒక చాన్స్ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పగ్గాలు కట్టబెట్టారు. అయితే సీఎంగా ఆయన తీరు, ఆయన పాలనపై నాలుగున్నరేళ్లలోనే విసిగిపోయారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా? ప్రభుత్వాన్ని గద్దె దించుదామా అని జనం ఎదురు చూస్తున్న పరిస్థితి ఇప్పుడు ఏపీలో నెలకొని ఉంది. అలాంటి సమయంలో ఏపీ కాంగ్రెస్ లోకి వైఎస్ తనయ షర్మిల అడుగుపెట్టనున్నది. ఆమె కాంగ్రెస్ గూటికి చేరి ఏపీలో పని చేయనున్నారు. ఈ విషయం ఇంకెంత మాత్రం ఊహాగానం కాదు. ఎందుకంటే ఏపీ పీసీసీ చీఫ్ గిడిగు రుద్రరాజు స్వయంగా షర్మిల ఏపీ కాంగ్రెస్ లో చేరనున్నట్లు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ లో వైఎస్ షర్మిల కీలక పాత్ర పోషిస్తారని గుడుగు పేర్కొన్నారు. దీంతో ఇంత కాలం ఆమె ఏం చేసినా ఆమె టార్గెట్ మాత్రం ఏపీ సీఎం, తన సోదరుడు జగన్ మాత్రమేనని తేటతెల్లమైపోయింది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా కర్నాటక సీఎం డీకే శివకుమార్ తో తెలంగాణలో వైఎస్సార్టీపీ విలీనం చర్చల సందర్భంగా చెప్పినట్లు రాజకీయవర్గాలలో చర్చ జరుగుతోంది. ఆ కారణంతోనే వైఎస్సార్టీపీని కాంగ్రస్ లో విలీనం ప్రతిపాదనను ఆమె కాంగ్రెస్ ముందుంచారని కూడా అంటున్నారు. అయితే వైఎస్సారీపీ విలీనం ప్రతిపాదన ద్వారా తెలంగాణలో తనతో కలిసి నడిచిన వారికి న్యాయం చేయాలన్నదే ఆమె ఉద్దేశం. అయితే ఆమె ప్రతిపాదనను తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా వ్యతిరేకించడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆమె తెలంగాణలో పోటీ నుంచి కాంగ్రెస్ కు మద్దతుగా వైదొలిగారని విశ్లేషిస్తున్నారు. ఆమె ఏపీ కాంగ్రెస్ లోకి వస్తే.. ఏపీ కాంగ్రెస్ లో ఒక్క సారిగా నూతనోత్సాహం వస్తుందని కాదు కానీ.. అధికార వైసీపీ మాత్రం వూర్తిగా బలహీనపడుతుంది. ఏదో ఒక మేరకు కాంగ్రెస్ వుంజుకునే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఏపీలో వైఎస్ వారసుడిగా భావించి జగన్ పంచన చేరిన వూర్వ కాంగ్రెస్ వాదులంతా మళ్లీ కాంగ్రెస్ లోకి వలస వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. జగన్ పార్టీలో ఇమడ లేక, మరో మార్గం కానరాక పార్టీలోనే అనామకులుగా మిగిలిపోయిన మాజీ కాంగ్రెస్ నాయకులు ఒక్కరొక్కరుగా లేదా గంపగుత్తగా కాంగ్రెస్ లోకి వచ్చేసే అవకాశాలు ఉన్నాయి. షర్మిల ఏపీ కాంగ్రెస్ లోకి వస్తున్నారన్న వార్త ఇలా బయటకు వచ్చిందో లేదో అలా వైసీపీలో ఆందోళన తారస్థాయికి చేరుకుంది. ఆళ్ల రామకృష్ణారెడ్డి రాజీనామాను కూడా షర్మిల ఏపీ ఎంట్రీ ఖాతాలో వేసేస్తున్నారు. వైఎస్ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఓ వెలుగు వెలిగి ఇప్పుడు అనామకంగా జగన్ పార్టీలో కొనసాగుతున్న వారంతా కాంగ్రెస్ వైవు చూసే అవకాశం ఉంది.

సరిగ్గా ఆ సందర్భంలోనే షర్మిల తెలంగాణలో పోటీ నుంచి వైదొలిగి ఏపీలో కాంగ్రెస్ లో కీలక పాత్ర పోషిస్తారనీ, పార్టీ అధ్యక్ష పగ్గాలను ఆమె చేపట్టినా ఆశ్చర్యం లేదనీ చెప్పింది. ఇప్పుడు జరుగుతున్న పరిణామాలను గమనిస్తే అదే జరిగే అవకాశాలు ఉన్నాయనిపించక మానదు. షర్మిల కాంగ్రెస్ పార్టీ గూటికి చేరితే పార్టీ ఆమెను వైఎస్ వారసురాలిగా ఆహ్వానించే అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా వైసీపీలో జగన్ తీరు నచ్చకపోయినా గత్యంతరం లేక ఆ పార్టీలో కొనసాగుతున్న మాజీ కాంగ్రెస్ వాదులందరికీ షర్మిల చేరికతో సొంత గూటికి ద్వారాలు తెరిచినట్లౌతుంది. వైఎస్ వర్గంగా వారంతా షర్మిల నాయకత్వం కింద పని చేయడానికి ఎటువంటి అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశాలు ఉండవు. అదీ గాక ప్రస్తుతం ఏపీ కాంగ్రెస్ లో పదవులలో ఉన్నవారంతా నామ్ కే వాస్తే గా పదవులలో కొనసాగుతున్నవారే కానీ రాష్ట్రంలో పార్టీ పటిష్టతకు, బలోపేతానికి వారు చేసిందిగానీ, చేయగలిగింది కానీ ఏమీ లేదనే చెప్పారు. అదే గనుక ఇప్పుడు షర్మిల కాంగ్రెస్ గూటికి చేరి పార్టీలో కీలకంగా వ్యవహరిస్తే.. కాంగ్రెస్ శ్రేణులలో ఉత్సాహం రావడమే కాకుండా.. పార్టీ కార్యక్రమాలలో అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్న నేతలలో చురుకు వుదుతుంది. అదే సమయంలో పార్టీని వీడి ఇతర పార్టీలలో సర్దుకున్న వారంతా తిరిగి పార్టీ గూటికి చేరే అవకాశాలున్నాయి. ప్రజలలో కూడా వైఎస్ రాజశేఖరరెడ్డి పట్ల ఉన్న అభిమానం షర్మిల కారణంగా పార్టీకి ప్లస్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇక జగన్ విషయానికి వస్తే తండ్రి మరణం తరువాత కాంగ్రెస్ తో విభేదించి సొంత పార్టీ పెట్టుకున్నారు. అప్పట్లో వైఎస్ కుటుంబం మొత్తం ఆయన వెన్నంటి నిలిచి వైఎస్ రాజకీయ వారసుడు జగనే అని చాటారు.

అయితే అధికారపగ్గాలు చేపట్టిన తరువాత ఆయన తీరుతో కుటుంబం మొత్తం ఆయనకు దూరమైంది. మరీ ముఖ్యంగా సొంత బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విషయంలో జగన్ వ్యవహరించిన తీరు, ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డికి వత్తాసుగా వివేకా కుమార్తెను ఇబ్బందులకు గురి చేసిన సంఘటనలతో కుటుంబం జగన్ కు దూరమైంది. చివరకు సొంత తల్లి, చెల్లి కూడా ఆయనకు దూరం జరిగారు. అదే సమయంలో వివేకా హత్య కేసు దర్యాప్తు తీరుపై డాక్టర్ సునీత చేసిన, చేస్తున్న న్యాయపోరాటానికి షర్మిల మద్దతుగా నిలవడంతో వైఎస్ కుటుంబం షర్మిల వెనుక నిలిచారు. ఇక ప్రజలు కూడా వైఎస్ వారసుడిగా జగన్ ను చూడటం ఎప్పుడో మానేశారు. అన్నిటికీ మించి ఇప్పటికే అధికార పార్టీలో 30 మందికి పైగా సిట్టింగులకు వచ్చే ఎన్నికలలో పార్టీ టికెట్లు అనుమానమేనన్న ప్రచారం జరుగుతోంది. అటువంటి వారిలో అత్యధికులు కాంగ్రెస్ వైవు చూసే అవకాశం ఉంది. అంతే కాకుండా ఇప్పటికే తల్లినీ, చెల్లినీ దూరం పెట్టిన జగన్ ఇప్పుడు సోదరి తనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ తరఫున ప్రచారం చేపట్టడం ఆయనకు తీవ్ర నష్టం చేయడం ఖాయం. షర్మిల ఏపీ ఎంట్రీతో వైసీపీ తీవ్రంగా నష్టపోతుందని పరిశీలకులు కూడా విశ్లేషిస్తున్నారు. ఆ మేరకు కాంగ్రెస్ బలపడుతుందని చెబుతున్నారు. విజయం సాధించే పరిస్థితి ఉండకపోయినా విపక్షంగా ఎదిగే అవకాశం షర్మిల రాకతో కాంగ్రెస్ కు దక్కినట్లేనని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఈ తరుణంలో షర్మిల కాంగ్రెస్ గూటికి చేరితే.. పార్టీకి దూరమైన అన్ని వర్గాలు, అలాగే వైఎస్ కుటుంబం కాంగ్రెస్ కు దన్నుగా మారే అవకాశాలున్నాయి. ఇది జగన్ కు రాజకీయంగా వూడ్చుకోలేని నష్టం చేకూర్చడం తథ్యమని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

ఎగిసి.. పడిన కెరటంలా మారిన తెలంగాణ బీజేపీ..

- జీహెచ్ఎంసీ, అసెంబ్లీ ఉప ఎన్నికల ఫలితాలతో ఊపు..
- వలస నేతల ఒత్తిడితో.. అనేక ఇబ్బందులు
- క్షేత్రస్థాయికి బీజేపీ ని తీసుకొచ్చిన బండి మార్పుతో పీకల్లోతు కష్టాల్లోకి
- అగ్రనేతలు వచ్చి ప్రచారం చేసినా ఫలితం శూన్యం
- కర్ణాటక ఫలితాల ఎఫెక్ట్ కు తోడుగా బీజేపీబీఆర్ఎస్ రహస్య మైత్రి ప్రచారం
- తాజా ఎన్నికలలో కాస్త మెరుగైన ఫలితంతో ఆశాజనకంగా భవిష్యత్!

ఎం.వి.ఎస్ సత్య
హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి రెండు అసెంబ్లీ ఎన్నికలు దాదావు ఏకపక్షంగా సాగినప్పటికీ.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ప్రజల మద్దతు పొందేందుకు అధికార బీఆర్ఎస్తోపాటు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. మూడు పార్టీలూ తమదే అధికారం అంటూ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్లాయి. అయితే ఈ రేసులో చివరికి కాంగ్రెస్ విజయం సాధించింది. బీఆర్ఎస్, బీజేపీ రెండు, మూడో స్థానానికి పరిమితమయ్యాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ కీలకంగా మారింది. అధికార బీఆర్ఎస్ను గద్దె దించడంలో కీలకపాత్ర పోషించిందనడం కాదనలేని వాస్తవం. 2014, 2018 ఎన్నికలతో పోలిస్తే బాగా వుంజుకున్న కమలం పార్టీ.. 2023లో అధికారంలోకి వస్తుందా అనిపించింది. కానీ, స్వయంకృతాపరాధం.. ఆ పార్టీని మూడోస్థానానికి పరిమితం చేసింది. కాంగ్రెస్కు అధికారం కట్టబెట్టింది. ఒక్కమాటలో చెప్పాలంటే.. బీజేపీ పరిస్థితి ఎగిసి పడిన కెరటంలా మారింది. దాదావు ఏడాదిన్నరగా బీఆర్ఎస్కు ప్రత్యామ్నాయంగా కనిపించిన పార్టీ.. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి మార్పు తర్వాత వూర్తిగా మారిపోయింది. కెరటం వెనక్కు వెళ్లిపోయినట్లుగా.. బీజేపీ గ్రాఫ్ వేగంగా పడిపోయింది.

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ ఉన్న సమయంలో ఆ పార్టీ గ్రామీణ స్థాయిలోకి బలంగా వెళ్లింది. బండి సంజయ్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. అంతేగాక, 2002, ఆగస్టు 29న ప్రారంభించిన ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో పాదయాత్ర చేశారు. ఐదు విడతల యాత్రతో రాష్ట్రంలో పార్టీకి గతంలో కనీ వినీ ఎరుగని హైప్ వచ్చింది. ప్రజలంతా బీఆర్ఎస్ను గద్దె దించేది బీజేపీ మాత్రమే అని అనుకున్నారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు బీజేపీ వైవు చూశారు. సంజయ్ పాదయాత్రలో ప్రజల సమస్యలు వింటూ వారికి భరోసా నిచ్చారు. మరోవైవు పార్టీ శ్రేణుల్లో జోష్ నింపారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికార బీఆర్ఎస్ పార్టీకి గట్టి పోటీ ఇవ్వనుందని రాజకీయ విశ్లేషకులు కూడా భావించారు.జీహెచ్ఎంసీ ఎన్నికలు, జరిగిన ఉపఎన్నికల్లోనూ బీజేపీ మంచి ఫలితాలను సాధించింది. ఈ క్రమంలోనే పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నేతలు కూడా బీజేపీలో చేరడం ఆ పార్టీకి మరింత బలం చేకూరింది. దీనికి బండి సంజయ్ ప్రజాసంగ్రామయాత్ర మరింత ఊవు తెచ్చింది. ఈ క్రమంలో అనేక మంది నాయకులు బీజేపీలో చేరారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఆరు నెలల ముందు.. బండి సంజయ్ పదవీకాలం ముగిసింది. అయితే అధిష్టానం అధ్యక్షుడిని మార్చొద్దని మొదట నిర్ణయిచింది.

కానీ వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరిన నేతలు ఎన్నికల వేళ.. అధ్యక్షుడి మార్పు కోసం పట్టుపట్టారు. అధిష్టానంపై ఒత్తిడి తెచ్చారు. అధ్యక్షుడిని మార్చకుంటే.. తామే మారిపోతామని అల్టిమేటం ఇచ్చారు. ఇలాంటి వలస నేతలకు సొంత పార్టీ నేతలు కూడా జత కలిశారు. దీంతో ఎన్నికల వేళ.. పార్టీని వీడితే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని భావించిన అధిష్టానం సంజయ్ను తప్పించింది. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్రెడ్డిని మరోసారి పార్టీ అధ్యక్షుడిగా చేసింది అధిష్టానం. దీంతో ఒక్కసారిగా రాష్ట్ర బీజేపీలో అయోమయ పరిస్థితి నెలకొంది. పార్టీ కార్యక్రమాలు క్రమంగా డీలాపడుతూ వచ్చాయి.

ఈ క్రమంలోనే కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి జీవం పోసినట్లయింది. ఓ వైవు బీజేపీ వెనకపడినట్లు కనిపించడంతో కాంగ్రెస్ పార్టీ తన జోరును పెంచింది. కర్ణాటక కాంగ్రెస్ నేతలతోపాటు జాతీయ నేతలు తెలంగాణలో విస్తృ తంగా పర్యటించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వం గ్రామస్థాయిలో విస్తృతంగా పర్యటించి పార్టీ శ్రేణులను మేలుకొలిపింది. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే సత్తా ప్రస్తుతం బీజేపీ లేదని డిసైడ్ అయిన ప్రజలు.. కాంగ్రెస్ పార్టీ వుంజుకుందని భావించారు.

ఇక తెలంగాణలో అధికార పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఒక్కటయ్యాయన్న వాదనను కాంగ్రెస్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. లిక్కర్ కేసులో కవితను అరెస్ట్ చేయకపోవడం, కేసీఆర్ అవినీతి పాలన చేస్తున్నాడని కేంద్ర మంత్రులు, స్వయంగా ప్రధాన మంత్రి ఆరోపించడం మినహా అవినీతి కట్టడికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బీజేపీబీఆర్ఎస్ ఒక్కటే అన్న భావనను ప్రజల్లో కల్పించాయి.ఎన్నికలకు నెల రోజులు గడువుందనగా ప్రధాని నరేంద్ర మోదీతోపాటు బీజేపీ అగ్రనేతలు తెలంగాణలో పర్యటించి మరోసారి బీజేపీని బలంగా మార్చే ప్రయత్నం చేశారు. బీసీ సీఎం నినాదం, ఎస్సీ వర్గీకరణ, పసుపు బోర్డు, గిరిజన యూనివర్సిటీ ప్రకటన చేశారు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోవడంతో ఆ పార్టీకి అనుకున్నంత స్థాయిలో ఫలితాలు రాలేదు. బీజేపీ అగ్రనేతలు చేసిన కీలక ప్రకటనలు కూడా బీజేపీని రెండోస్థానంలో క

స్టాక్ మార్కెట్లకు అమ్మకాల సెగ

- 377 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 90 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- 2 శాతం వరకు నష్టపోయిన సన్ ఫార్మా షేరు విలువ

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాల్లో మార్కెట్లు ప్రారంభమైనప్పటికీ కాసేపట్లోనే ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంలో నష్టాల్లోకి జారుకున్నాయి. మరొక వైపు అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడనుండడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మంగళవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 377 పాయింట్లు నష్టపోయి 69,551కి పడిపోయింది. నిఫ్టీ 90 పాయింట్లు కోల్పోయి 20,906కు దిగజారింది.

బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్ : అల్ట్రాటెక్ సిమెంట్ (1.87%), యాక్సిస్ బ్యాంక్ (1.28%), జేఎస్‌డబ్ల్యూ స్టీల్ (1.07%), టీసీఎస్ (0.82%), విప్రో (0.43%).

టాప్ లూజర్స్ : సన్ ఫార్మా (-1.90%), మారుతి (-1.87%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (-1.71%), టైటాన్ (-1.71%), రిలయన్స్ (-1.43%).

కియా సోనెట్: ఫ్రాస్ట్ సులివన్

న్యూదిల్లీ : భారతదేశపు అగ్రశ్రేణి గ్రోత్ అడ్వైజరీ కంపెనీ అయిన ఫ్రాస్ట్ సులివన్, తన యాజమాన్య మొత్తం వ్యయ బెంచ్మార్క్ విశ్లేషణను విడుదల చేసింది. కాంపాక్ట్ ఎస్ యూవీ విభాగంలో సోనెట్ అత్యంత తక్కువ నిర్వహణ ధరను కలిగి ఉందని ఈ విశ్లేషణ వెల్లడించింది. డీజిల్ మోడల్ నిర్వహణ ఖర్చు 14% తక్కువగా ఉండగా, సోనెట్ యొక్క పెట్రోల్ మోడల్ ఈ విభాగం సగటు కంటే 16% తక్కువ నిర్వహణ ఖర్చుతో దీన్ని మరింత ముందుకు తీసుకువెళుతుంది. సోనెట్ యొక్క డీజిల్ మోడల్ డబ్బుకు తగిన వూర్తి విలువ ప్యాకేజీతో విభాగంలో అగ్రస్థానంలో ఉందని విశ్లేషణ వెల్లడించింది. డీజిల్ మోడల్ యాజమాన్యం మొత్తం ఖర్చు సెగ్మెంట్ సగటు కంటే 10% తక్కువగా ఉంది, ఇది దీన్ని ఈ విభాగంలో ఉత్తమ మైనదిగా చేస్తుంది, సెగ్మెంట్ సగటు కంటే 4% తక్కువ తో పెట్రోల్ వేరియంట్ రెండవ ఉత్తమమైన దిగా నిలిచింది. ఈ విభాగంలో ఉత్తమమైన దానికి దగ్గరగా ఉంటోంది. ఇంకా, రెండు మోడళ్ల రెసిడ్యుయల్ విలువ సెగ్మెంట్ సగటు కంటే 3% ఎక్కువగా ఉందని విశ్లేషణ సూచించింది. సోనెట్కు వ్యతిరేకంగా 5 పెట్రో లు, 3 డీజిల్ పోటీ నమూనాలను యాజమాన్యం మొత్తం వ్యయాన్ని మూల్యాంకనం చేసే సమగ్ర విశ్లేషణ ను ఇది కలిగి ఉంటుంది, ఇందులో ప్రాథమిక సముపార్జన ఖర్చు, రెసిడ్యుయల్ విలువ, నిర్వహణ ఖర్చు, ఆర్థిక, బీమా ఖర్చులు, ఇంధన ఖర్చులు ఉంటాయి. ఇంకా, ఫ్రాస్ట్ సులివన్ ప్రతినిధి మాట్లాడుతూ, కాంపాక్ట్ ఎస్ యూవీ విభాగం యాజమాన్య ధోర ణుల మొత్తం వ్యయాన్ని మేం విశ్లేషించాం. కియా సోనెట్ ఈ విభాగంలో అతి తక్కువ నిర్వహణ ఖర్చుతో డ బ్బు కోసం అత్యంత విలువైన ప్రతిపాదనగా నిలిచింది, ఇది సవాలుతో కూడుకున్న విజయం అని అన్నారు. కియా ఇండియా నేషనల్ హెడ్ సేల్స్ మార్కెటింగ్ మిస్టర్ హర్దీప్ సింగ్ బ్రార్ ఇలా వ్యాఖ్యానించారు, ఈ పరివర్తన అసాధారణమైన నాణ్యత, ఫీచర్లను అందించడమే కాకుండా మా కస్టమర్ల వ్యయ-ప్రభావ అద నవు ప్రయోజనంతో అసమానమైన యాజమాన్య అనుభవాన్ని పొందేలా చేయడంలో మా నిబద్ధతను చాటి చెబుతుందని వివరించారు.

ఎల్ఎస్ఏటి-ఇండియా రిజిస్ట్రేషన్ విండోకు గడువు

లా స్కూల్ అడ్మిషన్ కౌన్సిల్ (ఎల్ఎస్ఏసీ) రూపొందించిన మరియు పియర్సన్ వియుఇ చేత పంపిణీ చేయబడిన లా స్కూల్ అడ్మిషన్ టెస్ట్ ఎల్ఎస్ఏటి-ఇండియా, 2024 లో రెండుసార్లు అందించబడుతుంది-ఒకసారి జనవరి లో మరియు మళ్లీ మేలో. జనవరి పరీక్ష జనవరి 20 న బహుళ విడతలలో నిర్వహించబడుతుంది. ఈ పరిపాలన కోసం నమోదు చేసుకోవడానికి చివరి తేదీ జనవరి 10. అభ్యర్థులు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చు. జిందాల్ గ్లోబల్ లా స్కూల్ (జెజిఎల్ఎస్) అసోసియేట్ డీన్ మరియు ఒపి జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీ (జెజియు) లో లా అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆనంద్ ప్రకాష్ మిశ్రా ఎల్శాట్-ఇండియా టిఎమ్ వాడకంపై తన తీవ్ర సంతృప్తిని వ్యక్తం చేస్తూ, 2009 లో మా లా స్కూల్ మొదటి సంవత్సరం నుండి, మేము ప్రత్యేకంగా ఎల్ఎస్ఏటి-ఇండియా ఆధారంగా విద్యార్థులను చేర్చుకున్నాము. ఎల్ఎస్ఏటి-ఇండియా స్కోరుపై మా నమ్మకం అది ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడటం మరియు ఆమోదించబడటం మీద ఆధారపడి ఉంటుంది, ఇది ప్రతి అభ్యర్థికి ప్రత్యేకమైన పర్సంటైల్ స్కోర్ను అందిస్తుంది, ఇది ప్రవేశ ప్రక్రియను సులభతరం మరియు సున్నితంగా చేస్తుంది మరియు ఇది శాస్త్రీయమైనది మరియు తర్కం ఆధారంగా ఉంటుంది, రోట్ లెర్నింగ్ మీద కాదు. జిందాల్ గ్లోబల్ లా స్కూల్లోని అన్ని స్కాలర్షిప్ నిర్ణయాలు కూడా ఎల్ఎస్ఏటి-ఇండియా స్కోరుపై ఆధారపడి ఉంటాయి కాబట్టి, మీరు ఎల్ఎస్ఏటి-ఇండియా జనవరి 2024 పరీక్షను తప్పిపోకూడదని నేను న్యాయ ఆశావాదులకు మరియు వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను అని ప్రొఫెసర్ ఆనంద్ ప్రకాష్ మిశ్రా ముగించారు.

స్నాప్‌డ్రాగన్ఎ 8 జెన్ 3 స్మార్ట్ ఫోన్ విడుదల చేసిన ఐక్యూ



సూపర్ కంప్యూటర్ చిప్ క్యూ1 - ఐక్యూ 12 తో స్నాప్ డ్రాగన్ 8 జెన్ 3 స్మార్ట్ ఫోన్ ను భారత మార్కెట్లో విడుదల చేసింది. ఐక్యూ 12 బిఎమ్ డబ్ల్యూ ఎమ్ మోటార్ స్పోర్ట్ నుండి స్ఫూర్తి పొంది సాటిలేని మరియు అద్భుతమైన ఫ్లాగ్ షిప్ అనుభవాన్ని అందిస్తుంది. ఐక్యూ 12 టాప్-టైర్ మెటీరియల్స్ ఉపయోగించి అధునాతన డిజైన్ తో అత్యాధునిక పనితీరును కలిగి ఉంది. హైడెఫినిషన్ 144 హెర్జ్ అమోఎల్ఈడీ డిస్ప్లే, 50 ఎంపీ + 50 ఎంపీ + 64 ఎంపీ ట్రిపుల్ రియర్ కెమెరా సిస్టమ్, స్మార్ట్ ఫోన్ భారతదేశపు మొట్టమొదటి 3000 అంగుళాల పీక్ బ్రైట్నెస్ డిస్ప్లే, ఇమ్మర్సివ్ గేమింగ్ ఫీచర్లు, మొబైల్ గేమింగ్ అనుభవం యొక్క ప్రమాణాలను పెంచుతాయి.. 12జిబి+256 జిబికి రూ.52,999 (ధర: రూ. 49,999) మరియు 16జిబి+256ఇబి వేరియంట్ కోసం రూ.57,999 (ధర: రూ. 54,999) ధర. ప్రాధాన్యతా పాస్ వినియోగదారులు తమ ఐక్యూ 12 కొనుగోలును డిసెంబర్ 13 నుండి ప్రత్యేకంగా వూర్తి చేయవచ్చు, అంటే సేల్ లైవ్కి 24 గంటల ముందు. ఐక్యూ 12 డిసెంబర్ 14, 2023 నుండి ఐక్యూ ఓఓ ఈ - స్టోర్స్ మరియు అమెజాన్.ఇన్లో మధ్యాహ్నం 12 గం. నుండి లెజెండ్ మరియు ఆల్ఫా అనే రెండు రంగు ఎంపికలలో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంటుంది.

ఎంజి మోటార్స్ గ్రీన్ వీల్స్, హై-టెక్ థ్రిల్స్

ఎలక్ట్రిక్ కార్ల పట్ల భారతదేశం యొక్క పెరుగుతున్న మోహం కేవలం పచ్చగా మారడమే కాదు; ఇది జీవనశైలి అప్గ్రేడ్. దేశం యొక్క ఆటో సంస్కృతిలో మార్పు మరియు సాంకేతికతతో నడిచే అనుభవాల కోరిక ఈ డిమాండ్ను నడిపిస్తున్నాయి. ఎంజి మోటార్ ఇండియా, టాటా మోటార్స్ మరియు ఫోక్స్వాగన్ గ్రూప్ వంటి స్థాపించబడిన బ్రాండ్లు భారతదేశ రహదారులను విద్యుదీకరించడంలో ముందంజలో ఉన్నాయి, వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న జీవనశైలికి సరిపోయేలా రూపొందించిన ఎలక్ట్రిక్ మోడల్లను అందిస్తోంది. ఎంజి మోటార్ ఇండియా, దాని ఎంజి జెడ్ఎస్ ఈవితో టెక్-అవగాహనతో పర్యావరణ స్పృహతో ఈవి. ఇంటర్నెట్ కనెక్టివిటీ మరియు క్లీన్ ఎనర్జీ యొక్క ఈ కలయిక సౌలభ్యం మరియు స్టైల్ రెండింటినీ కోరుకునే భారతీయ వినియోగదారులను ప్రభావితం చేసింది. ఎలక్ట్రిక్ మొబిలిటీ కొత్త జీవనశైలి ఎంపికగా మారినందున, ఈ అత్యాధునిక సాంకేతిక ఆవిష్కరణలు భారతదేశ ఈవి విప్లవాన్ని ప్రోత్సహిస్తున్నాయి. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు జీవనశైలి అంచుని అందించే మొదటి ఐదు సాంకేతిక పురోగతి ఇక్కడ ఉన్నాయి:

రెపోస్ ఎనర్జీ - కమిన్స్ ఇండియా లిమిటెడ్

డేటా ఆటోమేటెడ్ టెల్లర్ అల్టిమేట్ మెషీన్ ఆరంభం

బెంగళూరు : దేశంలోని ప్రముఖ పవర్ సొల్యూషన్స్ టెక్నాలజీ ప్రొవైడర్లలో ఒకటైన కమిన్స్ ఇండియా లిమిటెడ్ (కమిన్స్), రెపోస్ ఎనర్జీ సహకారంతో ఇంటెలిజెంట్ ఫ్యూయల్ మేనేజ్మెంట్ సిస్టమ్ అయిన డేటా ఆటోమేటెడ్ టెల్లర్ అల్టిమేట్ మెషిన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్ లో. సహకారంలో భాగంగా, కమ్మిన్స్ భారతదేశంలో తన విస్తారమైన పంపిణీ నెట్వర్క్ ద్వారా డేటా ఆటోమేటెడ్ టెల్లర్ అల్టిమేట్ మెషిన్ శ్రేణి ఉత్పత్తులను మార్కెట్ చేస్తుంది మరియు పంపిణీ చేస్తుంది. ప్రస్తుతం, వినియోగదారులు తమ ఇంధన కార్యకలాపాలను నిర్వహించేటప్పుడు గజిబిజిగా ఉన్న సేకరణ ప్రక్రియలు, ఇంధన దొపిడీ మరియు కల్తీ, అధిక డెడ్-మైలేజ్ కార్యకలాపాలు మరియు అసమతుల్య డీజిల్ ఇన్వెంటరీ వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. సాంప్రదాయిక మరియు మాన్యువల్ ప్రక్రియల ద్వారా బహుళ సైట్ల కోసం ఇంధన అవసరాలను నిర్వహించడం వలన వర్కింగ్ క్యాపిటల్ను లాక్ చేస్తుంది, యాజమాన్యం యొక్క అధిక మొత్తం ఖర్చు మరియు తక్కువ లాభదాయకతకు దోహదం చేస్తుంది.

డేటా ఆటోమేటెడ్ టెల్లర్ అల్టిమేట్ మెషిన్తన వినియోగదారుల కోసం దిగువ డీజిల్ విలువ గొలుసు, డ్రైవింగ్ ఖర్చు మరియు కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరిచే పరిష్కారాన్ని అందించడం ద్వారా ఈ కస్టమర్ సవాళ్లను పరిష్కరిస్తుంది. బహుళ ఇన్స్టాలేషన్లలో ఇంధన ఇన్వెంటరీ మరియు వినియోగంపై నిజ-సమయ నవీకరణలను అందించడానికి డేటా ఆటోమేటెడ్ టెల్లర్ అల్టిమేట్ మెషిన్ సెన్సార్లు మరియు డిజిటల్ టెక్నాలజీలను ప్రభావితం చేస్తుంది. సురక్షితమైన మరియు ధృవీకరించబడిన స్మార్ట్ ఇంధన నిల్వ సొల్యూషన్ ఇంధన స్థాయిల రిమోట్ పర్యవేక్షణను అనుమతిస్తుంది, ఇంధన స్థాయి తక్కువగా ఉన్నప్పుడు హెచ్చరికలను పంపుతుంది మరియు డీజిల్ను 247 డోర్స్టెప్ డెలివరీని సులభతరం చేస్తుంది, తద్వారా దాని కార్బన్ పాదముద్రను తగ్గించడం ద్వారా కార్యకలాపాల సామర్థ్యాన్ని పెంచుతుంది.

ఇంధన ఆర్డరింగ్ నుండి చెల్లింపు మరియు ఇన్వాయిస్ వరకు మొత్తం ప్రక్రియ డిజిటల్. తగ్గిన ఇంధన సేకరణ ఖర్చులు, డీజిల్ ఇన్వెంటరీ యొక్క మెరుగైన నిర్వహణ, అధిక ఆస్తి వినియోగం మరియు వినియోగించే ఇంధనం యొక్క నాణ్యత మరియు పరిమాణంపై హామీ ఇవ్వడం ద్వారా కస్టమర్ ప్రయోజనం పొందుతారు. ఇది ఇంధన ఖర్చులలో 10% వరకు ప్రత్యక్ష తగ్గింపును చూపింది.

దుబాయ్‌లోని ఉత్తమ క్రిస్మస్ మార్కెట్లు

ఆకర్షణీయమైన షాపింగ్ మహోత్సవాల నుండి ఉత్కంఠభరితమైన లైట్ డిస్ప్లేలు మరియు శీతాకాలపు వండర్ల్యాండ్ వరకు, అరేబియా శోభతో క్రిస్మస్ను జరుపుకోవాలని విశ్వసించే వారికి దుబాయ్ అంతిమ గమ్యస్థానం. దుబాయ్ మాత్రమే అందించగల వైభవంతో సంప్రదాయాన్ని మిళితం చేసే సిటీ అఫ్ గోల్డ్, ఈ సెలవు కాలాన్ని మరవురాని అనుభూతిగా ఎలా మారుస్తుందో తెలుసుకోవడానికి మాతో చేరండి! మదీనాట్ జుమేరా ఫెస్టివ్ మార్కెట్ .. 15 డిసెంబర్ 2023 నుండి 7 జనవరి 2024 వరకు జరిగే వార్షిక మదీనాత్ జుమేరా పండుగ మార్కెట్ను సందర్శించకుండా దుబాయ్లో సెలవు కాలం వూర్తి కాదు. ఆకట్టుకునే 36 అడుగుల పొడవైన చెట్టు నుండి సీజనల్ ఫుడ్ స్టాల్స్, లీనమయ్యే కుటుంబ-స్నేహపూర్వక కార్యకలాపాలు వరకూ ఈ క్రిస్మస్ బజార్ లో ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి ఉంటుంది. ప్రవేశం ఉచితం.

స్కీ దుబాయ్లో శాంటా ... మీరు మంచులో ఆడాలని చూస్తున్నట్లయితే, స్కీ దుబాయ్కి వెళ్లండి, అక్కడ మీరు మీ కోరికలను నెరవేర్చుకోవడానికి డిసెంబర్ 1 నుండి 25 వరకు శాంటాను కూడా కలుసుకోవచ్చు. స్నో పార్క్లో ధైర్యంగా ప్రయాణించండి మరియు ఆల్పైన్-ప్రేరేపిత కేఫ్లో మీ హాట్ చాక్లెట్ను సిప్ చేయడం మర్చిపోవద్దు. గ్లోబల్ విలేజ్లో క్రిస్మస్ వేడుకలు ... గ్లోబల్ విలేజ్, బహుళసాంస్కృతిక కుటుంబ వినోద గమ్యస్థానం, ఇక్కడ డిసెంబర్ 11వ తేదీ నుండి 2024 జనవరి 7వ తేదీ వరకు వేడుకలు జరుగుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు పరివూర్ణమైన బహుమతులను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నందున ఇక్కడ ప్రపంచ వ్యాప్తంగా కళాకారులు తీర్చిదిద్దిన అనేక అంశాలను పొందవచ్చు. బ్యాలెట్లు మరియు ఒపెరా... ఈ డిసెంబర్లో, ప్రసిద్ధ రష్యన్ స్వరకర్త చైకోవ్స్కీ బ్యాలెట్ మాస్టర్ పీస్ అయిన ది నట్క్రాకర్ను దుబాయ్ ఒపెరా స్వాగతించింది. ఈ హాలిడే క్లాసిక్ వైభవంలో మునిగిపోండి. డిసెంబర్ 15 నుండి 17, 2023 వరకు ఇది జరుగుతుంది.

హెల్త్ సూపర్‌చార్జ్‌ని విడుదల చేసిన టాటా ఏఐజి

ముంబై : సాధారణ బీమా ప్రొవైడర్లలో ఒకటైన టాటా ఏఐజి జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, ఆరోగ్య అనిశ్చితి యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రకృతి దృశ్యాన్ని పరిష్కరించడానికి ఆరోగ్య బీమా కవరేజ్ రక్షణలో 5 బూస్ట్ అందించడానికి హెల్త్ సూపర్చార్జ్ని ప్రారంభించింది. టాటా ఏఐజి హెల్త్ సూపర్చార్జ్ అనేది టైర్ నుండి టైర్ 4 ప్రాంతాలలో కుటుంబాల యొక్క విభిన్న ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి ఖచ్చితంగా రూపొందించబడింది. రూ. 5 లక్షల నుండి రూ 20 లక్షల వరకు బీమా చేయబడిన మొత్తంతో, టాటా ఏఐజి హెల్త్ సూపర్చార్జ్ అనేది కుటుంబం యొక్క శ్రేయస్సును కాపాడేందుకు ఒక సమగ్ర విధానం. కస్టమర్లు తమ భౌగోళిక స్థానం ఆధారంగా రెండు ప్లాన్ వేరియంట్ (వాల్యూ ప్లాన్ జియో ప్లాన్) ఎంపికలను చేసుకోవచ్చు మరియు ఒకరి అవసరానికి అనుగుణంగా ఉత్పత్తి కింద అందించే ఇతర ఐచ్ఛిక ప్రయోజనాలను పొందవచ్చు.

టాటా ఏఐజి దేశవ్యాప్తంగా 10,000+ ఆసుపత్రుల నెట్వర్క్తో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణకు విస్తృతమైన ప్రాప్యతను నిర్ధారిస్తుంది, పాలసీదారులకు వారి వైద్య అవసరాల కోసం విభిన్న ఎంపికలను అందిస్తోంది. కొత్త ఆరోగ్య బీమా పాలసీ టాటా ఏఐజి హెల్త్ సూపర్చార్జ్ గురించి డాక్టర్ సంతోష్ వూరి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ హెల్త్ ప్రొడక్ట్ ప్రాసెస్, టాటా ఏఐజి జనరల్ ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్ మాట్లాడుతూ టాటా ఏఐజి వద్ద, మేము మా కస్టమర్ల ఆరోగ్యానికి మరియు వారి కుటుంబం యొక్క శ్రేయస్సు కు ప్రాధాన్యత ఇవ్వడంపై దృష్టి పెడుతున్నాము. ఎటువంటి రాజీ లేకుండా మరియు మా కస్టమర్ల కోసం వినూత్నమైన ఆరోగ్య ప్రమాద పరిష్కారాన్ని రూపొందించడానికి నిరంతర ం కృషి చేస్తున్నాము. హెల్త్ సూపర్చార్జ్ ఆవిష్కరించడంతో, మేము పాలసీదారులకు వారి శ్రేయస్సు కోసం 5 రెట్లు ఎక్కువ కవరేజీని అందించగలుగుతాము. జీవనశైలి వ్యాధుల సంభవం పెరుగుతున్న ప్రపంచంలో, ఈ విధానం మా వినియోగదారులకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించడంలో మా అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తుంది.

మన ఆరోగ్యం 5 రెట్లు ఎక్కువ కవరేజీకి అర్హమైనది కావున, మేము అనుకూలీకరించదగిన, సరసమైన మరియు వెల్నెస్ అలాగే నివారణ ఆరోగ్య సంరక్షణపై దృష్టి సారించే ఉత్పత్తిని రూపొందించాము... అని అన్నారు

ఏపి వరదబాధితులకు టివిఎస్ మోటార్ 50 లక్షల సహాయం

భారతదేశంలోని మూడవ అతిపెద్ద ద్విచక్ర వాహన సంస్థ టివిఎస్ మోటార్ కంపెనీ ఆంధ్రప్రదేశ్లో విపత్తు సహాయ చర్యలకు రూ 50 లక్షల విరాళాన్ని అందిం చింది. ఈ చురుకైన చర్య కార్పొరేట్ సామా జిక బాధ్యత పట్ల కంపెనీ యొక్క అచంచలమైన అంకితభావాన్ని మరియు సంక్షోభ సమయాల్లో కమ్యూనిటీలకు మద్దతు ఇవ్వడానికి దాని నిబద్ధతను నొక్కి చెబుతుంది ఆంధ్రప్రదేశ్లో ఇటీవల సంభవించిన విపత్తు వల్ల ప్రతికూలంగా ప్రభావితమైన వారికి తక్షణ సహాయం మరియు వునరావాసం అందించడానికి ఈ నిధులు నిర్దేశించబడతాయి. టివిఎస్ మోటార్ కంపెనీ పరిస్థితి యొక్క ఆవశ్యకతను గుర్తించింది మరియు బాధిత జనాభా ఎదుర్కొంటున్న కష్టాలను తగ్గించడంలో పాత్ర పోషించాలని నిశ్చయించుకుంది. టివిఎస్ మోటార్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ వేణు, కంపెనీ వైఖరిని స్పష్టం చేస్తూ, ఆపద సమయంలో, సాధారణ స్థితిని వునరుద్ధరించడంలో మద్దతు మరియు సహాయాన్ని అందించడానికి కార్పొరేట్ సంస్థలు సమిష్టి బాధ్యత వహిస్తాయి. ఆంధ్రప్రదేశ్లోని బాధిత వర్గాలను ఆదుకోవడంలో ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మా సహకారం తోడ్పడుతుంది. ఆర్థిక సహకారంతో పాటు, వనరుల ప్రభావవంతమైన విస్తరణను నిర్ధారించడానికి టివిఎస్ మోటార్ కంపెనీ స్థానిక అధికారులు మరియు ప్రసిద్ధ ఉపశమన సంస్థలతో సన్నిహితంగా సహకరిస్తుంది.

ఈ సహకార ప్రయత్నం అవసరమైన వారికి సహాయాన్ని వేగవంతం చేయడం మరియు వునర్నిర్మాణ ప్రక్రియను సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. టివిఎస్ మోటార్ కంపెనీ తన కార్పొరేట్ విలువలలో స్థిరంగా ఉంది, సమాజం పట్ల కర్తవ్య భావాన్ని మరియు దేశవ్యాప్తంగా కమ్యూనిటీల అభివృద్ధికి అర్థవంతమైన సహకారాన్ని అందించాలనే నిబద్ధతను నొక్కి చెబుతుంది. టివిఎస్ మోటార్ ఆంధ్రప్రదేశ్లోని వరద ప్రభావిత జిల్లాల్లోని తన వినియోగదారులకు అదనవు సర్వీస్ సపోర్టును కూడా అందిస్తుంది.

ఐదవ ఎడిషన్‌తో తిరిగి వస్తున్న వివో స్విచ్ ఆఫ్

స్మార్ట్ ఫోన్ ల ఆధిపత్య యుగంలో, అర్థవంతమైన సంబంధాల యొక్క సారాంశం, ముఖ్యంగా తల్లిదండ్రులు వెనుకంజ వేస్తుంది. విశ్వసనీయ గ్లోబల్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ వివో స్విచ్ ఆఫ్ క్యాంపెయిన్ ఐదో ఎడిషన్ ను ప్రవేశపెట్టింది. ఎఫ్సిబి ఇండియా రూపొందించిన వీడియో మద్దతుతో ఈ ప్రచారం వివో-సైబర్ మీడియా రీసెర్చ్ (సిఎంఆర్) అధ్యయనం మానవ సంబంధాలపై స్మార్ట్ ఫోన్ ల ప్రభావం 2023 యొక్క 5 వ ఎడిషన్ నుండి అంతర్దృష్టులను పొందింది. 77 శాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లలు మితిమీరిన స్మార్ట్ ఫోన్ వాడకంపై ఫిర్యాదు చేస్తున్నారని ఈ అధ్యయనం వెల్లడించింది. ఎఫ్సిబి ఇండియా కాన్సెప్ట్ చేసిన ఈ ప్రచార చిత్రం రాబోయే సెలవులకు సిద్ధమవుతున్న ముగ్గురు సభ్యుల కుటుంబంలో జరుగుతుంది. తండ్రి నిరంతరం ఫోన్ చేస్తూ ఉండటం వల్ల ఆ చిన్నారి ఉత్సాహాన్ని మరుగున పడేసి, ఆమెని విస్మరించేలా చేస్తుంది. ఏ సెలవులోనైనా అమ్మాయి తనకు ఇష్టమైన భాగాన్ని వ్యక్తీకరించినప్పుడు ఒక కీలక క్షణం ఏర్పడుతుంది. విమానంలో ఆమె తన తండ్రి నుండి పొందే అవిభాజ్య శ్రద్ధ ఈ విషయాన్ని గ్రహించిన ఆమె తల్లిదండ్రులు ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రేరేపిస్తారు. తండ్రి ఆమె ఆత్మస్థైర్యాన్ని ఎత్తడానికి వారు విమానంలో ఉన్నట్లు నటించి తన ఫోన్ స్విచ్ఛాఫ్ చేసే హృదయవిదారక సన్నివేశానికి దారితీస్తుంది. ఇది చిన్నారికి ఆనందాన్ని కలిగిస్తుంది. వివో స్విచ్ ఆఫ్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి, వివో 2023 డిసెంబర్ 20 ను 'స్విచ్ ఆఫ్' దినంగా పాటించాలని ప్రతిజ్ఞ చేసింది. భారతీయ వినియోగదారులను భాగస్వాములను చేస్తూ ఈ రోజు రాత్రి 8 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు తమ స్మార్ట్ఫోన్లను పవర్ చేయాలని, వారి కుటుంబాలతో నాణ్యమైన సమయాన్ని పెంపొందించాలని వివో ప్రజలను కోరుతోంది.

శివ్ నాడర్ యూనివర్శిటీలో ప్రవేశాలకు ప్రకటన

గ్రేటర్ నోయిడా, : శివ్ నాడర్ యూనివర్శిటీ, భారతదేశపు అతి పిన్న ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఎమినెన్స్ 2024-25 కోసం అడ్మిషన్స్ ఆరంభించింది. ఇంజనీరింగ్, నేచురల్ సైన్సెస్, మేనేజ్మెంట్ మరియు ఎంటర్ప్రెన్యూష్ షిప్ మరియు హ్యూమానిటీస్ మరియు సోషల్ సైన్సెస్ లో తన నాలుగు స్కూల్స్ లో యూనివర్శిటీ అన్ని ప్రోగ్రాంస్ కు దరఖాస్తులను స్వీకరిస్తోంది. దరఖాస్తు పత్రం యూనివర్శిటీ వారి అధికారిక వెబ్ సైట్ పై అందుబాటులో ఉంటుంది. గ్రేడ్ 12లో తమ సంబంధిత పాఠశాలల్లో చదువులో ప్రతిభ చూపించిన విద్యార్థుల కోసం2024-25 విద్యా సంవత్సరానికి గాను, యూనివర్శిటీ విద్యార్థుల కోసం కొత్త ఉపకారవేతనం పరిచయం చేసింది. ఉపకార వేతనాలు గురించి వివరాలు ఈ వెబ్ సైట్ లింక్లో అందుబాటులో ఉన్నాయి.

రాబోతున్న విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలు అందుబాటులో ఉండటం వలన, తాము ఎంచుకున్న రంగాలలో శ్రేష్టతను సాధించగోరే అభిలాషణీయమైన ప్రతిభ గల వ్యక్తులను మేము కుతూహాలంగా ఆహ్వానిస్తున్నాం. చదువును మించి మా సంస్థ ఆవిష్కరణ, సంక్లిష్టమైన ఆలోచన మరియు సమగ్రమైన ఉద్వేగభరితమైన మరియు శారీరక సంక్షేమాన్ని పోషిస్తుంది, అని డాక్టర్. అనన్య ముఖర్జీ, వైస్ ఛాన్స్ లర్ , శివ్ నాడర్ యూనివర్శిటీ, ఢిల్లీ-ఎన్సీఆర్ అన్నారు.

ఫెర్టీ9 సక్సెస్ క్రానికల్స్

మే 2021లో, ఒక జంట, భార్య వయసు 32 సంవత్సరాలు కాగా భర్త వయసు 34 సంవత్సరాలు. మగ వంధ్యత్వం కారణంగా అనేకసార్లు ఐవిఎఫ్ చికిత్స ప్రయత్నించి నప్పటికీ విజయం సాదించలేకపోవటంతో ఫెర్టీ9కి వచ్చారు. వురుషునికి అధిక డిఎన్ఏ ఫ్రాగ్మెంటేషన్ ఇండెక్స్ 48% ఉండటం వల్ల డోనార్ వీర్య కణాలు తీసుకోవాల్సిందిగా చెప్పటం జరిగింది. అయినప్పటికీ ఆ జంట తమ సొంత వీర్య కణాలతోనే ప్రయత్నించాలని నిర్ణయించుకున్నారు. ఫెర్టీ9 మైక్రోఫ్లూయిడిక్స్ . అనే అత్యాధునిక పద్ధతి ద్వారా వీర్యం లోని హానికరమైన పదార్థాలను తొలగించి ఆరోగ్యకరమైన స్పెర్మ్ ని ఉపయోగించటం జరిగింది. జన్యు పరీక్ష ద్వారా సాధారణమైన బ్లాస్టోసిస్టను గుర్తించి వాటిని మహిళ యొక్క సహజ చక్రాన్ని (నేచురల్ సైకిల్) అనుసరించి ఎండోమెట్రియం సిద్ధమైన తరువాత బదిలీ చేయబడ్డాయి . రెండు వారాల తరువాత, ఈ జంటకు గర్భధారణ పరీక్ష చేయగా పాజిటివ్ వచ్చింది. అల్ట్రాసౌండ్ స్కాన్ లో కూడా హృదయ స్పందనతో కూడిన ఆరోగ్యకరమైన గర్భం నిర్ధారించ బడినది . సెప్టెంబర్ 20, 2022న, వారు తమ జీవితంలోకి ఒక అందమైన ఆడ శిశువును స్వాగతించారు. ఎన్ని ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికీ, నమ్మకం కోల్పోకుండా ప్రయత్నిస్తే విజయం సొంతం అవుతుందనే దానికి వుదాహరణగా నిలిచింది. అనేక జంటల కలలు నెరవేర్చటానికి ఫెర్టీ9 టీం ఎంతగానో కృషి చేస్తుంది

చమురు సంస్థలకు లాభాల పంట

- ఎన్నికలకు ముందు కేంద్రం గుడ్ న్యూస్ ?
- దిగిరానున్న పెట్రోల్, డీజెల్ ధరలు

హైదరాబాద్ : సామాన్యులకు శుభవార్త! పెట్రోల్, డీజెల్ ధరలు దిగిరానున్నాయి. దాదాపు సంవత్సరానికి పైగా దేశవ్యాప్తంగా పెట్రోల్,

సీబీఐకి మరింత పవర్ కట్టబెట్టాలి

● పార్లమెంటరీ ప్యానెల్ సిఫార్సు ● కేంద్రానికి నివేదిక సమర్పించిన ప్యానెల్ ● కేసుల దర్యాప్తులో రాష్ట్రాల అనుమతి క్లాజ్ తీసేయాలి ● తొమ్మిది రాష్ట్రాలు అనుమతి ఉపసంహరించుకున్నాయని వెల్లడి

న్యూఢిల్లీ : సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి మరింత పవర్ కట్టబెట్టాలని పార్లమెంటరీ ప్యానెల్ అభిప్రాయపడింది. రాష్ట్రాల అనుమతి తప్పనిసరి కావడంతో పలు కేసుల దర్యాప్తునకు ఆటంకం కలుగుతోందని, దర్యాప్తులో పారదర్శకత కూడా లోపిస్తోందని పేర్కొంది. అదే సమయంలో సీబీఐ అధికారుల దర్యాప్తు తీరుపైనా దృష్టి సారించవలసిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. అధికారుల తీరుతో కొన్ని రాష్ట్రాలు వివక్షకు గురవుతున్నాయని వివరించింది. ఈ మేరకు సోమవారం కేంద్ర ప్రభుత్వానికి పార్లమెంటరీ ప్యానెల్ తన నివేదిక సమర్పించింది. కేసుల దర్యాప్తులో రాష్ట్రాల జోక్యాన్ని అడ్డుకోవడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఈ ప్యానెల్ సూచించింది. రాష్ట్రాల అనుమతితో సంబంధం లేకుండా ఏ కేసునైనా విచారించే అధికారం కల్పించాలని ప్యానెల్ సభ్యులు సూచించారు. సీబీఐకి ఇప్పటికే అనుమతి ఇచ్చిన రాష్ట్రాలు కూడా తమ అనుమతిని ఉపసంహరించుకుంటున్నాయని గుర్తు చేశారు. తొమ్మిది రాష్ట్రాలు ఈ నిర్ణయం తీసుకున్నాయని వివరించారు. దీనితో కొన్ని కీలక కేసుల్లో రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సీబీఐకి సహకారం అందడం లేదని తెలిపారు. ఫలితంగా కేసుల దర్యాప్తు ముందుకు సాగడం లేదని అన్నారు.

కాంగ్రెస్ 70 ఏళ్లుగా

దేశాన్ని దోచుకుంటోంది

● ప్రధాని మోడీ సంచలన ట్వీట్ ● 'భారతదేశంలో మనీ హీస్ట్ ఫిక్షన్ ఎవరికి అవసరం ?'
● ప్రశ్నించిన మోడీ ● ఒడిశా కాంగ్రెస్ ఎంపి ఇంట్లో నోట్ల గుట్టల వ్యవహారం
● కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం

న్యూఢిల్లీ : ఒడిశాకు చెందిన కాంగ్రెస్ ఎంపీ ఇంటిల్లో నోట్ల గుట్టలు బయట పడడం జాతీయ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. ఒడిశా, ఝార్ఖండ్, కోల్‌కతాలో లిక్కర్ వ్యాపారం చేసే కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహుకు సంబంధించిన ఆస్తులపై ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ దాడులు నిర్వహించింది. గత నాలుగు రోజుల నుంచి డబ్బులను లెక్కించిన ఐటీ అధికారులు రికార్డు స్థాయిలో రూ. 353 కోట్ల నగదు, 3 కిలోల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఝార్ఖండ్, ఒడిశా, కోల్‌కతాలో ఎంపీకి చెందిన ఆస్తులపై ఏకకాలంలో దాడులు నిర్వహించిన ఐటీ అధికారులు పెద్ద మొత్తం నగదును స్వాధీనం చేసుకున్నారు. ఒక ఎంపీ దగ్గర ఇంత పెద్ద మొత్తంలో నగదు దొరకడం ఇదే మొదటిసారి అని చెబుతున్నారు. అయితే, ఎంపీని టార్గెట్‌గా చేసుకుని కాంగ్రెస్‌పై కమలం పార్టీ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దగ్గర నుంచి బూత్ స్థాయి కార్యకర్త వరకు అందరూ ఈ అంశంపై స్పందిస్తున్నారు. దీనితో కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహు నివాసంలో రూ. 350 కోట్ల నల్లధనం, సుమారు 3 కిలోల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం మరొక సారి కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. జనాదరణ పొందిన మనీ హీస్ట్ క్రైమ్ సీరీస్ డ్రామాను ప్రస్తావిస్తూ ప్రధాని మోడీ కాంగ్రెస్ 70 ఏళ్లుగా దేశాన్ని దోచుకుంటోందని విమర్శించారు. 'భారతదేశంలో మనీ హీస్ట్ ఫిక్షన్ ఎవరికి అవసరం ? 70 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పురాణ గాథలు.. లెక్కింపులో ఉన్న దోపిడీలు ఇవే' అంటూ పీఎం మోడీ ఎక్స్‌లో పోస్ట్‌లో పేర్కొన్నారు. 'కాంగ్రెస్ ప్రజంట్ మనీ హీస్ట్..' అనే క్యాప్షన్‌తో బీజేపీ షేర్ చేసిన వీడియోను ప్రధాని మోడీ షేర్ చేశారు. ఒడిశాకు కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహుకు సంబంధించిన ఆస్తులపై దాడులు నిర్వహించిన ఐటీ అధికారులు రికార్డు స్థాయిలో రూ. 353 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. దేశంలోని ఏ దర్యాప్తు సంస్థ కూడా ఇంత వరకు ఇంత పెద్ద మొత్తంలో నగదును స్వాధీనం చేసుకోలేదని, ఇదే అత్యధికమని అధికారులు పేర్కొన్నారు. నగదు స్వాధీనం తరువాత ఒడిశాలో అధికార పార్టీ బిజూ జనతా దళ్ (బిజెడి), బిజెపి, కాంగ్రెస్ మధ్య రాజకీయాలు వేడెక్కాయి. గత రెండు దశాబ్దాలుగా ఒడిశాలో దేశీ మద్యం వ్యాపారాన్ని చేపట్టేందుకు సాహు సోదరులకు బిజెడి ప్రభుత్వం స్వేచ్ఛ ఇచ్చిందని ఒడిశాలోని ప్రతిపక్ష బిజెపి ఆరోపించింది. కాషాయ పార్టీ జాతీయ నాయకత్వం కాంగ్రెస్‌ను ప్రశ్నించగా, రాష్ట్రంలోని బిజెపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారని బిజెడి బిజెపిపై మండి పడుతోంది. అంతే కాకుండా జాతీయ స్థాయిలో ఎంపీ అవినీతి కేంద్రంగా రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి.

రాజస్థాన్ సీఎంగా భజన్ లాల్ శర్మ

● ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేగా గెలిచిన నేతకు కీలక పదవి ● ఎవరూ ఊహించని నేతకు పట్టం ● భజన్ లాల్ శర్మ పేరును ప్రతిపాదించిన వసుంధరా రాజే ● 9 రోజుల తరువాత సస్పెన్స్‌కు తెర దించిన బీజేపీ ● డిప్యూటీ సీఎంలుగా దియా సింగ్, ప్రేమ్ చంద్ ● రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు

జైపూర్ : రాజస్థాన్ నూతన ముఖ్యమంత్రిగా భజన్ లాల్ శర్మ పేరును భారతీయ జనతా పార్టీ (బీజేపీ) హైకమాండ్ మంగళవారం ఖరారు చేసింది. ఇప్పటి వరకు కొత్త సీఎంగా ఎవరు ఉంటారనే అంశంపై కమలనాథులు విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. చివరగా శాసనసభా పక్ష సమావేశంలో భజన్ లాల్ శర్మ పేరును ఎమ్మెల్యేలు ప్రతిపాదించడంతో హైకమాండ్ ఆయననే రాజస్థాన్ సీఎంగా అధికారికంగా ప్రకటించింది. పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర పరిశీలకులు రాజ్‌నాథ్ సింగ్, సరోజ్ పాండే, వినోద్ తవాడే సమక్షంలో జరిగిన సీఎల్‌పీ సమావేశం అనంతరం ఏకగ్రీవంగా భజన్‌లాల్ శర్మ పేరును ప్రకటించారు. అయితే, సీఎం పదవికి ఇప్పటి వరకు బాలక్ నాథ్, దియా కుమారి, వసుందరా రాజే ముగ్గురి పేర్లు బాగా వినిపించినప్పటికి బీజేపీ అధిష్ఠానం ఊహించని విధంగా తొలి సారి ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తిని సీఎం పీఠానికి అర్హుడ్ని చేసింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భజన్ లాల్ శర్మ సంగనేరు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. దియా సింగ్, ప్రేమ్ చంద్ డిప్యూటీ సీఎంలుగా కొనసాగుతారు. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 199 స్థానాలకు 115 స్థానాలను బీజేపీ గెలుచుకుంది.

వన్ నేషన్... వన్ స్టూడెంట్

● కేంద్రం కొత్త ఐడీ ● దేశంలోని విద్యార్థులందరికీ ఒకే గుర్తింపు అపార్ కార్డు
● అకడమిక్ వివరాల డిజిటైజేషన్ ప్రారంభించిన విద్యా శాఖ
● ప్రీ ప్రైమరీ నుంచి పీజీ చదివే విద్యార్థుల దాకా కార్డు జారీ



న్యూఢిల్లీ : భారత పౌరులు అందరికీ ఒకే గుర్తింపుఆధార్ కార్డు తరహాలో దేశంలోని విద్యార్థులు అందరికీ ఒకే ఐడీ జారీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్ కార్డ్)ను మొదలు పెట్టింది. జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా విద్యార్థులకు ఈ కొత్త ఐడీని జారీ చేస్తోంది. వన్ నేషన్, వన్ స్టూడెంట్ ఐడీ కార్డుగా దీనిని వ్యవహరిస్తారు. దీనితో విద్యార్థులకు సంబంధించిన అన్ని వివరాలు అంటే... డిగ్రీలు, రివార్డులు, స్కాలర్‌షిప్‌లు, క్రెడిట్‌లు సహా పూర్తి అకడమిక్ డేటాను డిజిటైజేషన్ చేయనున్నారు. విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉండే ఈ వ్యవస్థను ఎడ్యు లాకర్‌గా సూచిస్తున్నారు.

విద్యార్థులకు ప్రయోజనం : ఆపార్ కార్డు... దేశంలోని అన్ని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందించబోయే డిజిటల్ ఐడీ. అకడమిక్ వివరాలన్నీ డిజిటైజేషన్ చేయడం వల్ల ఆన్‌లైన్‌లో తమ వివరాలను అవసరమైనప్పుడు చూసుకోవడం, డౌన్‌లోడ్ చేసుకోవడం సాధ్యర అవుతుంది. విద్యార్థులకు సంబంధించిన ట్రాక్ రికార్డును నమోదు చేయవచ్చు. దీనితో ఒక పాఠశాల నుంచి మరొక పాఠశాలకు బదలీ సులభం కానున్నది. ప్రీ ప్రైమరీ నుంచి పీజీ చదువుతున్న విద్యార్థుల వరకు అన్ని పాఠశాలలు, కళాశాలలు ఈ కార్డు జారీ చేస్తాయి.

రిజిస్ట్రేషన్ చేసుకోవడం ఇలా : అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయి మై అకౌంట్‌పై క్లిక్ చేసి స్టూడెంట్‌ను ఎంపిక చేయాలి. డిజిలాకర్ ఖాతా తెరిచి మొబైల్, చిరునామా, ఆధార్ కార్డు వివరాలు నమోదు చేయాలి.

కేవైసీ ధ్రువీకరణ పూర్తి చేసి పాఠశాల, యూనివర్సిటీ పేరు, తరగతి, కోర్సు పేరు తదితర అకడమిక్ వివరాలు నమోదు చేసుకోవాలి. ఫారమ్‌ను సబ్మిట్ చేస్తే ఆపార్ కార్డు తయారవుతుంది.

రిజిస్ట్రేషన్‌కు ఈ వివరాలు తప్పనిసరి : 1. ఆధార్ కార్డు, 2. డిజిలాకర్‌లో ఖాతా (కేవైసీ కోసం), 3. అపార్ కార్డు జారీకి తల్లిదండ్రుల అనుమతి (ఒకసారి సమ్మతించినా సరే తరువాత తల్లిదండ్రులు తమ సమ్మతిని ఉపసంహరించుకోవచ్చు),
4. తల్లిదండ్రుల సమ్మతి పొందిన తరువాతే పాఠశాలు అపార్ ఐడీ కార్డు జారీ చేస్తాయి.

డౌన్ లోడ్ చేసుకోవడమెలా? : విద్యార్థులు అపార్ రిజిస్ట్రేషన్ తరువాత కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ కార్డు 12 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య కలిగి ఉంటుంది. ఇందులో తమ అకడమిక్ రికార్డులు పొందుపరచుకోవచ్చు. ఈ కార్డు విద్యార్థుల ఆధార్ కార్డుతో లింక్ చేయబడుతుంది. అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వాలి. డ్యాష్ బోర్డులో అపార్ కార్డ్ డౌన్‌లోడ్‌పై క్లిక్ చేయాలి. దీనితో స్క్రీన్‌పై మీ అపార్ కార్డు కనిపిస్తుంది. డౌన్‌లోడ్ లేదా ప్రింట్ క్లిక్ చేయడం ద్వారా అపార్ కార్డు డౌన్‌లోడ్ అవుతుంది.

ప్రయోజనాలు : విద్యార్థుల జీవితకాల గుర్తింపు కార్డుగా ఉపయోగపడుతుంది. అకడమిక్ డేటాను ఒకే చోట నిల్వ చేస్తుంది. దేశంలోని ఏ ప్రాంతంలోనైనా, ఏ కొత్త సంస్థలలోనైనా ప్రవేశం పొందడం చాలా సులభం. విద్యార్థుల డ్రాపవుట్లను గుర్తించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించవచ్చు.

లోక్ సభ ముందుకు క్రిమినల్

చట్టాల సవరణ బిల్లులు

● తీవ్రవాద నిర్వచనంలో మార్పులు ● ఆర్థిక అంశాల్లో నేరాలు కూడా తీవ్రవాదంగా పరిగణన ● చట్టాల్లోని కొన్ని సెక్షన్ల సవరణ
● బిల్లులపై 15న వోటింగ్

న్యూఢిల్లీ : దేశంలో కాలం చెల్లిన బ్రిటీష్ చట్టాలను సవరిస్తూ కేంద్రం తీసుకువస్తున్న మూడు సవరణ బిల్లులను హోమ్ శాఖ మంత్రి అమిత్ షా మంగళవారం లోక్ సభలో ప్రవేశపెట్టారు. వాటిలో కేంద్రం పలు కీలక మార్పులు చేసింది. వాటిలో తీవ్రవాద నిర్వచనాన్ని కూడా మార్చేసింది. ఇకపై ఆర్థిక అంశాల్లో చేసే నేరాలను కూడా తీవ్రవాదంగా పరిగణిస్తూ కేంద్రం చేసిన మార్పులపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ బిల్లులపై శుక్రవారం (15న) లోక్ సభలో వోటింగ్ జరగనున్నది. దేశంలోని క్రిమినల్ చట్టాల స్థానంలో మూడు సవరణ బిల్లులను మంత్రి అమిత్ షా లోక్‌సభలో ప్రవేశపెట్టారు. చట్టాల్లోని కొన్ని సెక్షన్లను సవరిస్తూ, చాలా సవరణలు వ్యాకరణ దిద్దుబాట్లేనని ఆయన తెలిపారు. ఆ మూడు చట్టాల్లో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యం చట్టం ఉన్నాయి. వాటిలో కేంద్రం పలు మార్పులను ప్రతిపాదిస్తోంది. వాటిపై ఈ వారం చర్చ తర్వాత శుక్రవారం వోటింగ్ చేపట్టేందుకు కేంద్రం సిద్ధం అవుతోంది. మరొక వైపు నిందితులకు రక్షణగా మానసిక అనారోగ్యం స్థానంలో అసౌఖ్యంతో సహా పార్లమెంటరీ ప్యానెల్ సూచించిన కొన్ని మార్పులను చేసేందుకు వీలుగా కొత్త ముసాయిదా చట్టాలు తీసుకురావడానికి లోక్‌సభ నుండి మూడు కొత్త క్రిమినల్ చట్ట బిల్లులను ఉపసంహరించుకోవాలని కేంద్రం నిర్ణయించింది. మరొక వైపు ఆ చట్టాల్లో ప్రతిపాదిస్తున్న సవరణల్లో తీవ్రవాదాన్ని కూడా పునర్ నిర్వచించబోతున్నారు. నకిలీ కరెన్సీని వ్యాప్తి చేయడం లేదా కిడ్నాప్ చేయడం, గాయపరచడం లేదా మరణానికి కారణమయ్యే చర్యల ద్వారా దేశ ఆర్థిక, ద్రవ్య భద్రతకు ముప్పు కలిగించడం వంటి అంశాలను తీవ్రవాదం నిర్వచనంలో చేరుస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అవి భారతీయ న్యాయ సంహిత లేదా బీఎన్ఎస్‌కి ప్రతిపాదించబడిన సవరణల్లో ఉన్నాయి. అది ప్రస్తుత క్రిమినల్ చట్టాలను భర్తీ చేసే మూడు బిల్లులలో ఒకటి.

సర్కారు కూల్చివేతకు కుట్ర

● బిజెపి, బిఆర్ఎస్ కుటిల యత్నాలు ● వాళ్ల మాటలే ప్రబల సాక్ష్యం
● చర్యలు తీసుకోండి ● రాష్ట్ర డిజిపి రవిగుప్తకు కాంగ్రెస్ ఫిర్యాదు
● వినతి పత్రం సమర్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శులు చిలుక మధుసూదన్ రెడ్డి, కైలాష్ నేత, చారుకొండ వెంకటేష్ ● తమకు ప్రజలు ఐదేళ్లు పాలించే అధికారం ఇచ్చారని వివరణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టే ప్రయత్నం చేస్తున్నారనీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శు లు చిలుక మధుసూదన్ రెడ్డి, కైలాష్ నేత ఆరోపించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ తరఫున వారు బుధవారం రాష్ట్ర బిజెపి రవి గుప్తాను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.బీజేపీ, బీ.ఆర్.ఎస్. రాష్ట్రంలో కుట్రలు చేస్తుందన్నారు.తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రజాస్వామ్యం ను కులగొట్టే ప్రయత్నం చేస్తున్నారనీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.పల్లా రాజేశ్వర్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ చేసిన వాఖ్యలు ఇందుకు నిదర్శనం అని వారు ఆరోపించారు.డీజీపీ రవి గుప్తా కు ఇచ్చిన వినతిపత్రంలో వారు పలు ఆరోపణలు చేశారు. ఈ విషయమై లోతుగా అధ్యయనం చేయాలనీ డీజీపీ ని చిలుక మధుసూదన్ రెడ్డి కోరారు.బీజేపీ, బి..ఆర్.ఎస్ ఒక్కటై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తున్నారని,ప్రజలందరూ గమనిస్తున్నారన్నారుపీసీసీ జనరల్ సెక్రటర్కైలాష్ నేత మాట్లాడుతూ మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ ప్రభుత్వం త్వరలోనే కూలిపోతుందని అంటున్నారనీ,బీజేపీ ,బీఆరెస్ లు కుట్రలు పన్నుతున్నారనీ,ప్రభుత్వం ఏర్పడి 100 గంటలు కాలేదన్నారు. కేంద్రంలో ఉన్నా బీజేపీ ,బీఆరెస్ లు ప్రభుత్వాన్ని కులగొట్టాలని చూస్తున్నారు, ఎమ్మెల్యేల కొనుగోలు కేంద్రం లా బీఆరెస్ పని చేస్తుంది,

ప్రభుత్వం ఏర్పడగానే మహిళలకు ఫ్రీ బస్సు ,ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు చేసాం అన్నారు. పేదల రక్తం తాగే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రజల తీర్పును ఆగౌరవ పరుస్తున్నారు .మాకు ఇంకా 5 సమావత్సరాలు ఉంది.దళిత సబ్ ప్లాన్ అమలు చేయకపోతే దొరల బూట్లు నాకిన కడియం ఇప్పుడు మాట్లాడుతున్నారు.తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి విరిదుర్మార్గాలను అడ్డుకోండి.కాళేశ్వరం ,ధరణి ,ఇంటర్మీడియట్ ,ప్రశ్నా పత్రాల కుంభకోణాలు బయటకు రాబోతున్నాయి.ఆ భయం తోనే ప్రభుత్వం కూలిపోతుందని మాట్లాడుతున్నారు.ప్రభుత్వాన్ని కూల్చివేసి అడ్డదారిలో ప్రభుత్వంలోకి రావాలని చూస్తే సమాజం చూస్తుంది.నిరుద్యోగులు ఆందోళన చెందద్దు.. త్వరలోనే ఉద్యోగాల భర్తీ జరుగుతుంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆరెస్ కి కేఏ పాల్ కి మధ్యే పోటీ ఉంటుంది. బీఆరెస్ కి టూ లెట్ బోర్డు పెట్టడం ఖాయం అని పేర్కొన్నారు.పీసీసీ జనరల్ సెక్రెటరీ చారుకొండ వెంకటేష్ మాట్లాడుతూ కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి 6 నెలల్లో ప్రభుత్వం పడిపోతుందని అంటున్నారు,ప్రజా ప్రభుత్వం పై కూల్చేందుకు పెద్ద కుట్ర జరుగుతుందన్నారు.గతంలో అరాచకాలు చేసిన వారిని ప్రజలే తిరగబడుతున్నారు.కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి మీద క్రిమినల్ కేసులు పెట్టాలి.ఇప్పుడే డీజీపీ ని కలిసి పిర్యాదు చేస్తాం.ముఖ్యమంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలి.కుటుంబ పాలన పై విరక్తి చెందే ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చారు.కేసీఆర్ గడిలను ,ముళ్ల కంచెలను తీసివేస్తే ప్రజలు ప్రజా దర్బార్ కోసం తరలివస్తున్నారు.జైలుకు పోతామని భయం పట్టుకుంది. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెడుతుందిఅని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి మరియు భారతీయ జనతా పార్టీల మాటలను తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని పీసీసీ జనరల్ సెక్రటరీ చిలుక మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణలో ప్రజలు కోరుకున్న కాంగ్రెస్ పాలన అందిస్తుందని చెప్పారు.ఆరు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేస్తామని ప్రజలు మాకు అవకాశం ఇచ్చారు. 100 గంటల నుండి మా ప్రభుత్వం ప్రజావాణి పేరుతొ ప్రజా సమస్యలు పరిష్కరిస్తుంది.పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నామ్ చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ 6 నెలల్లో పడిపోతుంది అంటున్నారు..నీకు అంత దమ్ముందా.పల్లా రాజేశ్వర్ రెడ్డి మీ అక్రమ ఆస్తులు ,నీ ఫెక్ యూనివర్సిటీ బయటకు తీస్తాం. సీఎం రివ్యూ చేస్తుంటే జైలుకు వెళ్తామనే మీ నేతల్లో భయం పట్టుకుంది.రాష్ట్రం లో ప్రజా పాలన కాంగ్రెస్ తోనే సాధ్యం.రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పడగొట్టడం ఎవరి తరం కాదు.100 గంటల్లోనే 2 గ్యారంటీ స్కీమ్స్ అమలు చేసాం.బీఆరెస్ అవినీతి ప్రజలు గమనిస్తున్నారుఅనే చిలుక మధుసూదన్ రెడ్డి ధ్వజమెత్తారు.

ఐపీఎస్ అధికారి అంజనీకుమార్‌పై సస్పెన్షన్‌ను

ఎత్తివేసిన ఎన్నికల సంఘం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఐపీఎస్ అధికారి అంజనీకుమార్పై విధించిన సస్పెన్షన్ను ఎన్నికల సంఘం ఎత్తివేసింది. తెలంగాణ ఎన్నికల ఫలితాలు పూర్తిగా విడుదల కాకముందే పీసీసీ అధ్యక్షుడు రేవంతడ్డిని కలిసిన అప్పటి డీజీపీ అంజనీకుమార్ చర్యను ఈసీ తీవ్రంగా పరిగణించి సస్పెండ్ చేసింది. తనపై విధించిన సస్పెన్షన్ను ఎత్తివేయాలని కోరుతూ అంజనీకుమార్ ఈసీకి విజ్ఞప్తి చేశారు. ఓట్ల లెక్కింపు రోజున తాను ఉద్దేశపూర్వకంగా రేవంత్ను కలిసి ఎన్నికల కోడ్ను ఉల్లంఘించలేదని, రేవంత్ పిలిస్తేనే తాను వెళ్లినట్టు వివరణ ఇచ్చారు. భవిష్యత్తులో మరోమారు ఇలాంటివి జరగవని హామీ ఇచ్చారు. అంజనీకుమార్ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సీఈసీ సస్పెన్షన్ను ఎత్తివేస్తూ ఈ రోజు నిర్ణయం తీసుకుంది.

ముగ్గురు సిపిల నియామకం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టిన రోజుల వ్యవధిలోనే రేవంత్ రెడ్డి పోలీస్ శాఖలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. ఇందులో భాగంగా ఐపీఎస్ అధికారులను ఈరోజు బదిలీ చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ గా కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, సైబరాబాద్ సీపీగా అవినాశ్ మహంతి, రాచకొండ సీపీగా సుధీర్ బాబులను నియమించారు. నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ గా సందీప్ శాండిల్యను నియమించారు. త్వరలోనే భారీ స్థాయిలో ఐఏఎస్, ఐపీఎస్ ల బదిలీలు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

మరోవైపు రాచకొండ సీపీగా ఉన్న చౌహాన్, సైబరాబాద్ సీపీగా ఉన్న స్టీఫెన్ రవీంద్రలను డీజీపీ కార్యాలయానికి రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు. వీరిద్దరికీ పోస్టులు కేటాయించకపోవడం గమనార్హం. హైదరాబాద్ సీపీగా ఉన్న సందీప్ శాండిల్యను నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ గా నియమించారు.

పరీక్షా పత్రాల లీకేజీపై సిఎం ఆరా

● టీఎస్పీఎస్సీ నియామకాలు, ప్రస్తుత పరిస్థితిపై సమీక్ష ● కేసు పురోగతిపై అధికారులతో చర్చించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (నిర్వహించిన పరీక్షా పత్రాల లీకేజీ అంశానికి సంబంధించిన వివరాలు, కేసు పురోగతిని ముఖ్యమంత్రి రేవంతడ్డి తెలుసుకున్నారు. టీఎస్పీఎస్సీపై మంగళవారం సచివాలయంలో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవిగుప్తా, పోలీసులు ఉన్నతాధికారులు, కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ తదితరులు సమీక్షలో పాల్గొన్నారు. టీఎస్పీఎస్సీ ఏర్పాటు.. ఛైర్మన్ సహా సభ్యుల నియామకానికి సంబంధించిన అర్హతలు, ఇతర అంశాలపై రేవంతడ్డి ఆరా తీశారు.

కమిషన్ ఇప్పటి వరకు చేపట్టిన నియామకాలు, మిగిలిన నియామకాల ప్రస్తుత స్థితి, పరీక్షల నిర్వహణ, సంబంధిత అంశాలపై అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు. గ్రూప్-1, ఏఈఈ తదితర పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై సీఎం అడిగి తెలుసుకున్నారు.

కేసు పురోగతి, ఇప్పటివరకు జరిగిన విచారణ, తదుపరి కార్యాచరణ సహా అన్ని అంశాల గురించి పోలీసు ఉన్నతాధికారుల ద్వారా వివరాలు తీసుకున్నారు. ఇతర పరీక్షల తేదీలు, నిర్వహణ అంశం కూడా సమావేశంలో చర్చకు వచ్చినట్టు తెలిసింది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని పరిస్థితులకు అనుగుణంగా కమిషన్ తగిన నిర్ణయం తీసుకోవాలని సీఎం రేవంతడ్డి అధికారులను ఆదేశించినట్టు సమాచారం.

విశాఖకు రాజధాని తరలింపుపై హైకోర్టులో విచారణ

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి నుంచి విశాఖపట్నానికి క్యాంపు ఆఫీస్ల ముసుగులో రాజధాని తరలింపు పిటిషన్పై మంగళవారం ఏపీ హైకోర్టులో మరోసారి విచారణ జరిగింది. రాజధాని ఆఫీసులు ప్రస్తుతం తరలించడం లేదని, ఆఫీస్లు తరలిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం అపోహ మాత్రమేనని హైకోర్టులో ఏపీ ప్రభుత్వం అఫిడవిట్లో తెలిపింది. పిటిషన్ను త్రిసభ్య ధర్మాసనం ముందుకు పంపాలని రిజిస్ట్రీలో అప్లికేషన్ ఇచ్చినట్లు ప్రభుత్వ న్యాయవాది పేర్కొన్నారు. విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేయాలని న్యాయవాది కోరారు. కార్యాలయాల తరలింపుపై ప్రభుత్వం నుంచి స్పష్టత ఇవ్వాలని హైకోర్టు న్యాయమూర్తి సోమవారం ఆదేశించారు. ఆఫీస్లు తరలించడం లేదని హైకోర్టుకు ఏపీ ప్రభుత్వం సమాచారమిచ్చింది. కేసు విచారణను వచ్చే సోమవారానికి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.

ఫైబర్ నెట్ కేసు విచారణను వచ్చే నెలకు వాయిదా వేసిన సుప్రీంకోర్టు : ఏపీ ఫైబర్ నెట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై సుప్రీంకోర్టులో ఈ రోజు విచారణ జరిగింది. తదుపరి విచారణను జనవరి 17కి జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా త్రివేదిలతో కూడిన ధర్మాసనం వాయిదా వేసింది. కేసుకు సంబంధించి ఇటు చంద్రబాబు కానీ, అటువైపు ఏపీ ప్రభుత్వం కానీ ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని సూచించింది. చంద్రబాబు తరపున సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. మరోవైపు స్కిల్ డెవలప్ మెంట్ కేసులో తనపై నమోదైన ఎఫ్ఐఆర్ను క్వాష్ చేయాలని కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడాల్సి ఉంది. ఈ కేసులో తీర్పు ఇతర కేసులపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది.

సంక్రాంతి లోగా ఇన్పుట్ సబ్సిడీ రైతులకు అందాలి

● దెబ్బతిన్న పంటలపై, రంగుమారిన వరి ధాన్యం కొనుగోలుపై

సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమీక్ష

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇటీవల తుపాను కారణంగా దెబ్బతిన పంటలపై, రంగుమారిన వరి ధాన్యం కొనుగోలుపై సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. తుపాను బాధిత ప్రాంతాల్లో రైతులను ఆదుకుంటున్న చర్యలపై ఈ సమావేశంలో చర్చకు వచ్చింది. రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అన్నిరకాలుగా ఆదుకుంటుందన్న భరోసా వారిలో కల్పించాలన సీఎం ఎమ్మెల్యేలను ఆదేశించారు. రంగు మారిన, తడిసిన ధాన్యాన్ని పౌరసరఫరాల సంస్థ కొనుగోలు చేస్తోందని స్పష్టంచేశారు. ప్రతి గింజను కూడా కొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని, ఇదే విషయాన్ని రైతు సోదరులందరికీ తెలియజేసి, వారిలో భరోసాను నింపాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో లిబరల్గా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. కొన్ని నిబంధనలు సడలించి అయినా రైతులకు న్యాయం చేయాలన్నారు. రైతుల వద్దనున్న ధాన్యాన్ని కొనుగోలుచేసి మిల్లులకు పంపే బాధ్యతను పౌరసరఫరాల శాఖ అధికారులు తీసుకుంటారని, ఆర్బీకేల వారీగా ఈ కొనుగోళ్లు జరుగుతాయని కూడా సీఎం చెప్పారు. ఇదే సమయంలో సంబంధిత అధికారులకు దీనికి సంబంధించి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేశారు. అంతేకాక సకాలంలోనే వారికి ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చేందుకు ఇప్పటికే అన్నిరకాల చర్యలు ప్రభుత్వం తీసుకుంటోందని కూడా సీఎం వివరించారు. అలాగే పంట నష్ట పోయిన వారికి వైయస్సార్ ఉచిత బీమాకింద వారికి పరిహారం అందించడానికి అనుసరించాల్సిన ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టి నష్టపోయిన ప్రతిరైతునూ ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఎన్యూమరేషన్ ప్రక్రియ ప్రారంభించారా అని అధికారులను ఆరా తీసిన సీఎం ఈ నెల 11 నుంచి 18 వరకు ఎన్యూమరేషన్ జరుగుతోందని, 19 నుంచి 22 వరకు సోషల్ ఆడిట్ కోసం ఆర్బీకేలలో లిస్టు అందుబాటులో ఉంచుతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారు. ఆ తర్వాత 23 నుంచి 25 వరకు సవరణలు, అభ్యంతరాల స్వీకరణ అనంతరం 26న జిల్లా కలెక్టర్లు తుది జాబితాలు ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. సంక్రాంతి లోగా ఇన్పుట్ సబ్సిడీ రైతులకు అందాలని, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో సీఎం అధికారులకు సూచించారు. మంత్రి జోగి రమేష్, ఉమ్మడి కృష్ణాజిల్లా ఎమ్మెల్యేలు కొడాలి నాని, పేర్ని నాని, వల్లభనేని వంశీ, సామినేని ఉదయభాను, సింహాద్రి రమేష్, వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ సి.హరికిరణ్, పౌరసరఫరాల శాఖ ఎండీ వీరపాండ్యన్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ అరుణ్కుమార్, సీఎంవో అధికారులు హాజరయ్యారు.

ఏపీలో అత్యధిక నిరుద్యోగిత రేటు దురదృష్టకరం

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : దేశంలోని అన్ని రాష్ట్రాలతో పోల్చితే ఆంధ్రప్రదేశ్లో అత్యధికంగా నిరుద్యోగిత రేటు నమోదైందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. రాష్ట్రం లో నిరుద్యోగిత రేటు 24 శాతానికి పెరగటం దురదృష్టకరమన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో వర్ధిల్లిన రాష్ట్రాన్ని వైఎస్ జగన్ నాశనం చేశారని విమర్శించారు. ఫలితంగా యువత నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతు న్నారన్నారు. అన్ని అర్హతలు ఉన్న ఏపీ యువత భవిత మెరుగుపడాలని లోకేష్ ట్వీట్ చేశారు.

శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

తిరుమల, సూర్య బ్యూరో ప్రతినిధి : తిరుమల శ్రీవారిని మంగళవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర నూతన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దర్శించుకున్నారు. స్వామివారి నైవేద్య విరామ సమయంలో కుటుంబసభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్న వారికి టీటీడీ అధికారులు స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం హుండీలో కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించారు, ఈ సందర్భంగా ఆలయ రంగనాయకుల మండపంలో భట్టి విక్రమార్క కుటుంబానికి పండితులు వేద ఆశీర్వచనం చేశారు. టీటీడీ ఈఓ ధర్మారెడ్డి శేషవస్త్రం తో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలను, 2024 టీటీడీ డైరీ, క్యాలండర్ ను అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి ఆశీస్సులు ఎల్లవేళలా రెండు తెలుగు రాష్ట్రాలపై ఉండాలని, రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మకమైన అద్భుతమైన తీర్పును ఇచ్చారని, తాను నిర్వర్తించే ఆర్థిక శాఖలో ఆర్థిక వనరులు అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని, పార్టీ పరంగా ఆరు గ్యారంటీలను నేరవేస్తామని భట్టి విక్రమార్క మీడియాతో అన్నారు.

మద్యం, ఇసుకలోనే కాదు... విద్యా శాఖలోనూ భారీ అవినీతి

జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : మద్యం, ఇసుకలో మాత్రమే అవినీతి జరిగిందని రాష్ట్ర ప్రజలు అనుకున్నారు. కానీ, పేద విద్యార్థుల కోసం ఖర్చు పెట్టాల్సిన నిధులను కూడా వైసీపీ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు, కేంద్రం నుంచి విద్యాభివృద్ధికి వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని వివరించారు. జగన్న విద్యా కిట్లలో రూ.120 కోట్ల అవినీతి జరిగిందని, ఆ నిధులను ఉత్తరాంధ్ర, తాడేపల్లి, రాయలసీమ ప్రాంతానికి తరలించారని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నిర్ధారించిందని తెలిపారు. అమ్మ ఒడిలో కూడా మోసం జరిగింది. స్కూల్ మెయింటెనెన్స్ కోసం ఒక్కో విద్యార్థి రూ.వెయ్యి చొప్పున ఇచ్చారు. ఆ నిధులు రూ. 180 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం పాఠ శాలలకు చెల్లించలేదు.

సమగ్ర శిక్ష అభి యాన్ కింద రాష్ట్రా నికి ప్రపంచ బ్యాం కు రూ.700 కోట్ల ఎయిడ్ ఇచ్చింది. కేంద్రం, ఇతర సంస్థల నుంచి రాష్ట్రానికి రూ.6వేల కోట్లు వచ్చాయి. ఏడాదిలోనే కార్య క్రమాలు పూర్తి చేస్తామని సీఎం ప్రకటించారు. 27 నెలలు పూర్తయినా కార్యక్రమంలో పురోగతి లేదు. నాడు-నేడు రెండో విడతలో 13,860 అదనపు పాఠశాల గదులు నిర్మిస్తామన్నారు. కానీ, ఇప్పటి వరకు 612 అదనపు పాఠశాల గదులు మాత్రమే పూర్తయ్యాయి. పాఠశా లల్లో 6,001 ప్రహరీల నిర్మాణానికి టెండర్లు పిలిచారు. ఇప్పటి వరకు 600 ప్రహరీలు మాత్రమే పూర్తయ్యాయి. రాష్ట్రంలో 23,221 పాఠశా లలకు గాను.. 1,174 స్కూళ్లలోనే సౌకర్యాలు కల్పించారు. విద్యా శాఖలో కనీసం 10శాతం పనులు పూర్తి చేయలేదు. స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమం కింద కేంద్రం నిధులు ఇచ్చింది. పాఠశాలల్లో 49,293 మరుగుదొడ్లు పూర్తి చేసినట్టు నివేదిక ఇచ్చారు. కేంద్రం, ఇతర సంస్థల నుంచి వచ్చిన రూ.6వేల కోట్లలో రూ.3,747 కోట్లు ఖర్చు పెట్టారు. ఎప్పుడూ వ్యక్తిగత విమర్శలు చేసి తప్పించుకునే సీఎం జగన్ ఈ అంశాలపై స్పందించాలి. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు.

ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్

● ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి జగన్ ప్రభుత్వం కీలక నిర్ణయం ● వచ్చే జనవరి నుంచి జీతాలతో పాటు అలవెన్స్లను కలిపి చెల్లించాలని సీఎం జగన్ ఆదేశం

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీలోని ఆర్టీసీ ఉద్యోగులకు సీఎం జగన్ సర్కార్ నుంచి శుభవార్త అందింది. ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి సీఎం జగన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనవరి నుంచి జీతాలతో పాటు అలవెన్స్ లను కలిపి చెల్లించాలని ఆదేశాలు జారీచేసింది. నైట్ అవుట్, డే అవుట్, ఓవర్ టైం అలవెన్సులను ఇప్పటివరకు ఆలస్యంగా చెల్లిస్తుండగా ఇకపై జీతంతో పాటే ఇవ్వనుంది. 2017 పీఆర్సీ బకాయిలు, స్టాఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీమ్ ట్రస్ట్ కు చెల్లించాల్సిన మొత్తాన్ని కూడా దశలవారీగా చెల్లించనుంది. ప్రభుత్వ నిర్ణయంపై ఆర్టీసీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జగన్ సర్కారు తమ సమస్యలు పరిష్కరించినందున ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా జగన్ సర్కార్ గుర్తించిందని రానున్న రోజులు ఈ ప్రభుత్వానికి మద్దతుగా ఉంటామని ఉద్యోగ సంఘాల నేతలు స్పష్టం చేశారు.

ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

● ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కమిటీ

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కమిటీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్ప రాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం కలిశారు. ఆప్కాస్ ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి రాష్ట్ర కమిటీ ధన్యవాదాలు తెలిపింది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మిగిలిన సమస్యలు కూడా ప్రభుత్వం పరిష్కరించాలని కోరింది. మహాసభ జ్ఞాపికను నూతన కమిటీ అందచేసింది. కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర నూతన కమిటీ మంగళవారం తాడేపల్లి లో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం రాష్ట్ర స్థాయిలో జరిగిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ప్రథమ మహా సభలో ఎన్నికైన నూతన రాష్ట్ర కమిటీ ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీ ఆప్కాస్ ఏర్పాటు చేసి ఉద్యోగులకు భరోసా కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఏజెన్సీల చేతిలో నలిగిపోతున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రక్షించి ఆప్కాస్ ఏర్పాటు చేయడం పట్ల ఉద్యోగులకు ఊరట కలిగిందని రాష్ట్ర కమిటీ ఆయనకు తెలియజేస్తూ మిగిలి ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించాలని సజ్జల రామకృష్ణారెడ్డిని కోరింది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మిగిలిన సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ప్రథమ మహాసభ జ్ఞాపికను అందజేసింది. ఈ కార్యక్రమంలో నూతన రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కే సుమన్, ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు, ట్రెజరర్ అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు సంపత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మధు, ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లేశ్వరరావు, వీఆర్ఏల రాష్ట్ర సంఘం అధ్యక్షులు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

వైఎస్ఆర్సీపి జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్

శ్రీకాకుళం, సూర్య బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 14న జిల్లాలోని పలాస, కంచిలి మకరాంపురంలలో పర్యటిస్తున్నారని ఆయన పర్యటనని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మకరాంపురంలో డాక్టర్ వైస్సార్ సుజలధార ఉద్దానం మంచి నీటి ప్రాజెక్టుని, పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ను సీఎం జగన్ ప్రారంభి స్తున్నారని తెలిపారు. అక్కడే 60 ఎకరాల్లో నిర్మించనున్న ఇండస్ట్రియల్ పార్కు కూడా శంకుస్థాపన చేస్తారని తెలిపారు. దశాబ్దాల తరబడి ఉన్న కిడ్నీ వ్యాధుల సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపిన జగనన్నకు జేజేలు పలకాలని అన్నారు. ఆయా కార్యక్రమాలకు జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో వైఎస్ఆర్సిపి శ్రేణులు, ప్రజానీకం హాజరై విజయవంతం చేయాలని కోరారు.

గుంటూరు మునిసిపల్ కమిషనర్

కీర్తికి జైలు శిక్ష

గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : కోర్టు ఆదేశాలు పాటించని గుంటూరు మున్సిపల్ కమిషనర్ కీర్తికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జైలు శిక్ష విధించింది. గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని యడవలి వారి సత్రాన్ని అక్రమంగా ఆక్రమించుకొని ఎటువంటి లీజ్ చెల్లించకుండా స్కూల్ను నడువుతున్నారంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు పిటిషనర్లకు రూ.25 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. అయితే ఆ ఆదేశాలను మున్సిపల్ కమిషనర్ అమలు చేయడంలేదంటూ పిటిషనర్ మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ వ్యాజ్యంపై విచారణ చేపట్టిన హైకోర్టు.. మున్సిపల్ కమిషనర్ కీర్తికి నెల రోజుల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించింది. జనవరి 2న హైకోర్టు రిజిస్ట్రార్ వద్ద లొంగిపోవాలని ఆమెను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది.

తెలంగాణలో స్పెషల్ ఆఫీసర్ల పాలన

● అసెంబ్లీ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు గ్రామాల్లో అందరి దృష్టి సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలపై పడింది

● షెడ్యూలు ప్రకారం జనవరి 31తో గ్రామ పంచాయతీల పదవీకాలం ముగుస్తున్నది

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఫిబ్రవరి 1 నుంచి కొత్త బాడీలు ఏర్పాటుకావాల్సి ఉన్నది. కానీ బీసీ రిజర్వేషన్ ఖరారు కాకపోవడంతో ఎన్నికలు మే నెల తర్వాత జరిగే అవకాశాలున్నాయి. సుప్రీంకోర్టు ఇటీవల వెలువరించిన ప్రకారం రాష్ట్ర బీసీ కమిషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రాజకీయ వెనుకబాటుతనాన్ని స్టడీ చేసి దానికి అనుగుణంగా రిజర్వేషన్లను ఖరారు చేయాలని స్పష్టం చేసింది. దీంతో గత ఎన్నికల్లో అమలైన రిజర్వేషన్ విధానానికి బదులుగా కొత్త లెక్కలు వేయాల్సి ఉన్నది. ఇప్పటివరకూ స్టేట్ బీసీ కమిషన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక వెళ్లకపోవడంతో బీసీ రిజర్వేషన్లపై స్పష్టత రాలేదు. ఆ నివేదిక అందిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడంపై నిర్ణయం తీసుకోనున్నది. రిజర్వేషన్ విషయంలో డీలిమిటేషన్ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. ఆ లెక్క తేలిన తర్వాత ప్రాసెస్ మొదలవుతుంది. మరోవైపు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నిర్వహించడానికి స్టేట్ ఎలక్షన్ కమిషన్ సిద్ధమైంది. స్థానిక ఎన్నికల నిర్వహణకు లోక్సభ ఎన్నికలతో చిక్కులు వచ్చే అవకాశమున్నది. కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో తదితర అధికారులు లోక్సభ ఎన్నికలకు రెడీ అవుతున్నారు. మార్చి నెలలోనే లోక్సభ ఎన్నికల షెడ్యూలు వెలువడే అవకాశం ఉన్నందున ఆ పనుల్లో బిజీ కానున్నారు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అప్పటివరకూ జరపడానికి ఆచరణాత్మక ఇబ్బందులు తలెత్తనున్నాయి.

స్పెషల్ ఆఫీసర్ల పాలన :

నిర్దిష్ట డెడ్లైన్ ప్రకారం జనవరి 31తో సర్పంచ్, వార్డు సభ్యుల పదవీకాలం ముగియనున్నందున ఆ తర్వాత వారు ఆ పదవుల్ల కొనసాగడానికి అవకాశం లేదు. దీంతో ఎన్నికలు జరిగి కొత్త ప్రజాప్రతినిధులు కొలువుదీరేంత వరకు స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగనున్నది. షెడ్యూలు ప్రకారం జూన్లో మండల, జిల్లాపరిషత్ ఎన్నికలు జరగనున్నందున అవి కూడా నెల రోజులు ఆలస్యమయ్యే చాన్స్ ఉన్నది. పంచాయతీ ఎన్నికలు పూర్తయిన తర్వాత వాటిని కమిషన్ నిర్వహిస్తుంది.

కాంగ్రెస్ పార్టీలో రుద్రరాజు విశేష సేవలు

● దిగ్విజయంగా ఏడది పూర్తి ● జిల్లా నేత అనిల్ కుమార్ రెడ్డి

నెల్లూరు మేజరన్యూస్: దశాబ్దాల చరిత్ర గలిగిన కాంగ్రెస్ పార్టీకి పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అందించిన సేవలు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా నేత సోము అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి ఏడాది దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం విజయవాడలో గిడుగును కలిసి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాల పాటు రుద్రరాజు సేవలందించారని ఆయన గుర్తు చేశారు. దీనిని గుర్తించిన పార్టీ అధిష్టానం ఆయనకు పిసిసి బాధ్యతలు అప్పగించడం జరిగిందని తెలిపారు. రుద్రరాజు క్రమశిక్షణ గలిగిన కార్యకర్తగా ఆయన వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్లో పార్టీని బలోపేతం చేయడంలో ఆయన ఎంతగానో శ్రమిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడానికి కూడా రుద్రరాజు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని చెప్పారు కృషి చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ, యువనేత రాహుల్ గాంధీ సారథ్యంలో రుద్రరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో ఏపీలో పటిష్టం కావడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ఏపీలో పూర్వైభం రానుందని అనిల్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకున్నారని, కాంగ్రెస్ పార్టీ అయితేనే తమకు న్యాయం జరుగుతుందని ప్రజలు భావించి పట్టం కట్టడం జరిగింది అన్నారు. ఇదే రీతిలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా ఆలోచన చేస్తున్నారని అన్నారు. ఈ దేశానికి రాష్ట్రానికి సుస్థిర పాలన అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని ఇది శుభ పరిణామం అని అన్నారు. తెలుగు ప్రజల ఆశా కిరణం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసుకోవడమే ఆంధ్రుల ముందున్న లక్ష్యమని, ఆ దిశగా పార్టీ బలోపేతం కానుందని అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థులను

మార్చినంత మాత్రాన ఏమీ జరగదు

సీపీఐ నారాయణ

తిరుపతి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చినంత మాత్రాన ఏమీ జరగదని వైసీపీ అధిష్ఠానాన్ని ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణలో మాదిరిగానే ఏపీలో కూడా ప్రభుత్వం మార్పు తప్పదు. జగన్ పాలనలో అహంకారం, నియంతృత్వం పెరిగిపోయింది. ఆయన హెలికాప్టర్లో తిరిగితే ప్రజల కష్టాలు ఎలా తెలుస్తాయి. సీఎం పర్యటన కోసం మనుషులను నిర్బంధించడం దారుణమ ని నారాయణ విమర్శించారు.

టీఎస్ పీఎస్సీ చైర్మన్కు షాక్

రాజీనామాను ఆమోదించని గవర్నర్ తమిళిసై

● టీఎస్ పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డి రాజీనామాను ఆమోదించినట్టు నిన్న వార్తలు ● రాజీనామాను ఆమోదించలేదని ప్రకటించిన రాజ్ భవన్ ● పేపర్ లీకేజ్ అంశం తేలకుండా రాజీనామాను ఆమోదించలేనని గవర్నర్ చెప్పినట్టు సమాచారం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బి.జనార్దన్ రెడ్డికి రాష్ట్ర గవర్నర్ తమిళిసై షాకిచ్చారు. ఆయన రాజీనామాను ఆమె ఆమోదించలేదు. జనార్దన్ రెడ్డి రాజీనామాను గవర్నర్ ఆమోదించినట్టు నిన్న వార్తలు వచ్చాయి. ఈ వార్తలు అవాస్తవమని రాజ్ భవన్ ఒక ప్రకటనను విడుదల చేసింది. రాజీనామాను ఆమోదించలేదని స్పష్టం చేసింది. గ్రూప్-1 క్వశ్చన్ పేపర్ లీకులకు బాధ్యులు ఎవరో తేల్చకుండా జనార్దన్ రెడ్డి రాజీనామాను ఆమోదించలేనని గవర్నర్ చెప్పినట్టు సమాచారం. మరోవైపు, టీఎస్ పీఎస్సీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు కూడా సమీక్ష నిర్వహించనున్నారు. పేపర్ లీకేజీ, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలను అధికారులతో సమీక్షించనున్నారు. టీఎస్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-1 పేపర్ లీక్ అంశం రాష్ట్రాన్ని కుదిపేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన కారణంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిరుద్యోగుల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది.

చమురు నిక్షేపాల కోసం మరో యుద్ధం

గయానా వైపు వెనిజులా చూపు
సరిహద్దులు ఆక్రమించుకునే ప్రయత్నం

దక్షిణ అమెరికా ఖండంలో చిన్న దేశం గయానా ఇప్పుడు ఈ చిన్న దేశం పెద్ద సమస్యలో చిక్కుకుంది. గయానాలోని సహజ వనరులపై కన్నేసిన వెనెజులా యుద్ధానికికాలు దువ్వుతోంది. ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న వెనెజులా చూపు చమురు నిల్వలకు కేంద్రమైన గయానాలోని ఎసెక్విబో ప్రాంతంపై పడింది. దశాబ్దాలుగా ఆ ప్రాంతం తమదే అని వాదిస్తున్న వెనెజులా ఈ చమురు నిల్వలున్నాయన్న వార్తలతో ఇప్పుడు యుద్ధం చేసైనా దాన్ని దక్కించుకోవాలని చూస్తోంది. ఈ పరిస్థితుల్లో దక్షిణ అమెరికాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. మరిన్ని వివరాలలోకి వెళితే...

ఓ వైపు రష్యా–ఉకయిన్ యుద్ధం జరుగుతోంది. మరోవైపు గాజాలోని హమాస్ దళాలపై ఇజ్రాయెల్ సేనలు భీకర దాడులు చేస్తున్నాయి. ఇప్పుడు మరో యుద్ధం అంటూ వస్తున్న వార్తలు ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేస్తున్నాయి. దక్షిణ అమెరికా ఖండంలోని చిన్న దేశం గయానాలోని ఎసెక్విబోలోని చమురు నిల్వలను సొంతం చేసుకోవడమే లక్ష్యంగా వెనెజులా కదనానికి కాలు దువ్వుతోంది. ఎసెక్విబో ప్రాంతంలో చమురు నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి. 2015 నుంచి ఇక్కడ జరిపిన అన్వేషణలో 11 బిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలు బయటపడ్డాయి. అసలే ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన వెనెజులా ఈ చమురు నిల్వలపై కన్నేసింది. దశాబ్దాలుగా ఎసెక్విబో ప్రాంతం తమదేనని వాదిస్తున్న వెనెజులా ఎసెక్విబోను స్వాధీనం చేసుకునేందుకు సైనిక శక్తితో పావులు కదుపుతోంది. ఈ పరిస్థితుల్లో అతి చిన్న దేశమైన గయాన తరవున అమెరికా రంగంలోకి దిగింది. గయానా సైన్యంతో కలిసి వెనెజులా సరిహద్దుల్లో సైనిక విన్యాసాలు నిర్వహించింది.

అధ్యక్ష ఎన్నికల కోసం

2024లో అధ్యక్ష ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడో తీవ్రమైన సవాలును ఎదుర్కొంటారని భావిస్తున్న మదురో యొక్క పోరాట ప్రచారం మద్దతును పెంచ డానికి మరియు అతని సామర్థ్యాన్ని పరీక్షించడానికి ఒక మార్గంగా విస్తృతంగా పరిగణించ బడుతుంది.డిసెంబర్ 5, 2023న కారకాస్లోని మిరాఫ్లోర్స్ ప్రెసిడెన్షియల్ ప్యాలెస్లో ఫెడరల్ కౌన్సిల్ ఆఫ్ గవర్నమెంట్ అసెంబ్లీ సమావేశంలో బొలివేరియన్ నేషనల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ జార్జ్ రోడ్రిగ్జ్ (ఫ్రేమ్ వెలుపల) పక్కన వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో అధ్యక్షుడు నికోలస్ మదురో మంగళవారం ఒక బిల్లును ప్రతిపాదించారు. చమురు సమృద్ధిగా ఉన్న ప్రాంతంలో వెనిజులా ప్రావిన్స్ను ప్రకటించడం కోసం అది గయానాతో వివాదాస్పదమైంది మరియు అక్కడ ముడి చమురును వెలికితీసేందుకు లైసెన్స్ను జారీ చేయా లని రాష్ట్ర చమురు కంపెనీని ఆదేశించింది. ఒక శతాబ్దానికి పైగా గయానా నిర్వహించబ డుతున్న ప్రాంతంలో గయానా ఎసెక్విబా ప్రావిన్స్ ఏర్పాటు కోసం జాతీయ అసెంబ్లీకి బిల్లును పంపాలని వెనిజులా నాయకుడు ప్రభుత్వ సమావేశంలో ప్రతిపాదించారు మరియు చమురు, గ్యాస్ మరియు మైనింగ్ లైసెన్స్ తప్పనిసరిగా జారీ చేయబడాలని అన్నారు.

ఎసెక్విబో వివాదంపై

గయానా–వెనెజులా మధ్య ఉన్న ఎసెక్విబో వివాదంపై అంతర్జాతీయ న్యాయస్థానంలో కేసు నడుస్తోంది. ఈ క్రమంలో వివాదాన్ని అక్కడే తేల్చుకోకుండా వెనెజులా సైనిక శక్తిని ప్రయోగిస్తుండడం కలకలం రేపుతోంది. ఈ క్రమంలో వెనెజులా అధ్యక్షుడు నికోలస్ మదురో తమ దేశంలోనే ఓ రెఫరెండం నిర్వహించారు. ఎసెక్విబో తమదే అంటున్న ప్రభుత్వ వాదనపై ప్రజాభిప్రాయం కోరింది. ఆ ప్రాంతాన్ని తమ దేశంలో కొత్త రాష్ట్రంగా ఏర్పాటుచేయడంపై కూడా రెఫరెండాన్ని కోరారు. ప్రభుత్వ వాదనను సమర్థించాలని దేశప్రజలను కోరారు. ఈ రెఫరెండంలో ప్రజల్లో 95 శాతం మంది ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారని వెనెజులా సర్కార్ ప్రకటించింది. ఈ రిఫరెండం నిర్వహించిన వెంటనే ఆ ప్రాంతాన్ని గయానా ఎసెక్విబా పేరిట వెనెజులాలో నూతన రాష్ట్రంగా చూపుతూ కొత్త మ్యాపులను వెనెజులా ప్రభుత్వం విడుదల చేసింది.ఎసెక్విబో ప్రాంతం వందేళ్లుగా గయానా అధీనంలోనే ఉంది. ఈ వివాదాన్ని ఇంతటితో వదిలేస్తున్నట్లు 2004లో అప్పటి వెనెజులా అధ్యక్షుడు హ్యూగో చావెజ్ ప్రకటించడం వల్ల పదేళ్ల పాటు ఉద్రిక్తతలు చల్లారాయి. కానీ ఎసెక్విబోలో చమురు నిక్షేపాలున్నట్టు 2015లో బయట పడటం వల్ల పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. చమురు నిల్వలపై కన్నేసిన వెనెజులా అధ్యక్షుడు నికోలస్ మదురో ఎసెక్విబో తమదేనన్న వాదించడం ప్రారంభించారు. ఎసెక్విబోను వెనెజులాలో కలిపేసుకుంటామని ఇటీవల ప్రకటించారు. ఈ ప్రకటనతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పతాకస్థాయికి చేరాయి. దట్టమైన అడవులతో ఉండే ఎసెక్విబోపై దాడి చేయాలంటే సముద్ర మార్గమే వెనెజులాకు మార్గం. లేదంటే బ్రెజిల్ గుండా వెళ్లాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో బ్రెజిల్ కూడా వెనెజులాతో సరిహద్దుల వద్ద భద్రత కట్టుదిట్టం చేసింది. ఈ సమస్యను శాంతియుతంగా తేల్చుకోవాలని బ్రెజిల్ అధ్యక్షుడు లులా డసిల్వా మదురోకు విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తితో డిసెంబర్ 14న మదురోతో భేటీ అయ్యేందుకు గయానా అధ్యక్షుడు మొహమ్మద్ ఇర్ఫాన్ అలీ అంగీకరించారు.

బ్రిటిష్ సామ్రాజ్యంలో

గయానా 1966లో స్వాతంత్ర్యం పొందే వరకు 200 సంవత్సరాల పాటు బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగంగా ఉంది. దక్షిణ అమెరికాలో ఇంగ్లీష్ మాట్లాడే ఏకైక దేశంగా, ఆ దేశం మిగిలిన ఖండంతో పోలిస్తే కరేబియన్తో సన్నిహిత సాంస్కృతిక మరియు రాజకీయ సంబంధాలను కలిగి ఉంది. ఇటీవల కాలంగా వెనిజులా భూ ఆక్రమణపై గయానా హెచ్చరికలు చేస్తునే ఉంది. ఈ క్రమంలో యుఎస్ గురువారం సరిహద్దు ప్రాంతంలో ఫ్లైఓవర్ను ప్రదర్శించడంతో పాటు మదురో జాతీయ ఓటును నిర్వహించి, విలీనానికి దేశం మద్దతు ఇస్తున్నారని ప్రకటించింది. ఎస్సెక్విబో ప్రాంతంలోని దట్టమైన అరణ్యాల లో విస్తరించి ఉన్న ఇతర కమ్యూనిటీల మాదిరిగానే, మబరుమా అనేది ఆంగ్ల భాష మరియు గయానా జాతీయ సంస్కృతితో ముడిపడి ఉన్న స్వదేశీ ప్రజల ప్యాచ్వర్క్. కాబట్టి వెనిజులా అధ్యక్షుడు, నికోలస్ మదురో, ఈ వారం స్థానిక జనాభాకు తన దేశపు ఐడి కార్డులను జారీ చేస్తానని మరియు ఎస్సెక్విబోను వెనిజులా రాష్ట్రంగా మార్చే ప్రయత్నాలను వేగవంతం చేస్తానని ప్రకటించినప్పుడు, స్థానిక ప్రజలు ఆఫర్ను స్వీకరించడానికి పెద్దగా ఆసక్తి చూపలేదు.

వెనిజులాకు సమీపంలో ఉన్నప్పటికీ, గయానీస్ సరిహద్దు పట్టణమైన మబరుమా నివాసులకు స్పానిష్ మాట్లాడే పొరుగువారితో పెద్దగా సంబంధం లేదని బరిమా–వైనీ ప్రాంతానికి గవర్నర్ గా ఉన్న బ్రెంట్నోల్ ఆష్లే చెప్పారు. మనం వైవిధ్యభరితమైన దేశం, కానీ రోజు చివరిలో మనమందరం ఒకే ప్రజలు: గయానీస్ అని యాష్లే చెప్పారు.

మాకు మదురో గుర్తింపు కార్డులు అవసరం లేదు! మన దగ్గర ఇప్పటికే ఒకటి ఉంది. మేము గయానీస్! అని యాష్లీ అన్నారు. ఇక్కడ ఆశ్రయం పొందిన వెనిజులా వాసులు కూడా దీనిపై మాతో నిలుస్తారు. మొదట తమను ఇక్కడికి పంపిన కష్టాలను మరింత అనుభవించడం వారికి ఇష్టం లేదు. , 95% వెనిజులా ప్రజలు ఈ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకునేందుకు మరియు అంతర్జాతీయ న్యాయస్థానాన్ని విస్మరించే ప్రణాళికలకు మద్దతు ఇచ్చారని పేర్కొన్నారు, ఇది ప్రస్తుతం శతాబ్దాల నాటి ప్రాదేశిక వివాదానికి మధ్యవర్తిత్వం వహిస్తోంది. ఓటరు ఓటు శాతం బహుశా ప్రభుత్వం ద్వారా పెంచి ఉండవచ్చునని విశ్లేష కులు అంటున్నారు, అయితే మదురో ఈ ప్రాంతాన్ని వెనిజులాలో సమీకరించే ప్రణాళిక లతో ముందుకు సాగడానికి ఓటును స్ప్రింగ్బోర్డ్గా ఉపయోగించుకున్నారు.ఓటు వేసిన తర్వాత జాతీయ టెలివిజన్లో కనిపించిన అతను తన దేశం యొక్క విస్తరించిన మ్యాప్ను ఆవిష్కరించాడు మరియు ఎస్సెక్విబో ప్రాంతాన్ని వెనిజులా రాష్ట్రంగా గుర్తించే చట్టాన్ని రూపొందించే బాధ్యతను జాతీయ అసెంబ్లీకి అప్పగించినట్లు ప్రకటించాడు

సత్యగోపాల్- హైదరాబాద్

బిలియన్ల కొద్దీ బారెల్స్ విలువైన చమురు

వెనిజులా 19వ శతాబ్దంలో స్వాతంత్ర్యం పొందినప్పటి నుండి గయానాలో మూడింట రెండు వంతుల వాటా కలిగిన చమురు–సంపన్న ఎస్సెక్విబో ప్రాంతంపై దావా వేసింది, అయితే మదురో గత వారంలో నాటకీయంగా వాటాలను పెంచారు, ఇది ఆ ప్రాంతమంతా ఆందోళనలకు దారితీసింది. 2015లో ఈ ప్రాంతంలో బిలియన్ల కొద్దీ బారెల్స్ విలువైన చమురు కనుగొనబడినప్పటి నుండి వెనిజులా తన భూభాగంపై దావా వేయడం గురించి మరింతగా గొంతుకగా మారింది మరియు బ్లస్టర్ చర్యగా మారుతుందనే ఆందోళనలు పెరుగుతున్నాయి.వెనిజులా ఉద్రిక్తతలను పెంచుతున్నందున, గయానా తప్పనిసరిగా ప్రతిస్పందించాలి, దేశాలు ఎటువంటి మార్గం లేకుండా తమను తాము లూప్లో కనుగొనవచ్చనే ఆందోళనలను ప్రేరేపిస్తుంది. గయానా భూభాగంపై ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత వెనిజులా అధ్యక్షుడు నికోలస్ గయానా భూభాగంలో చమురు మరియు గ్యాస్ గనులను దోపిడీ చేయాలని వెనిజులా రాష్ట్ర కంపెనీలను ఆదేశించింది

ఇంపాక్ట్ ప్లేయర్‌గా పంత్

న్యూఢిల్లీ : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2024) సీజన్ 17లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు రిషభ్ పంత్ ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఉంటాడని నివేదికలు వెల్లడవుతున్నాయి. నిరుడు డిసెంబర్‌లో జరిగిన కారు ప్రమాదంలో గాయపడిన పంత్ ఇప్పుడు మళ్లీ ఫిట్‌నెస్‌ను పొందే దిశగా పయనిస్తున్నాడు. ఐపీఎల్ ప్రారంభం నాటికి అతను పూర్తి ఫిట్‌గా ఉంటాడు. అయితే, అతను ఎక్కువ కాలం వికెట్లు కాపాడుకోవడం అనుమానమే. ఈ కారణంగానే ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రిషభ్ పంత్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఉపయోగించుకోవాలని ఆలోచిస్తున్నట్లు నివేదిక తెలిపింది. ఆ నివేదిక ప్రకారం, పంత్ బ్యాట్స్‌మెన్‌గా బరిలోకి దిగడం ఖాయం. కానీ, ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు, మరొక ఆటగాడు ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడే అవకాశం ఉంది. మొత్తానికి ఈ ఐపీఎల్ ద్వారా రిషభ్ పంత్ మళ్లీ పోటీ క్రికెట్‌లోకి రావడం దాదాపు ఖాయమని తెలుస్తోంది. ఇప్పుడు, పంత్ ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగితే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కెప్టెన్‌గా డేవిడ్ వార్నర్ కొనసాగుతాడని తెలుస్తోంది. ఈసారి ఐపీఎల్ వేలానికి ముందు రోవ్‌మన్ పావెల్, ముస్తాఫిజుర్ రెహమాన్, రిలే రూసోతో సహా మొత్తం 11 మంది ఆటగాళ్లను ఢిల్లీ క్యాపిటల్స్ విడుదల చేసింది. కనుక, ఈసారి ఢిల్లీ జట్టులో దాదాపు కొత్త ఆటగాళ్లు కనిపించనున్నారు. రిషభ్ పంత్, ప్రవీణ్ దూబే, డేవిడ్ వార్నర్, విక్కీ ఓస్వాల్, పృథ్వీ షా, అన్‌రిచ్ నార్జే, అభిషేక్ పోరెల్, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, లుంగీ ఎన్‌గిడి, లలిత్ యాదవ్, ఖలీల్ అహ్మద్, మిచెల్ మార్ష్, ధుల్ శర్మ, ఇషాంత్‌కే ఢిల్లీ క్యాపిటల్స్‌లో ఉంచుకున్న ఆటగాళ్లు.ఢిల్లీ క్యాపిటల్స్ విడుదల చేసిన ఆటగాళ్లు : రోవ్‌మన్ పావెల్, రిలే రూసో, మనీష్ పాండే, సర్ఫరాజ్ ఖాన్, ఫిల్ సాల్ట్, ముస్తాఫిజుర్ రెహమాన్, కమలేష్ నాగరకోటి, రిపాల్ పటేల్, అమన్ ఖాన్, ప్రియం గార్గ్, చేతన్ సకారియా.

ద్వైపాక్షిక సీరీస్‌లో హీరో...

ఐసీసీ ట్రోఫీ టోర్నీల్లో జీరో

• ఏడాది మొత్తం టీమిండియా అదరగొట్టినా ఆ లోటు భర్తీ కాలేదు • ఒక్క ట్రోఫీనీ గెలవలేని భారత్

న్యూఢిల్లీ : టీమ్ ఇండియా 2023లో ఏ ట్రోఫీనీ గెలుచుకోకపోవచ్చు. కానీ, ఈ సంవత్సరం భారత జట్టుకు అద్భుతంగా ఉంది. ఈ ఏడాది టీ20 నుంచి వన్డే, టెస్ట్ ఫార్మాట్ల వరకు మొత్తం 11 ద్వైపాక్షిక సీరీస్‌లు ఆడిన టీమ్ ఇండియా వాటిలో తొమ్మిది సీరీస్‌లు గెలుచుకుంది. దీనితో పాటు ఈ ఏడాది జరిగిన రెండు ఐసీసీ టోర్నీల్లోనూ ఫైనల్స్‌కు చేరుకుంది.

వన్డేలలో నాలుగు సీరీస్‌లు

శ్రీలంకతో వన్డే సీరీస్‌తో భారత జట్టుకు కొత్త సంవత్సరం ప్రారంభమైంది. ఇక్కడ శ్రీలంకతో జరిగిన మూడు వన్డే మ్యాచ్‌ల సీరీస్‌ను ఆతిథ్య భారత్ క్లీన్ స్వీప్ చేసింది. ఆ తరువాత, భారత జట్టు తన సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సీరీస్‌ను కూడా 3-0 తేడాతో ఏకపక్షంగా కైవసం చేసుకుంది. అయితే, మార్చిలో ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సీరీస్‌లో టీమిండియా 1-2తో సొంత మైదానంలో ఓటమిని చవి చూడవలసి వచ్చింది. దీనితో సెప్టెంబర్‌లో జరిగిన వన్డే మ్యాచ్‌ల సీరీస్‌లో కంగారూలను ఓడించి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్‌కు ముందు జరిగిన ఆ సీరీస్‌లో భారత్ 2-1తో ఆస్ట్రేలియాను ఓడించింది. మరొక వైపు వెస్టిండీస్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌ల సీరీస్‌ను కూడా భారత్ 2-1 తేడాతో కైవసం చేసుకుంది.

మూడు టీ20 సీరీస్‌లు గెలిచిన భారత్

ఈ ఏడాది భారత్ నాలుగు టీ20 సీరీస్‌లు ఆడింది. జనవరిలో శ్రీలంకను 2-1తో ఓడించిన టీమ్ ఇండియా ఆ తరువాత వెంటనే 2-1తో న్యూజిలాండ్‌ను ఓడించింది. ఆగస్టులో వెస్టిండీస్ పర్యటనలో 2-3 తేడాతో ఓటమి చవి చూసింది. ఆ తరువాత టీ20 మ్యాచ్‌ల సీరీస్‌లో ఐర్లాండ్‌ను 2-0తో, తాజాగా ఆస్ట్రేలియాను 4-1తో టీమిండియా ఓడించింది.

టెస్ట్ మ్యాచ్‌లలో రికార్డులు

ఈ ఏడాది భారత్ కేవలం రెండు టెస్ట్ సీరీస్‌లు మాత్రమే గెలుచుకుంది. మొదటి టెస్ట్ సీరీస్ ఆస్ట్రేలియాతో జరిగింది. ఇందులో భారత జట్టు నాలుగు మ్యాచ్‌ల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని 2-1తో గెలుచుకుంది. ఆ తరువాత జూలైలో వెస్టిండీస్ పర్యటనలో టీమిండియా ఆతిథ్య జట్టును టెస్ట్ సీరీస్‌లో 1-0తో ఓడించింది. ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను కోల్పోయింది. వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ చివరి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను భారత్ ఎదుర్కొంది. ఇంగ్లండ్‌లోని ఓవల్ వేదికగా జరిగిన ఆ మ్యాచ్‌లో టీమిండియా ఏకపక్షంగా ఓడి వరుసగా రెండవ సారి ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను చేజార్చుకుంది.

ప్రపంచ కప్ ట్రోఫీని కూడా కోల్పోయిన టీమిండియా

నవంబర్‌లో జరిగిన ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో టీమిండియా అద్భుత ప్రదర్శన చేసింది. భారత జట్టు తన అన్ని మ్యాచ్‌లను ఏకపక్షంగా గెలిచి ఫైనల్‌కు చేరుకుంది. కానీ ఫైనల్‌లో భారత జట్టు ఆస్ట్రేలియా చేతిలో ఓటమి చవి చూడవలసి వచ్చింది. ఇలా పది సంవత్సరాల తరువాత మరొక సారి ఐసీసీ ట్రోఫీని చేజిక్కించుకోవాలనే కల కలగానే మిగిలిపోయింది.

ఆసియా కప్ చాంపియన్‌గా నిలిచిన భారత్

భారత జట్టు ఈ ఏడాది ఐసీసీ టోర్నీలను గెలవలేకపోయినా ఆసియా కప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఆతిథ్య శ్రీలంకను ఏకపక్షంగా ఓడించి ఆసియా కప్ ట్రోఫీని భారత్ కైవసం చేసుకుంది.

25 ఏళ్ల గూగుల్ చరిత్రలోనే

కోహ్లీది అరుదైన రికార్డు

న్యూఢిల్లీ : మైదానంలో రికార్డులు కొల్లగొట్టే టీమిండియా పరుగుల యంత్రం విరాట్ కోహ్లీ సెర్చింజన్ దిగ్గజం గూగుల్‌లోనూ రికార్డులు బద్దలు గొట్టాడు. గూగుల్ 25 ఏళ్ల చరిత్రలోనే తొలిసారి అత్యధికులు శోధించిన వ్యక్తిగా కోహ్లీ అత్యంత అరుదైన ఘనత సొంతం చేసుకున్నాడు. గూగుల్ తన 25 ఏళ్ల చరిత్రలో అత్యధికులు శోధించిన టాపిక్స్ జాబితా విడుదల చేసింది. అందులో క్రికెటర్లలో విరాట్ అగ్ర స్థానంలో నిలవగా, సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ వంటి క్రికెటర్లు కూడా ఉన్నారు. అత్యధికులు శోధించిన అథ్లెట్ల జాబితాలో మాత్రం కోహ్లీ పేరు లేకపోవడం గమనార్హం. రియల్ మాడ్రిడ్, మాంచెస్టర్ యునైటెడ్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో అగ్ర స్థానంలో ఉన్నాడు. సాకర్‌లో 15 ఏళ్లుగా ఆధిపత్యం చెలాయిస్తున్న రొనాల్డో తన ప్రధాన ప్రత్యర్థి లియోనల్ మెస్సీని కూడా ఓడించాడు. తమ తరం ఆటగాళ్లలో వారిద్దరూ అత్యుత్తమ ఆటగాళ్లుగా చరిత్ర పుటల్లో చోటు సంపాదించుకున్నారు. ఇక్కడ ఇంకో ముఖ్య విషయం ఏమిటంటే, మెస్సీ కంటే కూడా రొనాల్డోకే కోహ్లీ పెద్ద ఫ్యాన్. ఈ విషయాన్ని కోహ్లీ పలు ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చాడు. ఇక, అత్యధికులు సెర్చ్ చేసిన క్రీడల్లో ఫుట్‌బాల్ టాప్ ప్లేస్‌లో నిలిచింది.

17 ఏళ్లలో కేవలం 3 మ్యాచ్‌ల్లోనే ఓటమి

దక్షిణాఫ్రికాలో టీమిండియా టీ20 రికార్డులు చూస్తే షాకే

జోహన్నెస్‌బర్గ్ : భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న మూడు టీ20 మ్యాచ్‌ల సీరీస్‌లో భాగంగా మంగళవారం రెండవ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌కు ముందు దక్షిణాఫ్రికాలో టీమిండియా సాధించిన టీ20 రికార్డును పరిశీలిస్తే చాలా ఆశ్చర్యం వేస్తుంది. ఎందుకంటే, దక్షిణాఫ్రికాలో టెస్ట్, వన్డే సీరీస్‌లు గెలవడం భారత జట్టుకు ఎన్నడూ అంత సులభం కాదు. కానీ, ఆ మైదానంలో భారత జట్టు టీ20 రికార్డు చాలా అద్భుతంగా ఉంది. 2006 నుంచి అంటే గత 17 ఏళ్లలో భారత జట్టు దక్షిణాఫ్రికాలో మొత్తం 13 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడింది. వాటిలో భారత జట్టు 8 మ్యాచ్‌లలో విజయం సాధించింది. ఒక మ్యాచ్ టై కాగా, ఒక మ్యాచ్ అసంపూర్తిగా ఉంది. ఈ సమయంలో టీమిండియా కేవలం మూడు మ్యాచ్‌లలో ఓడిపోయింది. ఆ మ్యాచ్‌లలో దక్షిణాఫ్రికాతో పాటు ఇతర జట్లతో జరిగిన మ్యాచ్‌లు కూడా ఉన్నాయి. నిజానికి, 2007 టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత జట్టు ఇతర జట్లతోనూ తలపడింది. దక్షిణాఫ్రికా మైదానాలు కూడా టీ20 క్రికెట్‌లో భారత్‌కు అదృష్టాన్ని అందించాయి. ఇక్కడే భారత జట్టు తన తొలి, ఏకైక టీ20 ప్రపంచ కప్ గెలుచుకుంది. ఫైనల్‌లో ప్రధాన ప్రత్యర్థి జట్టు పాకిస్తాన్‌ను ఓడించి భారత్ ఈ టైటిల్‌ను అందుకుంది.

దక్షిణాఫ్రికాలో ప్రొటీస్ జట్టుపై టీ20 రికార్డు

దక్షిణాఫ్రికా గడ్డపై ప్రొటీస్ జట్టుతో భారత జట్టు మొత్తం ఏడు టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడింది. ఆ ఏడు మ్యాచ్‌ల్లో భారత జట్టు ఐదు మ్యాచ్‌లు గెలిచి రెండు మ్యాచ్‌లలో ఓడిపోయింది. అంటే, దక్షిణాఫ్రికాతో సొంత గడ్డపై టీ20లో భారత జట్టు సత్తా చాటింది. దక్షిణాఫ్రికాలో జరిగిన నాలుగు టీ20ల సిరీస్‌లో భారత్ మూడు సార్లు ఆతిథ్య జట్టును ఓడించింది. ప్రొటీస్ జట్టు తమ సొంత మైదానంలో సీరీస్‌లో ఒక్కసారి మాత్రమే భారత్‌ను ఓడించగలిగింది.

భారత జట్టు : యశస్వి జైస్వాల్, శుభమన్ గిల్, శ్రేయాస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, జితేష్ శర్మ (కీపర్), రవీంద్ర జడేజా, దీపక్ చాహర్, రవి బిష్ణోయ్, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్, ముఖేష్ కుమార్, వాషింగ్టన్ సుందర్ , రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, కుల్దీప్ యాదవ్.

దక్షిణాఫ్రికా జట్టు : రీజా హెండ్రిక్స్, మాథ్యూ బ్రీట్జ్కే, ట్రిస్టన్ స్టబ్స్, ఐడెన్ మార్క్రామ్ (కెప్టెన్), హెన్రిచ్ క్లాసెన్ (కీపర్), డేవిడ్ మిల్లర్, ఆండిల్ ఫెహ్లుక్వాయో, కేశవ్ మహరాజ్, గెరాల్డ్ కోయెట్జీ, నాంద్రే బర్గర్, తబ్రైజ్ షమ్సీ, డోన్నో జార్టెన్‌మెన్, డోన్నో జర్వాన్‌టన్ ఫెరీరా, లిజాడ్ విలియమ్స్.

అండర్-19 ఆసియా కప్ : లింబానీకి 7 వికెట్లు

దుబాయి : దుబాయిలో జరుగుతున్న అండర్-19 ఆసియా కప్ టోర్నమెంట్‌లో భారత్ స్ఫూర్తిదాయక విజయం సాధించింది. ఇటీవల పాకిస్తాన్ చేతిలో పరాజయం చవి చూసిన టీమిండియా కుర్రాళ్ల జట్టు మంగళవారం నేపాల్‌పై అన్ని రంగాల్లో ఆధిపత్యం ప్రదర్శించింది. 10 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత యువ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. నేపాల్‌ను భారత్ 22.1 ఓవర్లలో 52 పరుగుల స్కోర్‌కే కుప్పకూల్చింది. 18 ఏళ్ల యువ ఫాస్ట్ బౌలర్ రాజ్ లింబానీ 7 వికెట్లతో సంచలన బౌలింగ్ ప్రదర్శన నమోదు చేశాడు. లింబానీ నిప్పులు చెరిగే బంతులకు నేపాల్ బ్యాటర్ల వద్ద సమాధానం లేకపోయింది. నేపాల్ ఇన్నింగ్స్‌లో ఒక్కరు కూడా రెండు అంకెల స్కోరు చేయలేకపోయారు. ఆరాధ్య శుక్లా 2, ఆర్షిన్ కులకర్ణి 1 వికెట్ పడగొట్టారు. ఇక, 53 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని భారత అండర్-19 జట్టు కేవలం 7.1 ఓవర్లలోనే ఛేదించింది. ఛేదనలో భారత్ ఒక్క వికెట్ కూడా కోల్పోలేదు. ఓపెనర్లు అర్షిన్ కులకర్ణి 43, ఆదర్శ్ సింగ్ 13 పరుగులతో అజేయంగా నిలిచారు. అర్షిన్ 5 సిక్స్‌లు కొట్టడం విశేషం.

ఐపీఎల్ వేలం అత్యధిక ధర దక్కించుకునే

టాప్-5 ఆటగాళ్లు

ముంబయి : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024కు సంబంధించి వేలం మరికొన్ని రోజుల్లో జరగనున్నది. ఈ నెల 19న దుబాయి వేదికగా జరిగే వేలం కోసం 1,166 మంది ఆటగాళ్లు తమ పేర్లు రిజిస్టర్ చేసుకున్నారు. వారిలో 830 మంది ఇండియన్ క్రికెటర్లు. మొత్తంగా 909 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్లు ఈ సారి వేలంలో తమ అదృష్టం పరీక్షించుకోనున్నారు. అన్ని ఫ్రాంఛైజీలు కలిపి మొత్తంగా రూ. 262.95 కోట్లు ఖ్రు చేయనున్నాయి. అయితే, నిరుడు జరిగిన వేలంలో ఇంగ్లాండ్‌కు ఆల్‌రౌండర్ సామ్ కరన్‌కు రికార్డు ధర పలికింది. రూ. 18.50 కోట్లకు పంజాబ్ కింగ్స్ అతనిని సొంతం చేసుకుంది.

ట్రావిస్ హెడ్ : భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్‌లో అదరగొట్టిన ఆసీస్ ప్లేయర్ ట్రావిస్ హెడ్‌పై అన్ని ఫ్రాంఛైజీలు ఫోకస్ చేస్తాయనడంలో సందేహం లేదు. టీమిండియాతో జరిగిన ఫైనల్‌లో సెంచరీతో జట్టును జగజ్జేతగా నిలిపాడు.

రచిన్ రవీంద్ర : భారత మూలాలు ఉన్న 24 ఏళ్ల కుర్రాడు రచిన్ రవీంద్ర.. వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో తన బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. అతను న్యూజిలాండ్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు.

మిచెల్ స్టార్క్ : దాదాపు ఎనిమిది సంవత్సరాల తరువాత లీగ్‌లోకి అడుగు పెట్టనున్న ఆసీస్ స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ కోసం మంచి డిమాండ్ ఉంది. చివరగా 2015లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తరఫున ఆడాడు ఆ లెఫ్టార్మ్ పేసర్.

డారిల్ మిచెల్ : బిగ్ మ్యాచ్ ప్లేయర్‌గా పేరు పొందిన న్యూజిలాండ్ ప్లేయర్ డారిల్ మిచెల్‌కు సైతం మంచి డిమాండ్ ఉండే అవకాశం ఉంది. పరిస్థితులకు తగినట్లుగా బ్యాటింగ్ చేసే సత్తా ఉన్న మిచెల్ ఫ్రాంఛైజీల దృష్టిలో పడ్డాడు.

గెరాల్డ్ కోయెట్జీ : వన్డే ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్‌లో స్టార్ పేసర్ రబాడను మించి రాణించాడు దక్షిణాఫ్రికాకు చెందిన గెరాల్డ్ కోయెట్జీ. భారత గడ్డపై జరిగిన టోర్నీలో అతను 20 వికెట్లు తీసి సత్తా చాటాడు.

ఐసీసీ నాకౌట్ మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియాను

మట్టి కరిపించిన ఏకైక మొనగాడు

• ఐసీసీ నాకౌట్ మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా హవా • అలాంటి ఆసీస్‌ను సైతం భయపెట్టిన యువీ

• ఏకంగా మూడు సార్లు ఆసీస్‌ను ఓడించిన యువరాజ్

హైదరాబాద్ : వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్‌లో వరుసగా అన్ని మ్యాచ్‌ల్లో గెలిచి ఫైనల్ చేరుకున్న భారత్ తుది సమరంలో ఆస్ట్రేలియా చేతుల్లో ఓడడం కోట్లాది మంది అభిమానులకు తీవ్ర వేదన మిగిల్చింది. సరిగ్గా 20 ఏళ్ల క్రితం కూడా ఇలాగే ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్‌లో ఓడిన భారత్ కప్ గెలిచే అవకాశం కోల్పోయింది. ఈ ఏడాది జూన్‌లో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్‌లోను ఆసీస్ చేతిలో టీమిండియా ఓడింది. అంటే ఒక్క ఆస్ట్రేలియా వల్ల భారత్‌కు రెండు వరల్డ్ కప్‌లు సహా మూడు ఐసీసీ ట్రోఫీలు దూరమయ్యాయి. ఐసీసీ టోర్నీల్లో నాకౌట్ మ్యాచ్‌లలో ఆస్ట్రేలియాను ఓడించడం అనేది ఎంతో కష్టంతో కూడుకున్న పని అని దీనిని బట్టి అర్థం అవుతోంది. అయితే, ఇప్పటి వరకు ఐసీసీ నాకౌట్ మ్యాచ్‌లలో భారత్ నాలుగు సార్లు కంగారూలను ఓడించింది. వాటిలో ఒక సారి సచిన్ భారత్‌ను గెలిపిస్తే, మిగతా మూడు మ్యాచ్‌లలో యువరాజ్ సింగ్ ఆ పని చేశాడు. 1998 చాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ నాకౌట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను భారత్ ఓడించింది. 1998 అక్టోబర్ 28న ఢాకా వేదికగా జరిగిన ఆ మ్యాచ్‌లో భారత్ 8 వికెట్ల నష్టానికి 307 పరుగులు చేయగా. ఆస్ట్రేలియా 48.1 ఓవర్లలో 263 పరుగులకే ఆలౌట్ అయింది. ఆ మ్యాచ్‌లో 128 బంతుల్లో 141 పరుగులు చేసిన సచిన్ బంతితోనూ రాణించి 38 పరుగులకే 4 వికెట్లు పడగొట్టాడు. ఇక 2000లో జరిగిన చాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్‌తో పాటు 2007 టీ20 వరల్డ్ కప్, 2011 వరల్డ్ కప్ టోర్నమెంట్‌ల నాకౌట్ మ్యాచ్‌లలో ఆస్ట్రేలియాను ఓడించడంలో యువరాజ్ సింగ్ కీలక పాత్ర పోషించాడు. 2000లో నైరోబీ వేదికగా జరిగిన చాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ తొలి నాకౌట్ మ్యాచ్‌లో 84 పరుగులు చేసిన యువీ భారత్‌ను గెలిపించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. 2007 టీ20 వరల్డ్ కప్ టోర్నమెంట్ సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై గెలిచిన భారత్ తరువాత ఫైనల్‌లో పాక్‌ను ఓడించి తొలి పొట్టి వరల్డ్ కప్‌ను గెలుపొందింది. సెమీస్‌లో ఆస్ట్రేలియాపై చెలరేగి ఆడిన యువరాజ్ 30 బంతుల్లోనే 70 పరుగులతో విధ్వంసం సృష్టించాడు. 2011 వరల్డ్ కప్‌ను భారత్ గెలవడంతో యువరాజ్ సింగ్ కీలక పాత్ర పోషించిన సంగతి విదితమే. టోర్నీ ఆద్యంతం బ్యాట్‌తో పాటు బంతితోనూ యువీ రాణించాడు. ఆ వరల్డ్ కప్ టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్‌లో భారత్ ఆసీస్‌తో తలపడింది. ముందు బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 6 వికెట్ల నష్టానికి 260 పరుగులు చేసింది. బంతితో రాణించిన యువీ 10 ఓవర్లలో 44 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. ఆ తరువాత బ్యాట్‌తోనూ రాణించిన యువరాజ్ 57 పరుగులతో అజేయంగా నిలిచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఐసీసీ ఈవెంట్స్‌లో బిగ్ మ్యాచ్‌లలో ఆస్ట్రేలియా ఏమాత్రం ఒత్తిడి లేకుండా ఆడుతుంది. అటువంటి ఆస్ట్రేలియాను ఒత్తిడిలోకి నెట్టిన ఏకైక భారత క్రికెటర్ యువరాజ్ సింగ్. మెగా టోర్నీల్లో నాకౌట్ మ్యాచ్‌లలో ఆస్ట్రేలియా అడ్డంకి దాటాలంటే భారత్‌కు ఇప్పుడు మరొక యువరాజ్ కావాలి. మిడిలార్డర్‌లో చెలరేగి ఆడడంతో పాటు బంతితోనూ సత్తా చాటగల యువీ వంటి ఆల్‌రౌండర్ కావాలి. తిలక్ వర్మ వంటి ఆటగాడిని సానబెడితే మరొక యువరాజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.. కానీ ఇప్పటికైతే భారత్‌కు ఉంది ఒకే ఒక్క యువరాజ్. హ్యాపీ బర్త్‌డే చాంపియన్.

డంకీ డ్రాప్ 5 విడుదలైన సాంగ్‌కు ట్రెమెండస్ రెస్పాన్స్

బాలీవుడ్ బాద్ షా షారూక్ ఖాన్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ రాజ్‌కుమార్ హిరాని కాంబినేషన్‌లో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం డంకీ. ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 21న గ్రాండ్ రిలీజ్ కానుంది. రీసెంట్‌గా డంకీ డ్రాప్ 5 అంటూ ఓ మాహీ.. అనే సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ప్రేక్షకులపై మేకర్స్ తమ హద్దుల్లేని ప్రేమను వ్యక్తం చేస్తున్నారు. హార్డి, మను మధ్య ఉన్న నిస్వార్థమైన ప్రేమను, అనుబంధాన్ని తెలియజేస్తుంది. ఈ సాంగ్‌ను ఎడారి బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కించారు. హార్డి, మను మధ్య శాశ్వతమైన ప్రేమను ఆవిష్కరించే ఈ పాట వారి ప్రయాణంలో అంతర్లీనంగా ఉన్న పోరాటాలను కూడా తెలియజేస్తుంది. పాట అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. నెటిజన్స్ ఈ సాంగ్‌ను సాంగ్ ఆఫ్ ది ఇయర్ అంటూ అభినందిస్తున్నారు. పాటను వింటున్నారికి గూజ్ బమ్స్ వస్తున్నాయి. మరో చార్ట్ బస్టర్ సాంగ్‌తో షారూక్ ఖాన్, అర్జిత్ సాంగ్ కాంబినేషన్ను చూసి అభిమానులు, ప్రేక్షకులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. రేవు థియేటర్స్‌లో ఈ పాటను చూస్తుంటే ఆడియెన్స్‌కి చక్కటి థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ కలుగుతుందని అంటున్నారు. డంకీ చిత్రంలో టాలెంటెడ్ ఆర్టిస్టులు ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతున్నారు. బోమన్ ఇరాని, తాప్సీ పన్ను, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్, అనీల్ గ్రోవర్ సహా బాలీవుడ్ బాద్ షా షారూక్ ఖాన్ ప్రేక్షకుల హృదయాలను దోచుకోనున్నారు. ఏ జియో స్టూడియోస్, రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్, రాజ్‌కుమార్ హిరాణి ఫిల్మ్ బ్యానర్స్ సమర్పణలో రాజ్ కుమార్ హిరాణి, గౌరి ఖాన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అభిజీత్ జోషి, రాజ్ కుమార్ హిరాణి, కణిక థిల్లాన్ ఈ చిత్రానికి రచయితలు. ఈ చిత్రం క్రిస్మస్ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున డిసెంబర్ 21న రిలీజ్ అవుతుంది.

డిసెంబర్ 19న హను-మాన్ థియేట్రికల్ ట్రైలర్

హను-మాన్ ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ, అలాగే ఇది ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ ఫస్ట్ ఇన్స్టాల్‌మెంట్. అన్ని మాధ్యమాల్లో వైరల్గా మారిన టీజర్‌తో సినిమాకు నేషనల్ లెవల్ క్రేజ్ ఏర్పడింది. మేకర్స్ ఇప్పటి వరకు విడుదల చేసిన మూడు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఆల్బమ్‌లో డిఫరెంట్ స్టయిల్ పాటలు వున్నాయి. తేజ సజ్జ నటించిన ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీ థియేట్రికల్ ట్రైలర్‌కి సంబంధించిన అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. హను-మాన్ ట్రైలర్‌ను డిసెంబర్ 19న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ట్రైలర్ పోస్టర్ హీరో కళ్ళు మూసుకుని దేవుడిని ప్రార్థిస్తూ కనిపించారు, అతని వెనుక భారీ హనుమాన్ విగ్రహం ఉంది. అంజనాద్రి ఫాంటసీ ప్రపంచంలోకి తీసుకెల్లబోతున్న ఈ ట్రైలర్ కోసం యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్మెంట్స్ కె నిరంజన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్ రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్గా వెంకట్ కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. గౌరహరి, అనుదీప్ దేవ్, కృష్ణ సౌరభ్ త్రయం సంగీతం అందించారు. ఈ మాగ్నమ్ ఓపస్కి సినిమాటోగ్రఫీ శివేంద్ర. ప్రొడక్షన్ డిజైనర్ శ్రీనాగేంద్ర తంగాల. అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తుండగా, వినయ్ రాయ్ విలన్ గా కనిపించనున్నారు. వరలక్ష్మి శరత్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు.

డెవిల్ చాలా బావుంటుంది- కళ్యాణ్‌రామ్

వైవిధ్యమైన సినిమాలను చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్. ఆయన కథానాయకుడిగా నటిస్తోన్న లేటెస్ట్ పీరియాడిక్ స్పై థ్రిల్లర్ డెవిల్. ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ ట్యాగ్ లైన్. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక నిర్మాతగా రూపొందిన డిసెంబర్ 29న ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం చిత్ర యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో... రైటర్ శ్రీకాంత్ విస్సా మాట్లాడుతూ కళ్యాణ్ రామాగారు నాపై ఉంచని నమ్మకానికి, నాకు ఇచ్చిన సపోర్ట్‌కి చాలా థాంక్స్. అలాగే దర్శక నిర్మాత అభిషేక్‌గారికి కూడా థాంక్స్. ఇంకా సినిమాటోగ్రాఫర్ సౌందర్ రాజన్‌కి, ఎడిటర్ తమ్మిరాజుగారికి థాంక్స్. హర్షవర్ధన్ రామేశ్వర్ గారు గ్రేట్ మ్యూజిక్‌ను అందించారు. అందరికీ థాంక్స్ అన్నారు. సినిమాటోగ్రాఫర్ సౌందర్ రాజన్ మాట్లాడుతూ ఈ సినిమాకు నన్ను సినిమాటోగ్రాఫర్‌గా తీసుకోమని కళ్యాణ్ రామ్‌గారే సజెస్ట్ చేశారు. అభిషేక్‌గారు అద్భుతంగా సపోర్ట్ చేశారు. డిసెంబర్ 29న మీ ముందుకు వస్తున్నాం అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్ మాట్లాడుతూ ట్రైలర్ అందరికీ నచ్చే ఉంటుందని అనుకుంటున్నాను. ట్రైలర్‌లో మీరు చూసింది తక్కువే. డిసెంబర్ 29న థియేటర్స్ దీన్ని మించి ఉంటుంది. కళ్యాణ్ రామాగారికి, అభిషేక్‌గారికి థాంక్స్. డిసెంబర్ 29న కలుద్దాం అన్నారు. ఎడిటర్ తమ్మిరాజు మాట్లాడుతూ డిసెంబర్ 29న డెవిల్ మూవీని థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి.. థాంక్యూ అన్నారు.

అడివి శేష్, శృతి హాసన్ కాంబోలో యాక్షన్

ఈ సీజన్‌లో బిగ్గెస్ట్ మూవీ అనౌన్స్‌మెంట్ ఇప్పుడే రావడంతో క్రిస్మస్ ముందుగానే వచ్చింది. సూపర్ స్టార్స్ అడివి శేష్, శృతి హాసన్ మెగా పాన్-ఇండియా యాక్షన్ డ్రామాలో నటించబోతున్నారని మేకర్స్ మంగళవారం అనౌన్స్ చేశారు. అడివి శేష్ 2022లో చేసిన మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ బయోపిక్ 'మేజర్' బ్లాక్ బస్టర్ విజయంతో

దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. ఇప్పుడు చేస్తున్న ఇంకా టైటిల్ రివిల్ చేయని ఈ మ్యాసివ్ ప్రాజెక్ట్ అడివి శేష్‌కు రెండో స్ట్రయిట్ హిందీ మూవీ కానుంది. ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన ముఖ్యమైన వివరాలు, క్యారెక్టర్ పోస్టర్లు, టైటిల్‌తో సహా సినిమాకి సంబధించిన కీలకమైన విషయాలని రాబో యే రోజుల్లో ప్రేక్షకులకు పరిచయం చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ మెగా ప్రాజక్ట్‌ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. యునైటెడ్ స్టేట్స్‌లో వుట్టి పెరిగిన షానెల్ డియో దర్శకత్వం వహిస్తు న్నారు. అడివి శేష్ 'క్షణం', 'గూఢచారి' తో సహా పలు తెలుగు బాక్‌బస్టర్లకు గతంలో డీవోపీగా పనిచేసిన షానీల్‌కు దర్శకుడిగా ఇది తొలి చిత్రం. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్కు అధికారి కంగా ఎంపికైన 'లైలా' అనే ప్రశంసలు పొందిన షార్ట్ ఫిల్మ్ కు ఆయన దర్శకత్వం వహించారు.సినిమాలోని ప్రతి ఫ్రేమ్, డైలాగ్, సన్నివేశాన్ని హిందీతో పాటు తెలుగులో విడివిడిగా చిత్రీకరిస్తున్నాం. ప్రతి భాష సాంస్కృతిక ప్రత్యేకత బట్టి దీనిని విభిన్నంగా ట్రీట్ చేస్తున్నాం అని మేకర్స్ అనౌన్స్ మెంట్ లో ధలవీకరించారు.

కచ్చితంగా చూడాల్సిన హారర్ పిండం

ప్రముఖ హీరో శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్పై యశ్వంత్ దగ్గుమాటి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా డిసెంబర్ 15వ తేదీన

ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. విలేఖర్లతో ముచ్చటించిన కథానాయకుడు శ్రీరామ్ చిత్ర విశేషాలను పంచుకున్నారు. ఆహారం విషయంలో శ్రద్ధ తీసుకుంటాను. ఎక్కువగా ఇంటి భోజనం తింటుంటాను. బయటకు వెళ్ళినా ఎక్కువగా పప్పు, సాంబారు వంటి ఆహారమే తీసుకుంటాను. అలాగే ఉన్న దాంతో సంతృప్తిపడి చెంది, ఆనందంగా ఉంటాను. హారర్ సినిమాల విషయంలో నాకో భయం ఉంటుంది. అదేంటంటే పేరుకి హారర్ సినిమా అంటారు.. కానీ అందులో అనవసరమైన కామెడీ, రొమాన్స్, సాంగ్స్ ను ఇరికిస్తుంటారు. హారర్ జానర్ అంటే హారర్ ఉండాలి. థియేటర్ లో మనం చూసేటప్పుడు ఉలిక్కిపడేలా ఉండాలి. సాయికిరణ్ దైదా పిండం కథ చెప్పగానే నచ్చింది. కొత్త దర్శకుడు అయినప్పటికీ ఆయనకి ఎంతో క్లారిటీ ఉంది. సాయి కిరణ్ తీసిన స్మోక్ అనే షార్ట్ ఫిల్మ్ చూసి ఆయన ప్రతిభపై నమ్మకంగా కలిగింది. ఇన్ని రోజుల్లో, ఇంత బడ్జెట్ లో సినిమా పూర్తి చేస్తామని చెప్పారు. చెప్పినట్లుగానే చేశారు. నిర్మాత యశ్వంత్ ఈ కథను నమ్మి సినిమా చేశారు. ఆ తర్వాత సినిమాని చూపించి బిజినెస్ చేసుకోగలిగారు. ఇది ఖచ్చితంగా థియేటర్ లో చూసి అనుభూతి చెందాల్సిన అసలైన హారర్ సినిమా. ఈ కథ 1930, 1990, ప్రస్తుతం ఇలా మూడు కాలాల్లో జరుగుతుంది. ఒక ఇల్లు, ఒక కుటుంబం అన్నట్టుగా సినిమా ఉండదు. ఇందులో చాలా కథ ఉంటుంది. పిండం టైటిల్ తో కూడా కథ ముడిపడి ఉంటుంది. ఏ సన్నివేశం చేసే ముందైనా మనం ముందుగా దానిని ఊహించుకోవాలి అని నమ్ముతాను. సంభాషణలను బట్టీ కొట్టి నటించడం నాకు ఇష్టం ఉండదు. సన్నివేశాన్ని అర్థం చేసుకొని, దానిని ఇమాజినేషన్ చేసుకొని.. అప్పుడు నటిస్తాను. దాని వల్ల నటన సహజంగా ఉండి, సన్నివేశం పండుతుంది. నేను దర్శకుల నటుడిని. ఆ సన్నివేశంలో దర్శకుడు ఏం కోరుకుంటున్నాడో అది ఇవ్వడానికి ప్రయత్నిస్తాను.

జోరుగా హుషారుగా ప్రీ రిలీజ్

బేబి చిత్రంతో నటుడిగా అందరి ప్రశంసలు అందుకున్న యూత్‌ఫుల్ కథానాయకుడు విరాజ్ అశ్విన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం జోరుగా హుషారుగా. వూజిత పొన్నాడ కథానాయిక. అను ప్రసాద్ దర్శకుడు. శిఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్ఎల్పీ పతాకంపై నిరీష్ తిరువిధుల నిర్మిస్తున్నారు. యూత్‌ఫుల్ అండ్ ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం డిసెంబరు 15న విడుదల కాబోతోంది. ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన దర్శకుడు మల్లిడి వశిష్ట మాట్లాడుతూ.. కొత్త డైరెక్టర్‌ను నమ్మి సినిమా ఇచ్చిన నిర్మాత నిరీష్ గారికి థాంక్స్. ఈ ఏడాది బేబి చిత్రంతో కల్ట్ బ్లాక్ బస్టర్ కొట్టిన విరాజ్.. మరో బ్లాక్ బస్టర్ కొట్టబోతున్నాడు. విరాజ్ కి తెలుగు హీరోయిన్స్ బాగా కలిసి వస్తున్నారు. అలాగే కంటిన్యూ చేస్తే మరింత బాగుంటుంది. బెక్కం వేణుగోపాల్ గారిని అందరూ సేవియర్ అంటున్నారు కానీ ఆయన వారియర్. కొత్త దర్శకులను కొత్త కథలను అలాగే చిన్న సినిమాలను ఆయన బాగా ఎంకరేజ్ చేస్తారు. అందుకే ఆయన సూపర్ హిట్ ప్రొడ్యూసర్. ఈ సినిమా సూపర్ హిట్ అవ్వాలని కోరుకుంటూ టీం అందరికీ ఆల్ ద బెస్ట్ అని చెప్పారు. మరో గెస్ట్‌గా హాజరైన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ సినిమా సక్సెస్ అవ్వాలని విష్ చేశారు. విరాజ్ మాట్లాడుతూ..ఇదొక మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. అందరూ ఎంజాయ్ చేస్తూ రిలేట్ చేసుకునే సినిమా ఇది. ఈ చిత్రంలో చేనేత కార్మికుల గురించి ఒక స్పెషల్ సాంగ్ చేశాం. షూటింగ్ లో భాగంగా వాళ్ళ లైఫ్ స్టైల్ ను చాలా దగ్గరగా చూశాను. చేనేత కార్మికుల కుటుంబం నుంచి వచ్చిన సంతోష్‌గా నేను ఇందులో కనిపిస్తాను. నా క్యారెక్టర్ తప్పకుండా అందరికీ కనెక్ట్ అవుతుంది. ఇలాంటి మంచి చిత్రాలు మరిన్ని రావాలి. నన్ను సపోర్ట్ చేస్తున్న ప్రతి ఒక్కరికి థాంక్స్. ఈ సినిమా కోసం నేను కూడా ఈగర్ గా వెయిట్ చేస్తున్నా. అని చెప్పారు.

మా ఊరి పొలిమేర 2 సెన్సేషనల్ హిట్

తెలుగు ప్రేక్షకులకు తిరుగులేని ఎంటర్‌టైన్మెంట్‌ను అందిస్తోన్న వన్ అండ్ ఓన్లీ తెలుగు ఓటీటీ మాధ్యమం ఆహా. డిసెంబర్ 8న ఆహాలో రిలీజైన మా ఊరి పొలిమేర 2 తుపాను విజృంభణలా దూసుకెళ్తోంది. రికార్డ్ టైమింగ్‌లో ఈ చిత్రం 100 మిలియన్స్ వ్యూయింగ్ మినిట్స్‌ను సాధించటం విశేషం. విడుదలైన రోజు నుంచే ప్రేక్షకులను ఆకట్టుకుంటూ దూసుకెళ్తోన్న ఈ చిత్రం డిజిటల్ రంగంలో తిరుగులేని మార్స్‌ను క్రియేట్ చేసింది.మా ఊరి పొలిమేర 2ను గేమ్ చేంజర్‌గా అభివర్ణిస్తు న్నారు. ఎందుకంటే ఈ చిత్రం ప్రేక్షకులను మెప్పించటమే కాదు,ఆహాకు న్యూ సబ్‌స్క్రిప్షన్స్‌ను ఉప్పెనలా తీసుకు వచ్చింది.

మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాను

గొట్టిముక్కల పాండురంగారావు

రోడ్ల భవనాలు మరియు సినిమాటోగ్రాఫి శాఖాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిని కలవడానికి ఈ నెల 10వ తేదీన తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరవున గొట్టిముక్కల పాండురంగారావు వెళ్ళారు. కార్యదర్శితో పాటు ఆరుగురు ప్రతినిధులు కలిసి సచివాలయానికి వెళ్లడం జరిగింది. ఎంత ప్రయత్నించిన మంత్రిగారి అపాయింట్మెంట్ లభించక పోవ డంతో వెనుతిరిగి వెళ్లిపోవడం జరిగింది. తెలంగాణ ప్రాంత నిర్మాతలు, ఎగ్జిబిటర్లు మంత్రి అపాయింట్మెంట్ దొరకక ఎంతో నిరాశ చెందడం జరిగింది. సినిమాల్లో కలవడానికి రాలేదని మంత్రి వ్యాఖ్యానించ డం దురదృష్టకరమని గొట్టిముక్కల పాండురంగారావు అభిప్రాయపడుతున్నట్లు వెల్లడించారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.